జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 14 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 159 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:06 AM , సూర్యాస్తమయం : 06:42 PM. దిన ఆనందాది యోగము : మిత్ర యోగము, ఫలితము: మిత్రుల వలన లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## కంచగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్దరణ

**తెలంగాణ ప్రభుత్వం చర్యలకు సుప్రీం అభినందన**

న్యూఢిల్లీ,ఆగస్ట్13(ప్రజాజ్యోతి): కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బుధవారం సుప్రీంకోర్టులో మరోమారు విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలి భూముల్లో పర్యావరణ పునరుద్దరణ చర్యలు చేపడుతున్నామని కోర్టుకు తెలంగాణ ప్రభుత్వం

మిగతా1 2లో..

## ఐసిఐసిఐ బ్యాంక్ యూటర్న్

కనీస నిల్వలపై నిర్ణయం వాపస్

న్యూఢిల్లీ,ఆగస్ట్13(ప్రజాజ్యోతి): ప్రముఖ ప్రైవేటు రంగ బ్యాంక్ ఐసీఐసీఐ యూటర్న్ తీసుకుంది. రూ.50వేల కనీసం బ్యాలెన్స్ ఉండాలన్న నిబంధనపై వెనక్కి తగ్గింది. ఇటీవలి నిర్ణయంపై పెద్దఎత్తున విమర్శలు రావడంతో తన నిర్ణయం మార్చుకుంది. ఈ మేరకు కనీస సగటు- బ్యాలెన్స్

మిగతా 2లో..



# రద్దు చేయండి

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు

- సుప్రీంకోర్టు సంచలన తీర్పు
- కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు
- గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్
- తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా

**సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.**

న్యూఢిల్లీ,ఆగస్ట్13(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది.

తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు

మిగతా 2లో..

## సుప్రీం తీర్పుతో కళ్లు తెరవాలి

**రాజ్యాంగ రక్షణకే తమ పోరాటం అన్న దాసోజు**

**ఎమ్మెల్సీలపై సుప్రీం తీర్పు చెంపపెట్టు**

**కాంగ్రెస్, బిజెపిలకు ఇదో గుణపాఠం కావాలి: కెటిఆర్**

హైదరాబాద్,ఆగస్ట్13(ప్రజాజ్యోతి): తెలంగాణలో గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీ నియామకాలను సుప్రీంకోర్టు నిలిపివేస్తూ తీర్పు వెలువరిండాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్వాగతించారు. రాజ్యాంగాన్ని అతిక్రమించి పనిచేసే వారికి ఇదో హెచ్చరిక అన్నారు. బుధవారం హైదరాబాద్లో ఆయన మాట్లాడుతూ.. ఈ అంశంపై తాను రెండేళ్ల పాటు- పోరాటం చేశానన్నారు. ఇది వ్యక్తులపై పోరాటం కాదని.. రాజ్యాంగ బద్ధ హక్కుల కోసం చేసిన పోరాటమని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వాలు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరికి తగినట్లు- వారు రాజ్యాంగాన్ని అనువదించుకొని అమలు చేయడం సరి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కేసు విషయంలో సెప్టెంబర్ 17వ తేదీన మరోసారి

మిగతా 2లో..

## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

**ఎక్కడికైనా వెళ్లి ప్రజలను అడుగుదామా**

**డిప్యూటీ సీఎం భట్టికి కేటీఆర్ సవాల్**

హైదరాబాద్, ఆగస్ట్13(ప్రజాజ్యోతి): డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులోభాగంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా ? అని ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా

మిగతా 12లో..


## బీహార్లో ఓటర్ల జాబితా సవరణపై విచారణ

ఎక్కువ ధృవీకరణ పత్రాలకు అనుమతి మంచిదే

విచారణ సందర్భంగా సుప్రీం వ్యాఖ్య

న్యూఢిల్లీ,ఆగస్ట్13(ప్రజాజ్యోతి): బీహార్లో ఓటర్ల జాబితాను సవరించాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం మరోసారి విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మల్య బాగ్చీ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాలకంటే.. ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటర్లకు ప్రయోజనకరంగా ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆధార్ మినహా అనేక ఇతర డాక్యుమెంట్లను పరిగణలోకి తీసుకోవడాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. గతంలో బిహార్లో నిర్వహించిన రివిజన్లో ఏడు ధ్రువీకరపత్రాలను అనుమతించారని.. ప్రత్యేక సవరణలో 11 డాక్యుమెంట్లను ఈసీ అనుమతి ఇస్తుందని.. దీన్ని పరిశీలిస్తే ఓటర్లకు అనుకూలంగానే కనిపిస్తుందని ధర్మాసనం

మిగతా 12లో..



# భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

- 26గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు
- ఖమ్మం జిల్లాలో జోరు వర్షాలు
- ఆకేరు వాగులోని చెక్డ్యాం మీదుగా వరద నీరు
- గతేడాది వరదలు తలచుకుని ముందస్తు చర్యలు
- కడెం జలాశయానికి భారీగా వరద
- తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్
- రాష్ట్రంలో ఐదు రోజుల పాటు ఈదురు గాలులు
- వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న

నాగార్జునసాగర్,ఆగస్ట్13(ప్రజాజ్యోతి): నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టులో 26 గేట్లు- ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం వద్ద ఇన్ఫ్లో 2,28,601 క్యూసెక్కులు, ఔట్ఎ÷-లో 2,47,986 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా నమోదైంది. పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీ-ఎంసీలు.. కాగా ప్రస్తుతం 309.65 టీఎంసీలకు చేరింది. తెలంగాణ వ్యాప్తంగా గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు జిల్లాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చెరువులు, కుంటలు వరదలతో నిండిపోయాయి. దీంతో దుగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. ఇక, భారీ వర్షాలతో

మిగతా 2లో..

## గణేశ్ మండపాలన్నీ జియో ట్యాగ్

హైదారాబాద్, ఆగస్ట్13(ప్రజాజ్యోతి): గణేశ్ నవరాత్రుల సందర్భంగా సెక్టార్ ఎస్ఐలు తమ పరిధిలో ఏర్పాటు- చేసిన మండపాల పూర్తి వివరాలు సేకరించి జియో ట్యాగింగ్ చేయాలని నగర సీపీ సీవీ ఆనంద్సూచించారు. మండపాల ఏర్పాటు- నుంచి నిమజ్జనం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఇన్స్పెక్టర్లు మండపాల నిర్వాహకులతో తరచూ సమావేశాలు నిర్వహించి వారికి కావాల్సిన ఏర్పాట్లు- చేయాలని సూచించారు.

## నెక్లెస్ రోడ్డులో నేడు హర్ ఘర్ తిరంగా యాత్ర

హైదరాబాద్, ఆగస్ట్13(ప్రజాజ్యోతి): దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని మరింత పెంచేందుకు బిజెపి చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా గురువారం నెక్లెస్ రోడ్డు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు- ఆ పార్టీ ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి

మిగతా 12లో..

## యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

- కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ పాత పద్దతి అమలు
- యూరియాను బీహార్కు తరలిస్తున్నారు
- ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా యూరియా రాదు
- యూరియా కోసం క్యూలో ఉన్న రైతులతో హరీష్ రావు



సిద్దిపేట,ఆగస్ట్13(ప్రజాజ్యోతి): యూరియా కోసం అన్నదాతలు నడిరోడ్డెక్కి ధర్నాలు చేసే దుస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతులకు యూరియా ఇవ్వలేని చేతగాని, దద్దమ్మ ప్రభుత్వాలు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతలను అరిగోస పెడుతున్న కాంగ్రెస్, బీజేపీలకు రైతుల ఉసురు తగులుతుందని హరీశ్రావు వ్యాఖ్యానించారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామం వద్ద ఎరువుల కోసం క్యూలో బారులు తిరిన రైతులను చూసి మాజీ మంత్రి హరీష్ రావు ఆగారు. ఈ సందర్భంగా వారిని పలుకరించగా.. ఉదయం 5 గంటల నుండి ఇక్కడే ఉంటున్నాం.. ఒక ఆధార్ కార్డుకి ఒకటే బస్తా ఇస్తామంటున్నారు. ఆధార్ కార్డు, ఓటీపీ అంటూ కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని హరీశ్రావుతో రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఈ గోస లేదని.. కాంగ్రెస్ వచ్చాక నీళ్ళు లేవు, యూరియా లేదు

మిగతా 12లో..

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

**అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి**

**కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం**

హైదరాబాద్,ఆగస్ట్13 (ప్రజాజ్యోతి): తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. ఏపీకి కొత్త

మిగతా 12లో..

## రాజస్తాన్ రోడ్డు ప్రమాదంలో 11మంది దుర్మరణం

జయపుర,ఆగస్ట్13(ప్రజాజ్యోతి): రాజస్థాన్లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు- చేసుకుంది. దౌసాలో జరిగిన ఈ దుర్ఘటనలో 11 మంది దుర్మరణం చెందారు. ఎనిమిది మంది తీవ్ర గాయాలపాలయ్యారు. మృతుల్లో ఏడుగురు చిన్నారులు, నలుగురు మహిళలు ఉన్నారు.

మిగతా 12లో..

## రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో రద్దీ

- మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు
- అందులో 2.51కోట్ల ఉచిత ప్రయాణాలు
- సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్13(ప్రజాజ్యోతి): రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారని.. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా..

మిగతా 12లో..



## గోల్కొండ కోటను సందర్శించిన సిఎస్

పంద్రాగస్ట్ ఏర్పాట్లపై సమీక్ష

హైదరాబాద్,ఆగస్ట్13(ప్రజాజ్యోతి): స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు గోల్కొండ కోట్ ముస్తాబు అవుతోంది. ఓ వైపు వర్షాలు కురుస్తున్నా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈనెల 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగే గోల్కొండ కోటలో నేడు జరిగిన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్నురాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు పరిశీలించారు. అధికారులతో కలసి ఆయన బుధవారం గోల్కొండకోటను సందర్శించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.



# సంపాదకీయం

## పార్లమెంట్ సమావేశాలు ఎందుకు?

బీహార్‌లో ఓట్ల సవరణలో జరిగిన అవతవకలు వేరు...పార్లమెంట్‌లో చర్చించాల్సిన అంశాలు వేరు. ఈ రెంటినీ ఒకే గాటన కట్టిన విపక్షాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వృధా చేశాయి. సమస్యలపై చర్చించే అవకాశం ఉన్నా...ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయలేదు. కేవలం ఆందోళనతో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. పార్లమెంట్‌ను స్తంభింపచేయడమే అతిపెద్ద గోల్ అన్నట్లుగా విపక్షాల తీరు కొనసాగింది. దీంతో జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో ఒక్కటే చర్చ జరిగింది. ఆపరేషన్ సిందూర్ తప్ప మరో అంశం చర్చకు రాలేదు. దీనికి విపక్షాలదే బాధ్యత. వీలైనన్ని ఎక్కువ సమస్యలు, ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను లేవనెత్తి చర్చించివుంటే బాగుండేది. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చ జరిపించడం కోసం అధికారంలో ఉన్నవారు ఎప్పుడూ ముందుకు రారు. అయితే వాయిదా తీర్మానాల రూపంలో వాటిని ప్రస్తావిస్తే కుదరదు. పార్లమెంట్ నిబంధనల మేరకు చర్చను కోరివుంటే బీహార్ ఓట్ల సవరణ అంశం కూడా చర్చకు వచ్చేది. కానీ విపక్షాలకు అలా చేయడం ఇష్టం లేదు. గందరగళం సృష్టిస్తేనే మంచిది. పార్లమెంటు సమావేశాలు ఒకప్పుడు అర్థవంతమైన చర్చలు, వాదోపవాదాలతో ఎంతో ఆసక్తి కలిగించేవి. ప్రధాన సమస్యలపై చర్చకు ప్రభుత్వాలు కూడా అనుమతించేవి. అయితే ఆనాటి నాకులు వేరు. వారు ఎంతో హుందాతనం కలిగిన వారు. కానీ ఇప్పుడు విపక్షాలకు సమస్యలపై చర్చ చేయడం కన్నా ప్రభుత్వం విమర్శలుచేశామా, పార్లమెంట్ నడవకుండా చేశామా లేదా అన్నదే ముఖ్యంగా కనిపిస్తోంది. అందుకే ఈ వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్‌పై తప్ప ఏ అంశంపైనా చర్చ జరగకుండా పోయింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పార్లమెంటులో ప్రభుత్వం ఏదైనా జవాబు చెబుతుందా అని ప్రతిపక్షాలతో పాటు ప్రజలు కూడా ఆశించారు. కానీ రెండు రోజుల సుదీర్ఘ చర్చ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుదీర్ఘ ప్రసంగం తర్వాత కూడా అనేక ప్రశ్నలకు జవాబులు లభించకుండా మిగిలిపోయాయి. ముఖ్యంగా పహల్గామ్ సంఘటనకు దారి తీసిన భద్రతా వైఫల్యం నుంచి ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల్లోనే ముగించిన తీరుపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి. పాక్‌కు బుద్ధి చెప్పే అవకాశం వచ్చినా కాల్పుల విరమణకు అంగీకరించడం జరిగింది. ఇకపోతే ఈ ఆపరేషన్ తరవాత పాక్ పట్ల అమెరికా స్నేహంగా వ్యవహరించడం చూస్తున్నాం. సంఘటనకు కారకులైన ఉగ్రవాదుల ఆచూకీ, విదేశాంగ విధానం గురించి ప్రజల్లోను, ప్రతిపక్షాల్లోనూ ఉన్న ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. ఇకపోతే బిహార్‌లో ఎస్ఐఆర్ పేరిట జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ గురించి ప్రతిపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టిస్తున్న ప్పటికీ దానిపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు.ఎస్ఐఆర్‌పై గందరగోళం జరుగుతున్న సమయం లోనే ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కర్ణాటకలో ఒక అసెంబ్లీ నియోజకవర్గంలోనే లక్షకు పైగా బోగస్ ఓట్ల పోలింగ్ జరిగిందని ఆయన సాక్ష్యాధారాలతో బయటపెట్టారు. దేశంలో ఎన్నికల కమిషన్ బీజేపీని గెలిపించేందుకు చేసే ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఓట్ల చోరీ జరుగుతోందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పైనే కాదు, ఓట్ల చోరీపై కూడా ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టి చర్చను డిమాండ్ చేశారు. అయితే ఈ అంశాలపైచర్చకు పార్లమెంట్ రూల్స్ ప్రకారం అవకాశం ఉంది. కానీ విపక్షాలు దానిని ఉపయోగించు కోలేదు. పార్లమెంటులో చర్చించి ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్షాలతో కలిసి ఏకాభిప్రాయం తెచ్చేందుకు ప్రయత్నిస్తే బాగుండేది. ఒక్క బీహార్ గురించి కాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై చర్చించి ఉంటే విపక్షాలకు గౌరవం దక్కేది. దేశానికి ప్రయోజనం కలిగేది. దొంగ ఓట్లు లేకుండా పర్మినెంట్ ఓటర్ల ముసాయిదా ఉండేలా చేయించుకునే అవకాశం ఉండేది. అయితే విపక్షాల లక్ష్యం వేరు కనక వారు ఆ దిశగా ఆలోచన చేయలేదు. పార్లమెంటును సాగనివ్వకపోవడం వల్ల ప్రతిపక్షాలకు ప్రయోజనం లభించక పోవచ్చు. ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు జవాబు ఎప్పలేకపోతే,పార్లమెంటును వాయిదా వేసివుంటే విపక్షాల వాదనకు ప్రజల్లో ఆమోదం లభిస్తుంది. ప్రభుత్వం ప్రజలకు జవాబుచెప్పుకోలేని పరిస్థితిలో పడుతుంది. ప్రతిరోజూ పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలు, ఎన్నికల కమిషన్‌కు ఊరేగింపుగా వెళ్ళి అనేకమంది అరెస్టు కావడం వంటి సంఘటనలు కావాలని కోరుకున్నవే. విపక్షాలు గందరగోళానికి ప్రాధాన్యం ఇచ్చారే తప్ప సమస్య పరిష్కారం కోసం కాదన్నది ముమ్మాటికీ నిజం. మొత్తంగా పార్లమెంట్ సమావేశాలను విపక్షాలు కావాలనే దుర్వినియోగ పరిచారు. కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేసిన వ్యవహారం తప్ప మరోటి కాదు. ఇదే సమయాన్ని ప్రజల కోసం ఉపయోగిం చుకుని, ఆయా అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఉంటే బాగుండేది. విపక్షాల తీరు కారణంగా జిఎస్టి, ధరలు,నిరుద్యోగం, అమెరికాతో సంబంధాలు వంటి అనేకానేక అంశాలు చర్చకునోచుకోకుండా పోయాయి. గత ఐదారేళ్లుగా ఇలాగే జరుగుతోంది. ఇది వాంఛనీయంకాదు. పార్లమెంట్ అన్నది ప్రజల సమస్యలను చర్చించడానికి అన్న విషయం మరచిపోతున్నారు. అధికార, విపక్షాలకు ఇదో తంతుగా మారింది. ప్రజలు ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. ఓట్లు వేశారా, అధికారంలో ఉన్నామా లేదా అన్న తీరుమారాలి. ప్రధాన సమస్యల విషయంలో ఇకముందు అయినా పద్ధతి మారాలి.

# రద్దు చేయండి

మొదటిపేజీ తరువాయి..


అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమీర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రావణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది.

విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ ఆమీర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతానని పేర్కొన్నారు. లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

# భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

మొదటిపేజీ తరువాయి..

నాగార్జునసాగర్ జలాశయంలోకి పెద్ద ఎత్తు వరద నీరు వచ్చే చేరుతుంది. దీంతో సాగార్ డ్యామ్ నిండుకుండలా మారింది. ఈక్రమంలో అధికారులు జలాశయం 26 గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం వద్ద జలకళ సంతరించుకోవడంతో అధిక సంఖ్యలో జనాలు వస్తున్నారు. సాగర్ అందాలను చూసేందుకు వచ్చే సందర్శకులతో డ్యామ్ వద్ద సందడి వాతావరణం నెలకొంది. జిల్లాలో రెండు రోజులుగా జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. భారీగా వరద రావటంతో పాలేరు జలాశయం మత్తడి దుంకి ప్రవహించింది. సాయంత్రం 18,500 క్యూసెక్కులకు వరద ఉధృతి పెరగటంతో అలుగు ఉప్పొంగుతోంది. ఆ స్థాయి వర్షాలు మున్నేరు ఎగువన కురిసి ఉంటే ఇప్పటికే వాగు ఉగ్రరూపం హెచ్చరించింది. అధికారులకు సెలవులు రద్దు చేస్తున్నామని కలెక్టర్ అనుదీప్‌ప్రకటించారు. యంత్రాంగం కార్యస్థానంలో ఉండాలన్నారు. జిల్లాలోని కడెం జలాశయానికి భారీగా వరద నీరు చేరుతోంది. అధికారులు అప్రమత్తమై రెండు గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 700 అడుగులు కాగా.. ప్రస్తుత నీటి మట్టం 695.300 అడుగులకు చేరింది. పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఎగువన కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నీటి విడుదల మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. తెలంగాణ అంతటికీ రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. రాష్ట్రంలో ఐదు రోజుల పాటు- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. ఉత్తర



దాల్చేదే. ఆకేరు వాగులోని చెక్‌డ్యాం మీదుగా వరద నీరు పారుతోంది. పరిసరాల్లోని చెరువులు నిండటానికి సిద్ధంగా ఉన్నాయి. ఎగువ నుంచి వరద వస్తుండటంతో మున్నేరులో ప్రస్తుతం పది అడుగుల వద్ద నీరుంది. ఆకేరు పరిసరాల్లో వర్షం కురిస్తే రాత్రి వరకు 14అడుగులకు చేరుకుంటుందని నీటిపారుదలశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మున్నేరు వరద విలయంతో గతేడాది సెప్టెంబరు 1న ఖమ్మం జిల్లాకేంద్రం అతలాకుతలమైంది. పరీవాహక కాలనీల్లోని ఇళ్లు నీట మునగటంతో జరిగిన నష్టం నుంచి పేదలు ఇంకా కోలుకోలేదు. నాటి విషాద దృశ్యాలను తలచుకుంటే ఒళ్లు జలదరిస్తుందని, భారీ వర్షాలు కురవనున్నాయని తెలిస్తే వణుకు పుడుతోందని బాధితులు ఆందోళన చెందుతున్నారు. భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణశాఖ హెచ్చరించటంతో అప్రమత్తమయ్యారు. గతంలో మున్నేరుకు వచ్చే వరదను అంచనా వేయకపోవటంతోనే రాత్రికిరాత్రే ఉపద్రవం ఎదురైంది. ఈసారైనా అధికారులు అప్రమత్తంగా ఉంటూ.. ఆకేరు వాగు, ఎగువనున్న చెరువులను ఎప్పటికప్పుడు పరిశీలించి వరద రాకను పసిగట్టి ప్రజలకు సూచనలిస్తేనే ముప్పు తప్పుతుంది. ఈనెల 14నుంచి 17వరకు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తెలంగాణలో 17న వర్ష తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు- భారీ వర్షాలు కురుస్తాయని నాగరత్న తెలిపారు. సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- తెలిపారు. హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, కుమురం భీం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా రేపు కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని నాగరత్న వివరించారు. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశాం. రేపు మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవాళ జీహెచ్ఎంసీ పరిధిలో రెడ్ అలర్ట్.. రేపు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని అన్నారు.

## కంచగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్ధరణ

మొదటిపేజీ తరువాయి..

తెలిపింది. సమగ్ర ప్రణాళికను సమర్పించేందుకు ఆరు వారాలు గడువు కోరింది ప్రభుత్వం. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీ.ఆర్ గవాయి ధర్మాసనం. అభివృద్ధికి తాము అడ్డుకాదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. సుస్థిర అభివృద్ధి ముఖ్యమని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. అభివృద్ధి చేసేటప్పుడు పర్యావరణ పరిరక్షణను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సూచించారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ చర్యలు మంచి ఫలితాలు ఇస్తే తప్పకుండా మెచ్చుకుంటామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో చేసిన వ్యాఖ్యలను కూడా ఉపసంహరించుకొని మరింతగా ప్రశంసిస్తామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.

## ఐసిఐసిఐ బ్యాంక్ యూటర్న్

మొదటిపేజీ తరువాయి..

మొత్తాలను సవరించింది. మెట్రో,అర్బన్ ఖాతాదారులు రూ.15,000 నెలవారీ సగటు-బ్యాలెన్స్ కలిగి ఉండాలని పేర్కొంది. సెమీ అర్బన్ ప్రాంతాల్లో అయితే రూ.7,500 ఉండాలన్న నిబంధన విధించింది. గ్రామీణ ఖాతాదారులకు మాత్రం ఎప్పటిలానే రూ.2,500 సగటు మినిమమ్ బ్యాలెన్స్ ఉంచితే సరిపోతుందని పేర్కొంది. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ప్రభుత్వరంగ బ్యాంకులు పూర్తిగా ఎత్తివేయగా.. ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు ఇటీవల షాకిచ్చిన విషయం తెలిసిందే. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ మొత్తాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే వర్తిస్తుందని స్పష్టంచేసింది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్ల కనీస నిల్వ పరిమితిని రూ.50 వేలకు పెంచేసింది. గతంలో ఈ మొత్తం రూ.10 వేలుగా ఉండేది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5 వేల నుంచి రూ.25 వేలకు పెంచింది. గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి రూ.10 వేలకు సవరించింది. దీనిపై ఆర్‌బీఐ జోక్యం చేసుకోనప్పటికీ.. పౌరుల నుంచి మాత్రం పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో ఈ మొత్తాలను స్వల్పంగా సవరిస్తూ తాజా నిర్ణయం తీసుకుంది.

## పౌరసత్వం రాకుండానే సోనియాకు ఓటు

### భాజపా నేత అమిత్ మాలవీయ

న్యూఢిల్లీ,ఆగస్ట్13(ప్రజాజ్యోతి): భారత పౌరసత్వం లభించకముందే సోనియాకు ఓటర్ల జాబితాలో పేరు ఎలా వచ్చిందని బిజెపి ప్రశ్నించింది. దీనికి కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసింది.

భాజపా, ఎన్నికల సంఘం కలిసి ఎన్నికల్లో 'భారీ నేరపూరిత మోసానికి' పాల్పడ్డాయని కాంగ్రెస్ ఆరోపణలు గుప్పిస్తోంది. వాటిని కాషాయ పార్టీ తిప్పి కొట్టింది. ఎన్నికల్లో అవకతవకల గురించి భారీ ప్రసంగాలు, నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నో మోసాలకు పాల్పడిందని భాజపా నేత అమిత్ మాలవీయ అన్నారు. కాంగ్రెస్ నేత సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందకముందే ఓటర్ల జాబితాలో ఆమె పేరు ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఈ విధంగా పౌరసత్వం లేని వారికి ఓటు-హక్కు ఎలా కల్పించారో చెప్పాలని ప్రశ్నించారు. భారత ఓటర్ల జాబితాతో సోనియా గాంధీ పేరు చేర్చి అనేక ఉల్లంఘనలకు పాల్పడ్డారని మాలవీయ అన్నారు. 'భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందు ఎన్నికల జాబితాలో సోనియా గాంధీ పేరు ఉంది.. అప్పటికి ఆమె ఇటాలియన్. ఆ సమయంలో ఓటర్ల జాబితాలో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీలతో పాటు- సోనియా గాంధీ పేరు కూడా చేర్చారు. ఈ విషయంపై 1982లో నిరసనలు వ్యక్తమవ్వడంతో ఆమె పేరును తొలగించారు. 1983 జనవరిలో తిరిగి చేర్చారు. ఆ ఏడాది ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం మంజూరయ్యింది. ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రవర్తించింది. పౌరసత్వం లేని సోనియా గాంధీ పేరును ఓటరు జాబితాలో చేర్చి ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడిందని అమిత్ మాలవీయ ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలు.. మంగళవారం 'మింతా దేవి' అనే మహిళా ఓటరు ఫొటోతో ఉన్న టీ- షర్టులు ధరించి పార్లమెంట్ వెలుపల నిరసన చేపట్టిన విషయం తెలిసిందే.

## సుప్రీం తీర్పుతో కళ్లు తెరవాలి

మొదటిపేజీ తరువాయి..

విచారణ జరగనుందని గుర్తు చేశారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి తన రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇక గతంలో తన అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ధర్మం గెలిచినట్లుగా తాను భావిస్తున్నానని తెలిపారు. గతంలో హైకోర్టు తమ నియామక నిర్ణయాన్ని సైతం తప్పుబడుతూ తీర్పు ఇచ్చిందని తెలిపారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన పాత ఆర్డర్‌ను తీసుకు వచ్చి.. ఈ ఇద్దరితో



ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయించారని వివరించారు. సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీ పూర్తిగా వచ్చిన తర్వాత మిగతా వివరాలు తెలుస్తాయన్నారు. సెప్టెంబర్ 17వ తేదీన సుప్రీంకోర్టు ఏం చెప్తుందో చూడాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ గవర్నర్ కూడా ఇలాంటి తప్పిదాలు చేయకుండా సుప్రీంకోర్టు ఆర్డర్ ఇవ్వబోతుందని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు. 2024 ఆగస్టు 14న సుప్రీంకోర్టు తీర్పులో మార్పులు చేసిందని గుర్తు చేశారు. ఎమ్మెల్సీలు కోదండరాం, అలీఖాన్‌ల నియామకం రద్దు చేస్తూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వాగతించారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు అటు- బీజేపీకి, ఇటు కాంగ్రెస్‌కు చెంపపెట్టు అని విమర్శించారు. గతంలో బీజేపీ గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేసి బీఆర్ఎస్ పంపిన ఇద్దరు ఎమ్మెల్సీ ప్రతిపాదనలకు అడ్డుపడ్డారని గుర్తు చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఆ పక్రియ పెండింగ్‌లో ఉండగానే మరో ఇద్దరి పేర్లను సిఫార్సు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ గతంలో నామినేట్ చేసిన బడుగు, బలహీనవర్గాలకు చెందిన దాసోజు శ్రవణ్, సత్యనారాయణల అభ్యర్థిత్వాలకు అడ్డుతగిలిన కాంగ్రెస్, బీజేపీల నిజస్వరూపం మరోసారి బట్టబయలైందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంపై ఏమాత్రం గౌరవం లేని ఈ రెండు ఢిల్లీ పార్టీల అప్రజాస్వామిక విధానాలు ఎంతమాత్రం సాగనివ్వమని చాటిచెప్పిన న్యాయవ్యవస్థకు బీఆర్ఎస్ పక్షాన శిరస్సు వంచి సలాం చేస్తున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు.

## సావర్కర్, గాడ్సే భావజాలం వారితో ప్రమాదం

న్యూఢిల్లీ,ఆగస్ట్13(ప్రజాజ్యోతి): వీరసావర్కర్ ను ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే.. సావర్కర్, గాడ్సే భావజాలాన్ని అనుసరిస్తున్న వారి నుంచి తనకు ముప్పు పొంచి ఉండొచ్చని రాహుల్ పుణె కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో తనకు అవసరమైన భద్రత అందించడం కేంద్రం బాధ్యత అని పేర్కొన్నారు. 2023లో లండన్ పర్యటన సమయంలో సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో సావర్కర్ మునిమనవడు సాత్యకి సావర్కర్ ఆయనపై పరువునష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు- పోలీసులు గతంలో తేల్చారు. దీనిపై పుణెలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది కోర్టుకు తాజాగా ఓ వినతిపత్రం సమర్పించారు. తనకు నాథూరాం గాడ్సే, సావర్కర్ కుటుంబాలతో సంబంధం ఉందని సాత్యకి గతంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయన గత చరిత్రను దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. సావర్కర్, గాడ్సే భావజాలానికి మద్దతు ఇచ్చే వ్యక్తుల నుంచి రాహుల్ గాంధీకి ముప్పు పొంచి ఉండే అవకాశాలను కొట్టిపారేయలేం. ఇటు-వంటి పరిస్థితుల్లో ఆయనకు రక్షణ కల్పించడం రాజ్యాంగబద్ధమైన బాధ్యతని అందులో పేర్కొన్నారు. విచారణను ఆలస్యం చేయాలనే ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ ఈ అప్లికేషన్‌ను దాఖలు చేశారని సాత్యకి సావర్కర్ ఆరోపించారు. అందులో పేర్కొన్న వాస్తవాలకు, ప్రస్తుత కేసుతో ఎటు-వంటి సంబంధం లేదని మీడియాతో అన్నారు. ఇదిలా ఉండగా.. ఈ కేసులో రాహుల్ గాంధీకి కోర్టు ఇప్పటికే బెయిల్ మంజూరు చేసింది.


**LOST PASSPORT**

I **Shaik Saddam Hussen** S/o Shaik Khurshid Hussen residing at H.No. 1-67/1, R/o MC Colony ,Danthanpalle, Utnoor Mandal, of Dist Adilabad of state telangana solemnly affirm as follows:

Iam declared to I lost my **Original Passport emergency certificate** with **No X0801336** which is issued on **23/01/2019** while traveling from danthanpalle to utnoor by bike.

## పట్టు వీడని పోరాట స్ఫూర్తి ఎట్టకేలకు టైగర్ జోన్ రాకపోకలు షురూ

**- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) :** గత అనేక సంవత్సరాల పుష్కరకాలంగా టైగర్ జోన్ పేరా అటవీశాఖ అధికారులు రాత్రిపూట వాహనాలను నిలిపివేయడం జరిగింది దీంతో ఇటీవల అధికార కాంగ్రెస్ ప్రభుత్వంలో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే గెలిచిన ఆదివాసి పోరు బిడ్డ ఈ సమస్యపై స్పందించి పట్టు వదలని విక్రమార్కుడిలా టైగర్ జోన్ ఎత్తివేసేంత వరకు పోరాటం చేసి ఎట్టకేలకు బుధవారం జన్నారం మండలంలోని తపాలాపూర్ చెక్ పోస్ట్ బుధవారం పచ్చజెండా ఊపి ప్రారంభించడం శుభసూచకం జన్నారం అటవీశాఖ డివిజన్ పరిధిలో గల తపలాపూర్ చెక్ పోస్ట్ ఏర్పాటుచేసి భారీ వాహనాల రాకపోకలని రాత్రి పూట నిషేధించారు దీంతో అనేక సంవత్సరాలుగా అదిలాబాద్ జిల్లాలోని ప్రస్తుతం మంచిర్యాల జిల్లా నుండి వయ జన్నారం ఇంధన్ పల్లి మీదుగా ఉట్నూరుకు మంచిర్యాల జిల్లా కేంద్రం నుండి వయా జన్నారం ఇంధన్ పల్లి మీదుగా కడం ఖానాపూర్ ప్రాంతాలకు ప్రయాణికులతో పాటు భారీ వాహనాలకు రాకపోకలు బంద్ వల్ల ఇబ్బందులను ఎదుర్కొన్నారు ప్రస్తుతం సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు భారీ వాహనాలకు కొంత రుసుమును చెల్లించి ప్రయాణించే విధంగా సడలింపు చేయడం సంతోషకరం ఈ మేరకు ఖానాపూర్ నియోజకవర్గం లోని ప్రజలు ఎమ్మెల్యే బొజ్జో పటేల్ కు కృతజ్ఞతలు తెలిపారు

## భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**జన్నారం, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి) :** ఈనెల 20 నుండి 22 వరకు హైదరాబాదులో జరగబోయే భారత కమ్యూనిటీ పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఖలీందర్ అలీ ఖాన్ కోరారు. బుధవారం రోజున మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గూడప్రతులను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై మరియు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై చర్చించి పలు తీర్మానాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఎర్రజెండా పార్టీలు ఎప్పుడైనా ప్రజల పక్షపాతమే. ప్రజల యోగక్షేమాల గురించి ఎర్రజెండా పార్టీలు మాత్రమే ఆలోచిస్తాయి కావున మేధావులు, కార్మిక, కర్షకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై మహాసభల విజయవంతంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దాసరి తిరుపతి, జిల్లా సమితి సభ్యులు దేవి పోచన్న, చాడ మహేందర్ రెడ్డి, మామిడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దారి ఇలా నడిచేది ఎలా.....? వాగును తలపిస్తున్న రహదారి.....



**వాంకిడి ఆగస్టు 13(ప్రజాజ్యోతి) :** వాంకిడి మండల కేంద్రంలోని లక్ష్మీ నగర్ కాలనీ ప్రధాన రహదారిపై గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు, వర్షపు నీరు ప్రధాన రహదారిపై చేరి వాగును తలపిస్తున్న దృశ్యం కనిపిస్తుంది, ఎన్నో ఎన్నో సార్లు గ్రామపంచాయతీ సిబ్బందికి తెలియజేసిన పట్టించుకునే నాధుడు లేడు, వర్షం కురిస్తే చాలు నిత్యం నడిచే వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది, చిన్నారులు, పెద్దలు సైతం వరద నీరులో నడుచుకుంటూ వెళ్ళవలసిన పరిస్థితి నెలకొంది, ఇప్పటికైనా పై అధికారులు స్పందించి లక్ష్మీ నగర్ కాలనీలో గల ప్రధాన రహదారిపై మొరం వేసి, వరద నీరును తొలగించి, సీజనల్ వ్యాధుల నుండి కాపాడవలసిందిగా కాలనీవాసులు కోరుతున్నారు. ఇప్పటికే మలేరియా, టైఫాయిడ్, జ్వరాలతో చిన్నారులు ఆస్పత్రి పాలవుతున్నారు, పారిశుద్ధ్య పనులు చేపట్టి , ప్రధాన రహదారిని పై మొరం వేయవలసిందిగా కాలనీవాసులు పేర్కొంటున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు టై,బెల్ట్,ఐడి కార్డులు పంపిణీ



**జైపూర్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) :** తండ్రి జ్ఞాపకార్థం సందర్భంగా తన కుమారుడు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టైప్ బెల్ట్ ఐడి కార్డులు పంపిణీ చేశారు,జైపూర్ మండలం రామారావు పేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నామాల వెంకన్న 13వ వర్ధంతి సందర్భంగా టై,బెల్ట్స్,ఐడెంటి కార్డ్స్,విద్యార్థిని,విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులు అందించారు.నామాల వెంకన్న కుమారులైన నామాల సత్యవతి తిరుపతి,జ్యోతి రవి,మాధురి శ్రీనివాస్ విద్యార్థిని,విద్యార్థులకు టై, బెల్ట్,ఐడికార్డ్స్ వారి నాన్న జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సంతోష్ ఆధ్వర్యంలో బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా నామాల తిరుపతి మాట్లాడుతూ..మన ప్రభుత్వ పాఠశాలను మనమే అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థిని,విద్యార్థులను ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు దీటుగా తయారుచేసి పోటీ పరీక్షల్లో ప్రైవేటు పాఠశాల విద్యార్థులపై నెగ్గే విధంగా తయారు చేయాలని అన్నారు.మా వంతుగా ప్రభుత్వ పాఠశాలకు ఏ అవసరమొచ్చిన సహాయం చేయడానికి ముందుంటామని తెలిపారు.అలాగే పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు నామాల సత్యవతి తిరుపతి ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్ విజయ,యూత్ సభ్యులు శ్రీకాంత్, రాజకుమార్,శ్యామ్ కుమార్, శ్రీకర్,తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా గ్రామస్థుల రక్షణ కోసం

# కొత్తపల్లి వాగు వద్ద పోలీసుల విధులు







**బజార్హత్నూర్ ప్రజాజ్యోతి ఆగస్టు 13 :** బజార్హత్నూర్ మండలంలో గత రాత్రి నుండి కురిసిన భారీ వర్షాలకు బజార్ హత్నూర్ మండలంలోని కొత్తపల్లి వాగు పొంగి ప్రవహించడం తో పాటు భారీ వర్షాల కారణంగా.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు.గ్రామస్థులు ఎవరు కూడా వరద ఉధృతికి వాగు దాటి బయటకు వెళ్ళకుండా .అలాగే బయట నుండి వాగు దాటి ఆ గ్రామానికి ఎవరు పోకుండా ఆపివేయడం జరిగింది.వాగు వద్ద బోథ్ సి.ఐ వెంకటేశ్వర్ రావు మరియు బజార్ హత్నూర్ ఎస్.ఐ.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న.. పోలీసులు..శేఖర్( పి.సి),ప్రకాష్ (హెచ్.జి.) గ్రామస్తులు..

## జనక్ ప్రసాద్ 50 సంవత్సరాలుగా కార్మికుల కోసం నిరంతర కృషి చేసి, అనేక సమస్యల పరిష్కారం కోసం పాటుపడ్డారు

**- ఐఎన్టీయూసీ నాయకులు - ఘనంగా బి.జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలను నిర్వహించిన ఐఎన్టీయూసీ శ్రేణులు**





**మంచిర్యాల, 13, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి.జనక్ ప్రసాద్ కార్మిక చట్టాల అమలులో ఆయన 50 సంవత్సరాలుగా కార్మికుల కోసం నిరంతర కృషి చేసి, అనేక సమస్యల పరిష్కారం కోసం పాటుపడ్డారని, భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నామని ఐఎన్టీయూసీ నాయకులు అన్నారు. బి.జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలను బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలో యూనియన్ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుల జెట్టి శంకర్రావు ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో మరింత ఉన్నత స్థాయి పదోన్నతులు పొందుతూ, సింగరేణి కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు ఆర్థికపర మైన, సంక్షేమ పరమైన హక్కులను సాధింపజేయాలని ఆశిస్తున్నామన్నారు. ఇక్కడ ఉన్న శ్రీ సాయి దృష్టి అందుల వృద్ధాశ్రమంలో బాలబాలికల, వృద్ధుల సమక్షంలో బి. జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకను బర్త్ డే కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన ఏరియాలోయూనియన్ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుల జెట్టి శంకర్రావు , సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు, బెల్లంపల్లి రీజియన్ ఇన్చార్జ్ కాంపల్లి సమ్మయ్య, అలాగే కేంద్ర నాయకులు, బ్రాంచ్ నాయకులు మాట్లడారు. బి. జనక్ ప్రసాద్ ను ,వారి దంపతులను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. జనక్ ప్రసాద్ దంపతులు ,కుమారుడు స్వయంగా బాలబాలికలకు, వృద్ధులకు స్వీట్లు, అల్పాహారం అందించి, ప్రత్యేక భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో కేంద్ర నాయకులు గరిగ స్వామి, కలవేని శ్యామ్, తిరుపతి రాజు, పేరం రమేష్, ల్యాగల శ్రీనివాస్, రామ్ శెట్టి నరేందర్, బుచ్చయ్య, అశోక్, భీమ్ రవి, రిక్కల గోపాల్ రెడ్డి, జీవన్ రావు, చంద్రమోహన్, రౌతు సత్యనారాయణ, నీలం సదయ్య, ప్రవీణ్, మనోజ్, నవదీప్, లెక్కలు విజయ్ తదితరలు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

**- విద్యారంగ సమస్యలను పరిష్కరించకుంటే స్థానిక ఎన్నికల్లో మీకు గుణపాఠం**
**- విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని "వర్షంలో"నే ఎన్ఎస్ఎఫ్ నిరసన**
**- నీరటి రామ్ ప్రసాద్, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు**



**మంచిర్యాల, 13, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా కూడా విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని ఇంత వరకు కేటాయించకపోవడం దిక్కుమాలిన చర్య అని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్(ఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐ.బి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం ముందు ఎన్ఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులతో కలిసి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామ్ ప్రసాద్ మాట్లాడుతూ, గత పాలన మీది నిరాశతోనే కాంగ్రెస్ పార్టీకి కి అధికారం కట్టబెడితే గత 2 సంవత్సరాలు కూడా పూర్తి కాకుండానే ఈ ప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. 18 నెలల్లో ప్రతి రోజు ఒక్క ప్రాంతంలో వివిధ కారణాలతో విద్యార్థులు అవస్థలు పడుతూనే ఉన్నారని, పదుల సంఖ్యలో విద్యార్థుల ఆత్మహత్యలు కూడా ఈ 18నెలల కాలంలో జరిగాయని దీనికి పూర్తి బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రిదే అని విమర్శించారు. విద్యాశాఖ తన దగ్గర పెట్టుకున్న ముఖ్యమంత్రి ఈ 18నెలల కాలంలో ఎన్ని విద్యాసంస్థల్లో పర్యటించారో చెప్పగలరా అని ప్రశ్నించారు. వేల కోట్లలో ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ రాక విద్యార్థులు చదువులు పూర్తి చేసుకునప్పటికి వల్ల సర్టిఫికెట్లు మాత్రం పొందలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పాఠశాలల్లో మధ్యాన్నం భోజన మెనూ మార్చి మంచి భోజనాన్ని అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నా ఈ ప్రభుత్వానికి అందాల పోటీలకు ఖర్చు పెట్టిన్నంత బడ్జెట్ ని కూడా పిల్లల భోజనం కోసం ఖర్చు పెట్టలేక పోతున్నారని అన్నారు . నిజంగా ఈ ప్రభుత్వానికి విద్యారంగం మీద ప్రేమ ఉంటే విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు . మొక్కుబడిగా కాకుండా నిజంగానే అధికారులు, ప్రజాప్రతినిధులు సంక్షేమ హాస్టళ్ల బాట పట్టి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో గద్దెనెక్కించిన విద్యార్థులే స్థానిక ఎన్నికల్లో వ్యతిరేకంగా ప్రచారం చేస్తారని గుర్తుంచుకోవాలన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుదాం

**- మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి ఐక్యంగా పోరాడుదాం**
**- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.**





**మంచిర్యాల, 13, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుదామని, మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి ఐక్యంగా పోరాడుదామని పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,పిలుపు నిచ్చారు. నాషా ముక్త్ భారత్ అభియాన్-2025 లో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని బుధవారం రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో నిర్వహించారు. జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, అధికారులు, సిబ్బంది మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నాషా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్ఎం బిఎ )ను అమలు చేస్తోందని అన్నారు .. ఈ అవగాహన ప్రచారం 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నేడు రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల, పెద్దపల్లి జోన్ ల పరిధిలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు ప్రజల నుంఛి విస్తృత భాగస్వామ్యాన్ని చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సామూహిక ప్రతిజ్ఞను నిర్వహించడం జరుగుతుందన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా సరఫరా సాగుచేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేసి, షీట్స్ ఓపెన్ చేసి పీడియాట్ అమలు చేస్తామని, ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి మన ఐక్య నిబద్ధతకు శక్తివంతమైన చిహ్నంగా ఉపయోగపడుతుందని అన్నారు. సీపీ పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు." నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని " ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ఏవో శ్రీనివాస్, యాంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, సిసిఆర్ బీ ఇన్స్పెక్టర్ సతీష్, పిసిఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు భీమేష్, శ్రీనివాస్, ఆర్ ఐలు శ్రీనివాస్ వామనమూర్తి, సిపిఓ సూపరిండెంట్లు ఇంద్రసేనారెడ్డి సందీప్, సంధ్య, వివిధ విభాగాలకు చెందిన ఎస్ఐలు, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు దుస్తుల పంపిణి

**- పేద వృద్ధురాలికి నిత్యావసర సరకుల అందజేత**





**ఖానాపూర్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) :** లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత ఆద్వర్యంలో బుధవారం సాయి నగర్ లొ గల విశ్వశాంతి గురుకుల విద్యాలయంలో 10 మంది అనాథ పిల్లలకు దుస్తులను పంపిణి చేశారుఅలాగే నిరుపేద వృద్ధురాలు సూరారపు నర్సవ్వకు 2 వేల రూపాయల విలువైన నిత్యావసర సరకులు, వెయ్యి రూపాయల నగదు అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ సాదుల వెంకట స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఖానాపూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రాహుల్ గైక్వాడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.అనాదిగా భారత దేశం దాతృత్వానికి పెట్టింది పేరని, గౌతమ బుద్ధుడు తమ సర్వస్వాన్ని దానం చేసి నిస్వార్థ జీవితాన్ని గడిపారని గుర్తు చేశారు. లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది రూపాయల విలువైన సేవాకార్యక్రమాలు నిర్వహించటం ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత కార్యదర్శి లయన్ రాఛమల్ల రాజశేఖర్,కోశాధికారి లయన్ పీసర రాంచంధర్,డి.సిలు లయన్ పాలెపు సుదర్శన్,లయన్ కారింగుల వెంకటేశ్వర్లు, విశ్వశాంతి గురుకుల విద్యాలయం డైరెక్టర్ గడ్వాలసుభాష్ ప్రధానోపాధ్యాయురాలు సునీత తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాలి

**మస్కాపూర్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం**



**ఖానాపూర్ ఆగస్టు 13 (ప్రజాజ్యోతి) :** సమాజం లోని ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలిగి పర్యావరణాన్ని పరిరక్షించాలని మస్కాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రకృతిలో సమతౌల్యం లోపించడంతో అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు నెలకొంటున్నా యని అన్నారు. నీటిని పొదుపుగా వాడుకొని, వనరులను కాపాడుకోవాలని అన్నారు. అనంతరం ఈ రోజు ఉదయం తమ తల్లితో కలసి మొక్కలు నాటిన 15 మంది విద్యార్థుల వివరాలను కేంద్రప్రభుత్వ ఆధీనంలోని పోర్టల్ లో నమోదు చేసి ఫోటోతో కూడిన ప్రభుత్వ ధృవీకరణ పత్రాలను విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన,ఉపన్యాస పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. అంతకు ముందు మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞను ఉపాధ్యాయులు, విద్యార్థులు చేసారు. ఈ కార్యక్రమంలో తొంటి శంకర్, కుర్ర శేఖర్, జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య,షేక్ ఇమ్రాన్,రాపర్తి కిషన్ ప్రసాద్, సయ్యద్ ఫరాజ్, గడప దీప్తి, బాదోల్ల రవి కుమార్,దోగ్దాండ్ లక్ష్మణ్ రావు,మేకల చందన, షఫీ, విజయకుమార్, నామాల సురేష్, రాజేందర్, వినోద్ రాజ్, రాజ్ శ్రీనివాస్, జ్యోతి, పుప్పాల స్వప్న, రమేష్, సృజన, గంగాధర్, ఝాన్సీరాణి, ప్రకాశ్ పాల్గొన్నారు.

## గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎంపీఓ చిక్యాయల రత్నాకర్ రావు**



**ఖానాపూర్ రూరల్ ఆగస్టు 13 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలం లోని గోదావరి పరివాహక ప్రాంతాల గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల పంచాయతీ అధికారి చిక్యాల రత్నాకర్ రావు మేడం పెల్లికు గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు అధిక వర్షాల దృశ్య విద్యుత్ స్తంభాలను తాకరాదని తడిసిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదని చెరువుల్లో కుంటల్లో స్థానాలకు ఈదడానికి వెళ్లరాలని ప్రచారం చేశారు 72 గంటల పాటు వర్ష సూచన ఉన్నందున ప్రజలు ప్రమాదం బారిన పడకుండా జాగ్రత్త వహించాలని కోరారు మేడం పెల్లి తో పాటు సుర్జాపూర్ బాదనకుర్తి గ్రామపంచాయతీలను సందర్శించి ప్రజలకు ప్రచారం ద్వారా వివరించారు ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టు వీడని పోరాట స్ఫూర్తి ఎట్టకేలకు టైగర్ జోన్ రాకపోకలు షురూ

**- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) :** గత అనేక సంవత్సరాల పుష్కరకాలంగా టైగర్ జోన్ పేరా అటవీశాఖ అధికారులు రాత్రిపూట వాహనాలను నిలిపివేయడం జరిగింది దీంతో ఇటీవల అధికార కాంగ్రెస్ ప్రభుత్వంలో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే గెలిచిన ఆదివాసి పోరు బిడ్డ ఈ సమస్యపై స్పందించి పట్టు వదలని విక్రమార్కుడిలా టైగర్ జోన్ ఎత్తివేసేంత వరకు పోరాటం చేసి ఎట్టకేలకు బుధవారం జన్నారం మండలంలోని తపాలాపూర్ చెక్ పోస్ట్ బుధవారం పచ్చజెండా ఊపి ప్రారంభించడం శుభసూచకం జన్నారం అటవీశాఖ డివిజన్ పరిధిలో గల తపలాపూర్ చెక్ పోస్ట్ ఏర్పాటుచేసి భారీ వాహనాల రాకపోకలని రాత్రి పూట నిషేధించారు దీంతో అనేక సంవత్సరాలుగా అదిలాబాద్ జిల్లాలోని ప్రస్తుతం మంచిర్యాల జిల్లా నుండి వయ జన్నారం మదనపల్లి ఉట్నూరుకు మంచిర్యాల జిల్లా కేంద్రం నుండి వయా జన్నారం ఇంధన్ పల్లి వయ ఖానాపూర్ ప్రాంతాలకు ప్రయాణికులతో పాటు భారీ వాహనాలకు రాకపోకలు బంద్ వల్ల ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

# వాగులు వంకలు దాటాకండి జిల్లా ఎస్పీ హెచ్చరిక

- ఎక్కువ వాగులు వంకలు ప్రవహించే చోట పోలీస్ వారు ఎక్కువ గస్తీలు నిర్వహించాలి
- బీచుపల్లి పుష్కర ఘాట్ పరిశీలన
- అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప బయటకి ఎవరు రాకండి





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 13:** వాగులు వంకలు దాటావకండి. జోగులాంబ గద్వాల జిల్లాలో భారీ వర్షాలు కురవడంతో గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఎక్కడ ఎక్కడ ఐతే వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయో వాటిని సందర్శించడం జరిగింది ముందుగా ఎర్రవల్లి మండలం బిచ్చుపల్లి పుష్కర ఘట్ ను మరియు మనోపాడ్ మండలం అమరవాయి గ్రామ వాగును సందర్శించడం జరిగింది. ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎక్కడ కూడా నిర్లక్ష్యం చేయకుండా వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయకండనీ ప్రజలకు గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప బయటకి రాకండని సూచించారు. గ్రామాల్లో వాగులు ప్రవహించే చోట ఇరువైపులా భారీగేడ్లు ఏర్పాటు చేయాలని పోలీసులు వాగులు వంకలు ప్రవహించే చోటే ఎక్కువ గస్తీలు నిర్వహించాలన్నారు. రాత్రి వేళలో కూడా వర్షాలు కురిసి వాగులు వంకలు పొంగి ప్రమాదం ఉందని. అలా ప్రవహించే చోట సరిహద్దు ఇరువైపు భారీ లైట్లు ఏర్పాటు చేసి వెలుతురు ఉండేటట్లు చూడాలన్నారు. మన పోలీసులు గస్తీలు చేసేవాళ్లు రైన్ కోట్స్ ధరించి జాగ్రత్తలు పాటిస్తూ విధులు నిర్వహించాలి ఎక్కడ ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు టాటా బాబు,రవిబాబు, ఎస్సై చంద్రకాంత్ తదితరులు.

# భారీ వర్ష సూచన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– జిల్లా కలెక్టర్ బియం సంతోష్



**గద్వాల ఆగస్టు13(ప్రజా జ్యోతి ప్రతినిధి):** రానున్న 72 గంటలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో సూచించారు. భారీ వర్ష సూచనల నేపథ్యంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా, సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అధికారులు అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని సూచించారు. ఎక్కడ కూడా ప్రాణ నష్టం,ఆస్తి నష్టం,మూగ జీవాలు ప్రాణాలు కోల్పోకుండా ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తున్నామని, అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో విధుల్లో ఉంటూ,అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పించాలని హితవు పలికారు. ముఖ్యంగా రెవెన్యూ,పోలీస్,వైద్యా,ఇరిగేషన్,విద్యుత్,పంచాయతీ రాజ్,రోడ్లు-భవనాల శాఖలు, విపత్తు నిర్వహణ సంస్థలు రాబోయే మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే సమాచారం అందించాలన్నారు. ప్రజలు ఎవరికి వారు అప్రమత్తంగా ఉంటూ,తగు జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. రానున్న 72 గంటల పాటు అవసరం ఉంటేనే ఇళ్ళ నుండి బయటకు రావాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు,నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ,జిల్లాలో ఎక్కడ కూడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని అన్నారు. లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా వరద ప్రవాహం ఉన్న సమయాలలో రాకపోకలను నిషేధించాలని, చెరువులు,కాలువలు,నదులలో చేపల వేట,ఈత కోసం ఎవరూ వెళ్ళకుండా కట్టడి చేయాలన్నారు. భారీ వర్షాల వల్ల చెరువులు,కాలువ కట్టలు తెగి పోకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని,నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని హితవు పలికారు. భారీ వర్షాలు, ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు,వైర్లు తెగిపోవడం,ట్రాన్స్ఫార్మర్లు కూలిపోవడం వంటివి చోటుచేసుకున్న సందర్భాలలో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా రోడ్లు తెగిపోవడం వంటివి జరిగితే,ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించాలని, జనజీవనం స్తంభించిపోకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, దారిమళ్ళింపు చర్యలలో పోలీసు అధికారులు,సిబ్బంది క్రియాశీలంగా పాల్గొనాలని సూచించారు. పురాతన,శిథిలావస్థకు చేరిన భవనాలలో ఉంటున్న వారిని వెంటనే ఖాళీ చేయించాలని,లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు. భారీ వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని పీ.హెచ్.సీలు, ఆసుపత్రులలో సరిపడా మందుల స్టాక్ ను అందుబాటులో పెట్టుకుని, వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అప్రమత్తమై ఉన్నదని,ఎలాంటి పరిస్థితులు తలెత్తిన సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉన్నామని,ప్రజలు ఆందోళనకు గురి కావద్దని ఈ సందర్భంగా కలెక్టర్ బి.యం.సంతోష్ భరోసా కల్పించారు.

# కలెక్టర్‌కు లంచం ఇస్తే మళ్లీ డ్యూటీలో జాయిన్ చేస్తాడు అంటున్న ఉపాధ్యాయుడు

- చిన్న ధన్వాడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఈ సంఘటన
- మద్యం తాగిన మత్తులో పాఠశాల ఆవరణలో తరగతి గదుల్లో నిద్రిస్తున్న ఉపాధ్యాయుడు రవిచందర్
- ఉపాధ్యాయుడిని నిలదీసిన గ్రామస్తులు





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 13:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండలం చిన్నధన్వాడ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రవి చందర్. ఉపాధ్యాయుడిగా పిల్లలకు మంచి విద్య బోధలు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడే మధ్య మత్తులో వచ్చి చెత్తకుప్పలో నిద్రిస్తున్నాడు. నీవు ఉపాధ్యాయుడుగా ఉండి పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన నువ్వు ఇలా తాగు వస్తే పిల్లలకు నువ్వు ఏం నేర్పిస్తావు అని నీవు మా గ్రామానికి అవసరం లేదు,కలెక్టర్ చెప్పి నిను సస్పెండ్ చెప్పిస్తామని గ్రామస్తులు చెప్పడంతో ఉపాధ్యాయుడు తమాషాగా మాట్లాడుతూ మహా అంటే ఈ గ్రామం నుంచి నన్ను సస్పెండ్ చేస్తారు మళ్లీ కలెక్టర్ కి డబ్బులు ఇస్తే మళ్లీ డ్యూటీలో జాయిన్ చేస్తాడు డబ్బులు ఇస్తే ఎవరైనా ఏమైనా చేయగలరు అని దురుసుగా మాట్లాడుతున్నాడం జరిగింది. గ్రామస్తులకు అయితే ఏమైతది సస్పెండ్ చేస్తారు ఆ టైంలో సగం జీతం వస్తుంది అని కలెక్టర్ కైనా లంచం ఇచ్చి తిరిగి ఉద్యోగం సంపాదిస్తానని సమాధానం ఇచ్చిన ఉపాధ్యాయుడు. అటి విషయాన్ని మండల అధికారికి తెలపడంతో "విచారణకు వచ్చిన" రాజోలి మండల ఎంఈఓ భగీరథ రెడ్డి ఎంఈఓ వచ్చిన సమయంలో పాఠశాల ఆవరణలోని చెత్తకుప్పలో మద్యం మత్తులో నిద్రిస్తున్న ఉపాధ్యాయుడు రవిచందర్. ఉపాధ్యాయుడిని విచారించి అతనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ తెలిపారు.

# రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

– అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్ ఖీమ్యా నాయక్





**రేవల్లి, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** బుధవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ రేవల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, వివిధ ప్రభుత్వ పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా భూభారతి రెవెన్యూ సదస్సులపై దృష్టి సారించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అధికారులు ఆ దిశగా చిత్తశుద్ధితో పనిచేయాలని రెవెన్యూ సిబ్బందిని సూచించారు. ముఖ్యంగా భూభారతి సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం రికార్డు రూమ్‌ను పరిశీలించి, అన్ని రికార్డులను సక్రమంగా, భద్రంగా నిర్వహించాలని సూచించారు.

**రైస్ మిల్లుల పరిశీలన**

తహసీల్దార్ కార్యాలయం సందర్శన అనంతరం అదనపు కలెక్టర్ రేవల్లి మండలంలోని చెన్నారం గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ ఇండస్ట్రీస్ మరియు సత్యసాయి ఇండస్ట్రీస్‌ను పరిశీలించారు. ఖరీఫ్ 2024-25 మరియు రబీ 2024-25 సీజన్‌లకు సంబంధించిన సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీలపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. డెలివరీల పురోగతి చాలా నెమ్మదిగా ఉందని, తక్షణమే సీఎంఆర్‌ను ప్రభుత్వానికి అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లు యాజమాన్యాలను ఆదేశించారు. సీఎంఆర్ డెలివరీలలో జాప్యం వల్ల ప్రభుత్వానికి, రైతులకు నష్టం వాటిల్లి సీఎంఆర్ డెలివరీలలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా త్వరితగతిన సీఎంఆర్‌ను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లా సివిల్ సప్లై అధికారి కాశి విశ్వనాథం, రైస్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



**అడ్డాకుల. ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి )** అడ్డాకుల మండలంలోని కందూరు గ్రామానికి చెందిన తోకల వెంకటయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి మాజీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూర్ రమేష్ సంతాపం తెలుపుతూ స్థానిక పేద్దల ద్వార బాధిత కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం రాఘవేందర్, పిల్లి కొండన్న వెంకటయ్య, రమేష్, నాగరాజు, జంగం యాదయ్య, కుల పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రోగ నిరోధక టీకాలను సకాలంలో వేయించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** నవజాత శిశువులందరికి పోలియో సహా అన్ని రకాల రోగ నిరోధక టీకాలను సకాలంలో సమాచారం అందించి వేయించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం పానగల్ మండల పరిధిలోని అన్నారం గ్రామపంచాయతీలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ క్రమంలో అక్కడే చిన్నారులకు సిబ్బంది రోగ నిరోధక టీకాలు వేయడాన్ని పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ నవజాత శిశువులందరికి పోలియో సహా అన్ని రకాల రోగ నిరోధక టీకాలను సకాలంలో సమాచారం అందించి వేయించాలని ఆదేశించారు. బాలింతలకు తల్లులకు టీకాలకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు చేరవేయాలని సిబ్బందికి సూచించారు. ఎన్ని వారాలకు ఏ టీకాలు వేయాలని విషయం తల్లులకు ఇచ్చే పుస్తకంలో సమాచారం ఉంటుందని దాని ఆధారంగా తల్లులు కూడా ఆసుపత్రికి తమ బిడ్డలను తీసుకువచ్చి టీకాలు వేయించుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా నవజాత శిశువులకు తల్లులు తల్లిపాలే ఇవ్వాలని, డబ్బాలు ఎట్టి పరిస్థితిలోనూ ఇవ్వవద్దని సూచించారు. తల్లిపాల ద్వారా బిడ్డలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, కాబట్టి మొదటి ఆరు నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలే ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, తహసిల్దార్, ఎంపీడీవో ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# జిల్లాలో తగినంత యూరియా నిల్వ ఉంది

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వ ఉందని, రైతులు ఆందోళన పడకుండా ప్రస్తుతం అవసరమైన మోతాదులో మాత్రమే తీసుకువెళ్లేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం కలెక్టర్ పానగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల గోదాంలో సేల్ రిజిస్టర్ ను పరిశీలించిన కలెక్టర్ యూరియా నిల్వ వివరాలను తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వ ఉందని, రైతులు ఆందోళన పడకుండా ప్రస్తుతం అవసరమైన మోతాదులో మాత్రమే తీసుకువెళ్లేలా అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. అదేవిధంగా రైతులకు నానో ఎరువుల పైన కూడా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. గోదాము వద్ద ఎరువుల నిల్వకు సంబంధించి ఏర్పాటు చేసిన బోర్డును పరిశీలించిన కలెక్టర్, రైతులందరికీ అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా యూరియా కొనుగోలు చేయడానికి వచ్చిన రైతుతో కలెక్టర్ మాట్లాడారు. ఎన్ని ఎకరాల్లో పంట వేశారు ఎన్ని బస్తాలు తీసుకెళ్తున్నారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు వారికి అవసరమైనంత యూరియా మాత్రమే కొనుగోలు చేయాలని, అవసరానికి మించి అదనంగా యూరియాను రైతులకు విక్రయించవద్దని కలెక్టర్ సూచించారు. జిల్లాలో తగినంత యూరియా నిల్వ ఉందని ఆందోళన చెందాల్సిన పనిలేదని తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, తహసిల్దార్, ఎంపీడీవో, ఇతర వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# విద్యార్థులు బట్టీ పట్టే విధానానికి స్వస్తి చెప్పాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు బట్టీ పట్టే విధానానికి స్వస్తి చెప్పాలని, సహజ ఆలోచన విధానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం పానగల్ మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. డిఇఓతో కలిసి పాఠశాలలో గత ఏడాది పాస్ పర్సంటేజ్ ను, ఈ ఏడాది విద్యార్థుల పర్ఫామెన్స్ కు సంబంధించిన రిపోర్టులను తెప్పించుకొని పరిశీలన చేసి ఒక్కరు కూడా ఫెయిల్ అవ్వకుండా జాగ్రత్తగా సన్నద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లోని కంప్యూటర్ ల్యాబ్ ను సందర్శించి అందులో వెనుకబడిన విద్యార్థులకు ఏ విధంగా శిక్షణ ఇస్తున్నారనే విషయాన్ని పరిశీలించారు. విద్యార్థులకు టైం టేబుల్ ఏర్పాటు చేసి దాని అనుగుణంగా శిక్షణ ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. విద్యార్థులకు సరిపడా కంప్యూటర్లు, హెడ్సెట్ లు, ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం పదో తరగతి గదిని సందర్శించి విద్యార్థులకు గణితానికి సంబంధించి కొన్ని ప్రశ్నలను వేసి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బట్టీ పట్టే విధానానికి స్వస్తి చెప్పి సహజంగా ఆలోచన పద్ధతిని పెంపొందించుకోవాలని తద్వారా విషయాలను సులువుగా అర్థం చేసుకోగలమని చెప్పారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల శక్తిసామర్థ్యాలను తెలుసుకొని వారి సామర్థ్యాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను బోధించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే రోజుల్లో 100% పాస్ అయ్యే విధంగా సన్నద్ధత చేయాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, పాఠశాల సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# గోపల్ దీన్నే ప్రాథమిక పాఠశాలకు విజన్ మేకర్స్ అసోసియేషన్ తరుపున కలర్ జిరాక్స్ మిషన్, డిజే సౌండ్ స్పీకర్, విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 13:** అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం గోపల్ దీన్నే పీ.ఎస్. పాఠశాలకు మన బడి మన బాధ్యత అసోసియేషన్ తరుపున యు.పి.ఎస్. తిమ్మాపూర్ లో ఉపాధ్యాయూడుగా పని చేస్తున్న గోపల్ దీన్నే నివాసి అయినా రవి కుమార్ రెడ్డి,విజన్ మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సొంత గ్రామ స్కూల్ కి,కలర్ జిరాక్స్ ప్రింటర్,జీబ్రానిక్స్ డీజే స్పీకర్ మరియు విద్యార్థులకు నోటు పుస్తకాలు డొనేషన్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాఘవేంద్ర రెడ్డి ఉపాధ్యాయుడు గోపి వారి కి అందజేయ చేయడం జరిగింది స్కూల్ కి సహాయం చేసినందుకు రవికుమార్ రెడ్డిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు మహేశ్వర్ రెడ్డి,బిమేశ్వర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుంది

– జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** విద్యార్థిని, విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం ఎం.వి.ఎస్ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులచే మొదట వేల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ కు అలవాటు పడితే అందులోనుంచి బయటికి రావడం చాలా సమయం పడుతుందని అన్నారు. కళాశాలల్లో మాదక ద్రవ్యాల నిరోధక కమిటీలు చురుగ్గా పని చేయాలని అన్నారు. విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని తమకు ఇష్టమైన రంగంలో ఉన్నత స్థానంలో నిలవాలని, ఇందుకు బాగా కష్టపడి చదవాలని అన్నారు. విద్యార్థులు బయట ప్రపంచంలో చెడు అలవాట్లకు డ్రగ్స్ కు అలవాటు పడకుండా దూరంగా ఉండాలని అన్నారు. చదువుపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఇలా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, ఎం.వి.ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. పద్మావతి, ఎన్.సి.సి., ఎన్ ఎస్.ఎస్, కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బీర్ల లోడుతో లారీ బోల్తా..
### నిద్రమత్తులో డ్రైవర్

**భీమదేవరపల్లి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి) :** సిద్దిపేట నుండి హనుమకొండకు కింగ్ఫిషర్(బీర్లు) లోడుతో వెళ్తున్న లారి తెల్లవారుజాము న బుధవారం నాలుగు గంటల సమయంలో కల్వర్టును ఢీ కొట్టి, కాలువలో పడిన ఘటన మండలంలో చూడు చేసుకుంది. కాజీపేట ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ కథనం ప్రకారం మండలంలోని ముల్కనూర్ లో గల కస్తూర్బా పాఠశాల వద్ద ఘటన చోటుచేసుకుంది. ఏపీ 23 వై 5267 నెంబర్ గల లారీడ్రైవరు నిద్రమత్తులో ఉండడం వల్లే ఈ ప్రమాదానికి కారణమని ఎక్సైజ్ సీఐ అన్నారు.సుమారుగా లారీ లో 25 లక్షల విలువ గల 1150బీర్లు మద్యం కేసులు ఉనట్లు సమాచారం. నష్టం పూర్తి స్థాయిలో ఎంత ఉన్నదని, లారీలో మంచిగా ఉన్నవి ఎన్ని, పగిలినవి ఎన్ని తెల్చే పనిలో ఎక్సైజ్ పోలీసులు నిమగ్నం అయ్యారు. జరిగిన నష్టం ఏ రాత్రి వరకైనా పూర్తి అయిన వెంటనే వివరాలు తెలుపుతామని సిఐ తెలిపారు. సంఘటన జరిగిన వెంటనే స్థానిక పోలీసులు ఎస్సై సాయిబాబా నేతృత్వంలో ఎక్సైజ్ సిబ్బంది వచ్చేవరకు సంఘటన స్థలంలో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై తిరుపతి, సిబ్బంది ఖలీల్, లాలా, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి
### - డిటిసి సురేష్ రెడ్డి



**హసన్ పర్తి,ఆగస్టు-13(ప్రజాజ్యోతి) :** మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిప్యూటీ రోడ్డు రవాణా కమిషనర్ సురేష్ రెడ్డి పిలుపునిచ్చారు. డ్రగ్స్ వినియోగం, అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణాను అడ్డుకునేందుకు సంబంధిత అధికారులకు సమాచారం అందిస్తానని, డ్రగ్స్ బారిన ఎవరూ పడకుండా జాగ్రత్త తీసుకుంటానని హాజరైన వారు ప్రతిజ్ఞ చేశారు. టిఆర్టిఏ కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చిన ప్రజలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన డ్రగ్స్ నిర్మూలన సంకల్పంలో భాగస్వాములమవుతున్నామంటూ ప్రతిజ్ఞ పఠనం జరిగింది. ఈ కార్యక్రమంలో డిటిఓ వేణుగోపాల్ రెడ్డి, ఎంవిఐ కిషోర్ బాబు, సెక్షన్ ఆఫీసర్లు ఎస్.శ్రీనివాస్, నవీన్, రుక్మిణి,శ్రీనివాస్ లు హెడ్ కానిస్టేబుల్ సిహెచ్.శ్రీనివాస్, కానిస్టేబుల్ రామకృష్ణ, నర్మదా, డిబియే లు సుధీర్,దినేష్,కమల్ లు హోంగార్డ్స్ ప్రభాకర్, శ్రీధర్, కుమార్, శ్రీనివాస్, నరేందర్, శ్రీనాథ్ లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి




**భీమదేవరపల్లి ,ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** ముందు నీ కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి. బుధవారం మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన గుడికందుల రాజకొంరయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి గుడికందుల రాజకొంరయ్యకి శ్రద్దాంజలి ఘటించి వారి కుటుంబానికి తన ప్రఘడా సానుబూతిని తెలుపుతూ వారి కుటుంబాన్ని ఓదార్చి మృతి కి గల కారణాలను తెలుసుకున్నారు .అలాగే గుడికందుల రాజకొంరయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబాలకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఆయన వెంట ములుకనూరు గ్రామానికి చెందిన మంగ రాంచంద్రం, గుడికందుల శంకరయ్య, గణవేన శ్రీనివాస్, చిట్కూరి రాంచంద్రం, దొంగల వెంకట్రాజం, దొంతరవేన ప్రభాకర్, కూన శ్రీధర్, బొట్టు మొగిళి, మాడుగుల చింటూ, కొడకండ్ల ప్రవీణ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## లక్కాకులమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరించి కమిటీ



**భీమదేవరపల్లి ఆగస్టు 13 (ప్రజాజ్యోతి) :** ఈనెల 20,21,22:తేదీలలో లక్కాకులమ్మ బ్రహ్మోత్సవాలు నిర్వహించబ బడతాయని జాతర వ్యవస్థాపక అధ్యక్షులు కుక్కమూడి ప్రభుదాస్ తెలిపారు. బుధవారం మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలోని కోదండరామ ఆలయంవద్ద జాతర పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు కుక్కముడీ ప్రభుదాస్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం శ్రావణమాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిత్య పూజలతో మూడు రోజులు ఘనంగా నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారి దీవెనలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు మండలరవి, ఆలయ కార్యవర్గ సభ్యులు రా పెల్లి రాజా వీరాచారి, రాచర్ల శివ కుమార్, సట్ల శ్రీనివాస్, గడల రాజయ్య నీలకొండ వీర స్వామి, చల్లూరి రవీందర్, గుర్రం కొమురయ్య, మంద శ్రీధర్, కోమటిపల్లి ప్రభాకర్ మంత్రి కుమారస్వామి, సంఘ సుధాకర్, సుధాకర్, బ్రాహ్మణ పెల్లి ప్రభాకర్, ఆకుల రంగయ్య, గుర్రం కొమరయ్య, రాజయ్య, కనకయ్య, వీరస్వామి, మధుకర్, రవీంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.




## కిట్స్ వరంగల్‌లో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన ప్రచారం



**హసన్ పర్తి, ఆగస్టు-13(ప్రజాజ్యోతి) :** యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా మంచి మార్గంలో పయనించాల్సిన అవసరం ఉందని హనుమకొండ అదనపు పోలీస్ కమిషనరేట్ పరిధి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. నర్సింహారావు పిలుపునిచ్చారు. కిట్స్ వరంగల్ ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు, వరంగల్ పోలీస్ కమిషనరేట్, కిట్స్ ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం రెండు విడతలుగా నిర్వహించారు. సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్, సివిల్ సెమినార్ హాల్ వేదికలపై జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల హానికారక ప్రభావాలపై నర్సింహారావు వివరణ ఇచ్చారు. యువత జీవితంలో క్రమశిక్షణ, శారీరక శ్రేయస్సు, సమాజ పట్ల బాధ్యత అత్యంత ముఖ్యమని గుర్తు చేశారు.

కిట్స్‌ను మాదకద్రవ్య రహిత ప్రాంగణంగా కొనసాగిస్తున్న నిర్వాహకులను ఆయన ప్రశంసించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులు మాదకద్రవ్యాల వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు సృజనాత్మకతను, సానుకూల దృక్పథాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరించారు. మంచి వ్యక్తిత్వంతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో కేయూ పోలీస్ స్టేషన్ అధికారి ఎస్. రవికుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, పరిపాలనాధికారి ప్రొఫెసర్ పి. రమేశ్‌రెడ్డి, యాంటీ డ్రగ్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ కె. శ్రీధర్, సభ్యులు డాక్టర్ పి. నాగార్జునరెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ సి. హెచ్. సతీష్ చంద్ర, డాక్టర్ డి.ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు. రెండు విడతలుగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి 360 మంది విద్యార్థులు హాజరయ్యారు.



## పరకాల, సిద్దాపూర్ హాస్పిటల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు
## వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి

- క్షేత్రస్థాయిలో క్యాంపులను నిర్వహించాలి - రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ డా.వాసం వెంకటేశ్వర్ రెడ్డి





**హన్మకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 13, (ప్రజా జ్యోతి) :** వైద్యులు అందుబాటులో ఉండాలని రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తెలంగాణా ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ, పర్యవేక్షణ ప్రత్యేక అధికారిగా నియమాకం అయిన (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి పరకాల ఏరియా ఆసుపత్రిని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిద్దాపూర్ ,వంగ పహాడ్ గ్రామాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్యతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి, పరకాల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఏరియా ఆసుపత్రిలో జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకున్న చర్యలను గురించి, పి. హెచ్.సిలో అందుతున్న వైద్యాన్ని, వివిధ విభాగల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండటమే కాకుండా ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ,నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చుని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త, చెదారం లాంటిది ఉన్నైట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా శానిటేషన్ చేయాలని, డ్రై డే పాటించాలని అధికారులకు సూచించారు. డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టెందుకు క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో స్పెషల్ ఆఫీసర్స్ తో పర్యవేక్షణచేపిస్తున్నారని, మున్సిపల్, పంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూ లు చేయడమే కాకుండా నిరంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండ క్షేత్ర స్థాయి సందర్శనలు చేసేలా తగు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని, ఆకస్మిక తనిఖీలు జరుగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ నాగార్జున, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. గౌతమ్ చౌహాన్, అడిషనల్ డిఎంహెచ్ ఓ, జిల్లా మలేరియా అధికారి డా.టి.మదన్మోహన్ రావు, డా.శ్రీపాల్ వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన
# మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి




**రాయపర్తి ఆగస్టు 13 ప్రజాజ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం, జింకురం తండాకు చెందిన గుగులోత్ సాయిరాం గుగులోత్ అనిల్,మాలోతు కిషన్ ,వివిధ ఆనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసు కుంటుండగా వారి నీ పరామర్శించీ,కుటుంబ సభ్యులను అడిగి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని, ఆర్థిక సహాయం అందించి,త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించినరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదు లకంటి రవీందర్ రెడ్డి, తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడుజాటోత్ హమ్యానాయక్, వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి దేవస్థానం చైర్మన్ కృష్ణమాచార్యులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ శ్రీనివాస్, మండల పార్టీ నాయకులు ఎండీ నయీమ్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గుగులోతు శ్రీను, గ్రామ పార్టీ నాయకులు నిమ్మా పోతన్, సోమ్లా, బొజ్జ, హార్య, యూత్ నాయకులు ప్రశాంత్ యాకోబ్ సంతోష్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుమల ఎల్లమ్మ దశదిన కర్మలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు - ఆర్థిక సహాయం అందజేత

మండల పార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డి




**రాయపర్తి ఆగస్టు 13 ప్రజా జ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం, కేశవపురం గ్రామానికి చెందిన చిలుముల ఎల్లమ్మ దశదినకర్మ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహా యం అందించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి. పాలకుర్తి దేవస్థానం చైర్మన్ కృష్ణమాచా ర్యులు మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ శ్రీనివాస్ గ్రామ నాయకులు అధ్యక్షులు గుజే సుధాకర్ ఉపాధ్యక్షులు చిలు ముల్ల రాజు,యూత్ అధ్యక్షులు చిలుముల్ల రాజశేఖర్, కోసన సోమిరెడ్డి, గర్వందుల భాస్కర్, భూక్య రవి, తుళ్ల యాదగిరి, తుళ్ల బిక్షపతి, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**రాయపర్తి ఆగస్టు 13 ప్రజాజ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం కోలన్ పల్లి గ్రామానికి చెందిన మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపర్తి మండలం, కోలాన్ పల్లి గ్రామానికి చెందిన కొమ్ము కొము రయ్య, గాజుల విజయ,గుడిమాడి రాజుల రాకేష్ ఆనారోగ్యంతో గత కొద్ది రోజుల క్రితం మరణిం చగా వారి కుటుంబ సభ్యులనూ పరామర్శించీ, ఆర్థిక సహాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అనంతరం ఇదే గ్రామానికి చెందిన మునిగాల బిక్షపతి,గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా,వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి దేవస్థానం చైర్మన్ కృష్ణమాచార్యులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ శ్రీనివాస్ మండల పార్టీ నాయకులు ఎండీ నయీమ్ గ్రామ నాయకులు కాడబోయిన వెంకన్న, గజ్జి శీను నాగల భాస్కర్ నాగాల శీను, గాజుల అశోక్, గాజుల చంద్రు, గజ్జి చిన్నారెడ్డి, అన్న గజ్జి పెద్ద వెంకన్న, పులిచెర్ల సతీష్ గజ్జి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర సమరయోధురాలు మోకిడి మల్లమ్మ కన్నుమూత



**భీమదేవరపల్లి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి) :** స్వాతంత్ర్య సమరయోధుడు ముత్తారం గ్రామానికి చెందిన మోకిడి రాజేశ్వరరావు సతీమణి మోకిడి మల్లమ్మ బుధవారం వారి స్వగృహంలో స్వర్గస్తులయ్యారు. ఆమె వయస్సు సుమారు 95 సం.లు. దేశ స్వాతంత్ర్య సమరంలో, ముఖ్యంగా తెలంగాణ సాయుధ పోరాట సమయంలో ప్రజలకు చైతన్యం కల్పించడంలో రాజేశ్వర రావు, మల్లమ్మ కీలక పాత్ర పోషించారు. పోరాట దశలో ఇద్దరూ కలిసి పల్లె పల్లె తిరిగి రైతులకు, కూలీలకు చైతన్యం కల్పించారు. ఆ కాలంలో ఎదురైన అణచివేతలతో పాటు, బ్రిటిష్ పాలనలోని అన్యాయాలపై గళమెత్తారు. మల్లమ్మ మరణవార్త తెలుసుకున్న ప్రాంతీయ ప్రజలు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్వాతంత్ర్య సమర స్ఫూర్తిని గౌరవించే కార్యకర్తలు పెద్ద ఎత్తున విచారం వ్యక్తం చేస్తున్నారు. గురువారం అంత్యక్రియలు వారి స్వగృహం ముత్తారంలో నిర్వహించనున్నారనీ గ్రామస్తులు తెలిపారు.

## ఎర్రగుట్టగుట్టలో అమిగోస్ క్రికెట్ & కేఫ్ ప్రారంభం



**హసన్ పర్తి, ఆగస్టు-13(ప్రజాజ్యోతి):** ఎర్రగట్టు గుట్ట ఎమ్మెస్ఆర్ గార్డెన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన అమిగోస్ క్రికెట్ & కేఫ్‌ను బీఆర్ఎస్ పార్టీ 66వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు ఇమ్మడి రాజేందర్, యువజన అధ్యక్షుడు వల్లల శ్రీకాంత్ గౌడ్, కేదాసి రాకేష్, వేల్పుల సాయి కుమార్ యాదవ్, సంబరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఉద్వాసన పూజలు



**హసన్‌పర్తి, ఆగస్టు 13(ప్రజాజ్యోతి) :** గ్రామ దేవత కట్ట మైసమ్మ తల్లి గుడి పునర్నిర్మాణ పనుల కోసం ఈరోజు ఉద్వాసన పూజలు ఘనంగా నిర్వహించారు. పంబాల రమేష్ ఆధ్వర్యంలో పాత గుడిని తొలగించి, కొత్త గోపురంతో ఆలయాన్ని నిర్మించి అమ్మవారిని ప్రతిష్టించేందుకు గ్రామ పెద్దల సమక్షంలో పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, హసన్‌పర్తి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిట్టల కుమార్ స్వామి, ప్రధాన కార్యదర్శి జన్ను కిషన్, కన్వీనర్ పెద్దమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు. పూజల్లో అన్ని కులాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పిట్టల జితేందర్, పెద్దమ్మ శ్రీనివాస్ రాయల్, గోనెల ఉపేందర్, పెద్దమ్మ మహేందర్, సంగినేని వీరేశం, పిట్టల మునేష్, పెద్దమ్మ కొమురెల్లి, దాడి రాజు, జన్ను సురేష్, దూడల ప్రకాష్, పెద్దమ్మ నరసన్న, సంగినేని రాజు, పెద్దమ్మ కాంతి, పులి అలిల్, ఆరెపల్లి సారయ్య, సది తదితరులు హాజరయ్యారు.

## వి6 వెలుగు రిపోర్టర్ అక్బర్‌ను హాస్పిటల్‌లో పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఆగస్టు 13 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన వెలుగు వి6 రిపోర్టర్ ఎండీ అక్బర్ తీవ్రమైన టైఫాయిడ్ జ్వరంతో వర్ధన్నపేట గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సందర్బంగా,బుధవారం హాస్పిటల్ లో వారిని పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ. జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరమర్శించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, గారే నర్సయ్య, ఐత రామ్ చందర్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, పెరటి యాదవ రెడ్డి, కోలా సంపత్, పార్టీ ముఖ్య నాయకులు పోగులకొండ వేణు, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, ఐత జంపి, పిరని రాజు, గారే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలపై ప్రగతిశీల యువజన సంఘం సర్వే

భూదాన్ పోచంపల్లి, ఆగస్ట్ 13 (ప్రజాజ్యోతి)

మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి దవాఖానలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి పగడాల శివ మాట్లాడుతూ ప్రజలకు వైద్య సహాయం అందించాల్సిన ఆసుపత్రి తానే నిస్సహాయ స్థితిలోకి వెళ్తుందని, సమస్యల నిలయంగా మారి రోగులు, వైద్యులు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా



వర్షాకాలమొస్తే ఆసుపత్రి ప్రాంగణం అంతా నీరు నిలిచిపోతుందని, దీని వల్ల ఈగలు, దోమలు వచ్చి కొత్త రోగాలకు కారణమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్పిటల్ స్లాబు పెచ్చులు ఊడిపడుతున్నాయని, ప్రహరీ గోడ చుట్టూ నీరు నిలవడం వల్ల గోడ దెబ్బతిని కూలిపోయే స్థితికి వచ్చిందని, మరోవైపు నైట్ వాచ్ మెన్ లేకపోవడం వల్ల బయటి వ్యక్తులు హాస్పిటల్ ప్రాంగణంలోకి వచ్చి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అన్నారు. వెంటనే వర్షం నీరు నిలవకుండా సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, బిల్డింగుకు కావాల్సిన మరమ్మత్తులు చేయాలని, నైట్ వాచ్ మెన్ ని ఏర్పాటు చేయాలని,అన్ని రకాల మందులు, టెస్టులు అందుబాటులో ఉంచాలన్నారు. లేని పక్షంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీవాణి, యువజన సంఘం నాయకులు పోతగల నరసింహ, పగడాల సతీష్, కొండమడుగు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్ బృందాలతో మహిళలకు రక్షణ

కోదాడ టౌన్, ఆగస్టు 13( ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ, ఐపిఎస్ ఆదేశాల మేరకు, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అధ్వర్యంలో షి టీమ్ సిబ్బంది పట్టణంలో గల కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

కార్యక్రమాన్ని ఉద్దేశించి కోదాడ షి టీమ్ హెడ్ కానిస్టేబుల్ కవిత




మాట్లాడుతూ విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా ప్రస్తుతం సమాజంలో ఉన్న పరిస్థితుల గురించి, బెట్టింగ్ యాప్ లు, ఆన్లైన్ గేమింగ్ యాప్ ల మాయలో పడి తమ భవిష్యత్తు ను పాడు చేసుకోవద్దని సూచించడం జరిగింది. లోన్ యాప్ ల ఉచ్చు లో పడి తమ ప్రాణాలు తీసుకోవద్దని కోరినారు. మేసేజ్ ల రూపంలో గాని, అసభ్యకరమైన పదజాలంతో దూషించడం గానీ, ఫోన్ లు చేసి గాని, మహిళల ఆత్మ గౌరవానికి ఇబ్బంది కలిగించే ఎటువంటి చర్యలకు పాల్పడిన కఠినంగా శిక్షించబడతారని హెచ్చరించడం జరిగింది. షి టీమ్ గురించి, సైబర్ నేరాల గురించి, షి టీమ్ ను సంప్రదించడం ఎలా అనే విషయం గురించి, అత్యవసర సమయాల్లో చేయవలసిన 100 డయల్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. 'నిషా ముక్తి భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. యువత గంజాయి మత్తులో పడి, దానికి బానిస అయి తమ ప్రాణాలను సైతం కోల్పోతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హదాసా రాణి , వైస్ ప్రిన్సిపాల్ అప్పారావు , షి టీమ్ మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, కానిస్టేబుల్ నాగేంద్ర బాబు, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

నాంపల్లి, ఆగస్టు,13(ప్రజా జ్యోతి):

రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండలంలోని ముష్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను కలిసి వారితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం డీఎస్సీ నిర్వహించి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముఖ్యంగా పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యకనుగుణంగా మంచినీరు, మరుగుదొడ్లు, బెంచీలు ఏర్పాటు చేయాలని, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, మధ్యాహ్నం భోజనం సంబంధించి కేవలం 9 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని, 20 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దనంజి, నరేష్, మహేష్, కిరణ్, తదితరులు ఉన్నారు.



# ప్రిన్స్ మెటర్నటీ చిల్డ్రన్స్ ఆస్పత్రి డాక్టర్ వాట్సాప్ లో ట్రీట్మెంట్

**డాక్టర్ చెప్పడంతో నర్సులే డాక్టర్లుగా వ్యాహరించి ట్రీట్మెంట్ చేయడం తో బాబు మృతి**

**నవజాత శిశువు ఖరీదు లక్ష రూపాయలు**

**వచ్చి రాని వైద్యం తో బిడ్డలను చంపుతున్న డాక్టర్లు**

**కడుపులో బిడ్డలను చంపడం**

**లక్షల రూపాయలు ఇచ్చి సెటిల్మెంట్ చేయడం**

**ప్రిన్స్ మెటర్నటీ హాస్పిటల్ డాక్టర్లకు పరిపాటిగా మారింది**

**జిల్లా వ్యాప్తంగా ఎంత మంది చనిపోయిన**

**ఐ డోంట్ కేర్ అంటున్న యాదాద్రి జిల్లా వైద్య అధికారులు**

భువనగిరి,ఆగస్ట్ 13(ప్రజాజ్యోతి)

వైద్యులు సకాలంలో స్పందించక పోవడంతో శిశువు పురిటిలోనే,మృతి చెందిందంటూ మంగళవారం జిల్లాకేంద్రంలోని ఓ ప్రిన్స్ చిల్డ్రన్,మెటర్నటీ హాస్పిటల్ ఎదుట బాధిత కుటుంబ సభ్యులు,బంధువులు ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళ్తే.యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లికి చెందిన తేజస్విని కడుపు నొప్పితో భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ మెటర్నిటీ ఆసుపత్రికి వచ్చింది. మంగళవారం తేజస్విని ఆసుపత్రికి,రావడంతో వైద్యులు లేకపోవడంతో నర్సులే వైద్యులుగా,మారి వాట్సాప్ ద్వారా వైద్యుల సలహాలు,తీసుకుంటూ ఇంజెక్షన్ నిర్వహించగా ఇంజెక్షన్ వికటించి శిశువు మృతి చెందింది.కాగ తల్లి పరిస్థితి విషమంగా ఉండటంతో జిల్లా ప్రభుత్వ, ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.వైద్యుల నిర్లక్ష్యంతోనే శిశువు మృతి చెందిందంటూ కుటుంబ సభ్యులు,బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. గర్భిణి ఇబ్బందులు పడుతుం దని తెలిసి ప్రైవేట్ హాస్పిటల్ వైద్యులు పట్టించుకోలేదని.. వైద్యులపై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంసామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడంతో,ఆందోళన తీవ్రత రం కావడంతో స్థానిక భువనగిరి పట్టణ ఎస్ఐ అక్కడకు చేరుకొని బాధితులకు,నచ్చజెప్పినా విరమించకపోవడంతో ఓ ల్యాబ్ నిర్వాహకుడు అధికారులతో మాట్లాడుతూ మృతి చెందిన శిశువు ప్రాణానికి లక్ష రూపాయలు వెల కట్టారు.కాగ ఇప్పటికే ఇలాంటి సంఘటనలు ఇలాంటి ఆసుపత్రిలో తరుచు జరుగుతున్న వైద్య ఆరోగ్యశాఖ,అధికారులు మాత్రం తలొగ్గు తు చూసి చూడనట్టు గా




పట్టించుకోకుండా ప్రైవేట్ ఆసుపత్రి నిర్వాహకులు ఇచ్చే ముడుపులకు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

# ఉప్పొంగిన వాగు...!

### రామన్నపేట -లావుడితండా మధ్య నిలిచిన రాకపోకలు

మిర్యాలగూడ రూరల్,13,(ప్రజాజ్యోతి):

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో జనజీవనం



అస్తవ్యస్తమవుతుంది. వాగులు వంకలు నిండి వరద ప్రవాహం రోడ్లపై ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు వివిధ పనుల నిమిత్తం వెళ్లే రైతులు,రైతు కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. బుధవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షంతో ప్రధానంగా తుంగపహాడ్ మీదుగా ఆడవిదేవులపల్లి వెళ్లే రహదారిపై లావుడితండ-రామన్నపేట ల మధ్య ఉన్న లోలెవెల్ వంతెన పై నుంచి భారీగా వరద ఉధృతి కొనసాగింది.దాంతో రాకపోకలకు పూర్తిస్థాయిలో నిలిచిపోయాయి.దీంతో వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధమైన ప్రజలు, ప్రయాణికులు రైతులు తమ పనులకు వెళ్ళలేక వెను తిరిగి వెళ్ళిపోయారు. భారీ వర్షాలకు కొన్ని జిల్లాల్లో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సెలవులు ప్రకటించగా నల్గొండ జిల్లాలో సెలవులు ప్రకటించకపోవడంతో పాఠశాలలకు వెళ్లేందుకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సైతం ఇబ్బందులు పడ్డారు.అడవిదేవులపల్లి

**రోడ్డుపై బ్రిడ్జిని నిర్మించాలి -మాలోతు దశరథ నాయక్:**

మిర్యాలగూడ నియోజకవర్గంలోని ఆడదేవులపల్లి రహదారిపై లావుడితండ-రామన్నపేట మధ్య ఉన్న లోలెవెల్



వంతెనపై బ్రిడ్జిని నిర్మించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్ కోరారు. కృష్ణా పుష్కరాల సందర్భంగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టగా ఆ సమయంలో పై వంతెన నిర్మించాల్సి ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేయడంతో ఇప్పటికీ ప్రజలు వర్షాలు వరదల సమయంలో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నా రు. అధికారులు తక్షణం స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజలకు ఏర్పడే అసౌకర్యాన్ని నివారించాలని కోరారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం

కోదాడ టౌన్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):

కోదాడ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం కోదాడ పట్టణంలో శ్రీవిద్య జూనియర్ కళాశాల వద్ద విద్యార్థుల తో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జండాను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు చేపూరి కొండలు ఏఐఎస్ఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి తమ్మనబోయిన నరేష్ మాట్లాడుతూ,భారతదేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన పోరాటాలలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమని స్వతంత్ర ఉద్యమంలో విద్యార్థులను, యువతను భాగస్వామ్యం చేసి స్వరాజ్యం సాధనకై పోరాటం నిర్వహించిందని ఆ క్రమంలో భారతదేశానికి స్వతంత్రం సిద్ధించడంలో కీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు. స్వతంత్ర అనంతరం శాస్త్రీయ విద్యా విధానం అదేవిధంగా ప్రభుత్వ విద్యాకు అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వ విద్య పరిరక్షణకై అనేక పోరాటాల నిర్వహించిందని వారు అన్నారు.

స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంలో కేంద్రలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ విద్యా రంగం పైన వాళ్లకు చిత్తశుద్ధి లేదని అన్నారు. నూతన విద్యా




విధానం అంటూ విద్యను కార్పొరేటీ కరణ, శాస్త్రీయ విలువలు లేకుండా హేతుబద్ధతలేని మూఢనమ్మకాలను పెంచి పోషించే విలువలను తరగతి పాఠ్యపుస్తకాలలో చెప్పించి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న వీరుల, పోరాటాలను తొలగిస్తుందని అన్నారు. అదేవిధంగా కొఠారి కమిషన్ సూచించినట్టు కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి 10 శాతం నిధులు ఇప్పటివరకు కేటాయించలేదని అన్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వాలు అమలు చేసిన నేషనల్ ఫెలోషిప్ప రద్దుచేసి ప్రైవేటు యూనివర్సిటీలకు ద్వారాలు తెరుస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రి నియమించకుండా బడ్జెట్లో కేవలం 7.3 శాతం నిధుల కేటాయించిందని పార్టీ మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు కానీ దానికి భిన్నంగా బడ్జెట్లో కేవలం 7.3 శాతం నిధులు కేటాయించి రెండు సంవత్సరాలు కావస్తున్న విద్యాశాఖ మంత్రిని నియమించకుండా, సుమారుగా 8000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ నిధులు ప్రజల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని దీనికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాత్విక్ నిరంజన్ విజయ్ నందు భారతి శైలజ విజయ వసంత మౌనిక ప్రత్యూష నజీమ జానకి అనిరుద్ శివ లక్ష్మణ్ శ్రీధర్ రఘు చందు తదితరులు పాల్గొన్నారు.

# అరాకోరా చికెన్.. అసంపూర్తి రికార్డులు..!

### ఆగ్రహించిన మండల స్పెషల్ ఆఫీసర్ పత్యా నాయక్

### దామరచర్ల కస్తూర్బా లో ఆకస్మిక తనిఖీలు

దామరచర్ల, ఆగస్టు 13,(ప్రజాజ్యోతి):

అంతమంది విద్యార్థులు ఉండగా...ఇంత



తక్కువ చికెన్ వండితే ఎలా సరిపోతుంది... స్టాక్ రిజిస్టర్ లో అసంపూర్తిగా వివరాలు ఉన్నాయి... విధి నిర్వహణ అజాగ్రత్తగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించారు దామరచర్ల స్పెషల్ అధికారి, జిల్లా సహకార అధికారి పత్యానాయక్. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మండల విద్యాధికారి ఏం.బాలాజీ నాయక్ తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న సమయమని పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అనంతరం మధ్యాహ్న భోజనమును పరిశీలించిన ఆయన మెనూ సక్రమంగా అమలు చేయకపోవడంపై ముఖ్యంగా విద్యార్థుల సంఖ్యకు సరిపడా చికెన్ లేకపోవడంపై ఆగ్రహించారు. మీ ఇంట్లో పిల్లలకు ఇలాగే వండి పెడతారా అంటూ సిబ్బందిని, కస్తూర్బా ఇంచార్జ్ స్పెషల్ ఆఫీసర్ సైదమ్మను నిలదీశారు. స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించిన ఆయన



వారం రోజులుగా వివరాలు అసంపూర్తిగా నమోదు చేయడం పట్ల అకౌంటెంట్ ను మందలించారు. మెనూ సక్రమంగా అమలు చేయకపోయినా, విధి నిర్వహణలో అజాగ్రత్తగా ఉన్నా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. రోగుల వద్దకు వెళ్లి వైద్య సేవలు అందడంపై అడిగి తెలుసుకున్నారు. అధిక వర్షాల వలన డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున, చికిత్స కోసం ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని డాక్టర్లకు సూచించారు. వారి వెంట డాక్టర్ కిరణ్, పీహెచ్సీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యూజ్ లెస్ ఫెలో.. వివరాలు చెప్పా ఏం పీకుతావ్...!

### హుంకరించిన గ్రామ కార్యదర్శి దురుసు ప్రవర్తనపై సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు

మిర్యాలగూడ, ఆగస్టు 13,(ప్రజాజ్యోతి):

బోనాల పండగ పై ప్రశ్నించినందుకు గ్రామ కార్యదర్శి ఇష్టారీతిలో దుర్భాషలాడాడంటూ బుధవారం వేములపల్లి మండల కేంద్రానికి చెందిన తాజా మాజీ వార్డ్ సభ్యుడు పుట్టల సందీప్ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ పేరుతో గ్రామ కార్యదర్శి జి.లక్ష్మణ్ ఊర్లో చందాలు వసూలు చేశాడని, ఈ విషయంలో తాను కార్యదర్శి కి ఫోన్ చేసి వసూలైన డబ్బుల వివరాలు, దాతల పేర్లు గ్రూపులో పెట్టాలంటూ కోరగా, తనను ఇష్టం వచ్చినట్టు నానా దుర్భాషలాడాడని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి సంబంధించి ఏ సమస్యపై ప్రశ్నించినా ప్రజలతో కూడా ఇలాగే దురుసుగా ప్రవర్తిస్తూ, దుర్భాషలాడుతున్నాడు అంటూ ఆరోపించారు. అతను మాట్లాడిన



ఆడియో రికార్డును సబ్ కలెక్టర్ కు అందజేసినట్లు తెలిపాడు.బాధ్యతాయుతమైన అధికారిగా ఉంటూ ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్న అతనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు పై స్పందించిన సబ్ కలెక్టర్ ఈ అంశంపై విచారణ చేపట్టాల్సిందిగా డిఎల్పిఓ ని ఆదేశించినట్లు సమాచారం.

# అడ్వకేట్లకు హెల్త్ కార్డులు అందజేత



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 13.(ప్రజాజ్యోతి) అడ్వకేట్స్ వృత్తిలో కొనసాగుతున్న వారికి హెల్త్ కార్డులు అందజేత కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నంద రమేష్ చేతుల మీదుగా జిల్లా కోర్టులో పనిచేస్తున్న అడ్వకేట్స్ జి పి శ్యాంగోపాల్ రావ్, లతారెడ్డి, స్టీవెన్ రాజ్ లకు బుధవారం రోజున హెల్త్ కార్డులను అందజేయడం జరిగింది. హెల్త్ కార్డుల ద్వారా ప్రతి ఒక్కరికి ప్రమాదవశాత్తు అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడతాయని బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నందా రమేష్ అన్నారు. హెల్త్ కార్డులు తీసుకోని వారు ఎవరైనా ఉంటే వెంటనే మమ్మల్ని సంప్రదించి హెల్త్ కార్డులు తీసుకోవాలని కోరారు. హెల్త్ కార్డులు మన కుటుంబానికి మనకి అత్యవసర సమయంలో ప్రమాదవశాత్తు జరిగినప్పుడు హెల్త్ కార్డులు ఎంతో ఉపయోగపడతాయని సూచించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ



బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి ఆగస్టు 13 బీబీపేట మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న మాదక ద్రవ్యాల సంస్కృతిని నిర్మూలన కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ అదేశాలనుసారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ప్రతిజ్ఞ చేసారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, వాటి కార్యకలాపాల గురించి సమాచారాన్ని తెలియజేసి ప్రభుత్వానికి సహకరిస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అఖిల్, నరేష్, వెంకటస్వామి, సత్యనారాయణ, రాము, లక్ష్మణ రావు, విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 13.(ప్రజాజ్యోతి) మహిళలు, పిల్లలు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్య దుర్వినియోగం" యొక్క దుష్ప్రభావాలగురించి, సామూహిక అవగాహన కల్పించే లక్ష్యంతో, సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ దేశవ్యాప్తంగా నషాముక్త్ భారత్ అభియాన్ ఎన్ఎంబిఏను అమలు చేస్తుంది. ప్రధానంగా ఈ ప్రచారం యొక్క ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు మరియు ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆగస్టు 13వ తేదీనితో 5 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా బుధవారం ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ డిగ్రీ కాలేజీ కామారెడ్డి లో సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా తమ భవిష్యత్ లో సక్రమమైన దారిలో నిర్మించుకోవాలని సూచించారు. అదే విధంగా చాలా మంది యువకులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అని మన తెలంగాణ ప్రభుత్వం మాదక ద్రవ్యాలను వినియోగం కట్టడి చేయడం కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. అదే విధంగా జిల్లాలో మాదక ద్రవ్యాలను వినియోగం తగ్గించడానికి జిల్లా సంక్షేమ శాఖ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హనుమంత రావు, డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





సదాశివనగర్ ఆగస్టు 13 (ప్రజాజ్యోతి) భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు స్వీయ రక్షణ పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలకు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించారు. రానున్న మూడు, నాలుగు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో మరింత అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వర్షం కురుస్తున్న సమయంలో పాడైన భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఉండరాదన్నారు. వారు సురక్షిత ప్రదేశాలకు వెళ్లవలసిందిగా విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ మైకు ద్వారా మైకు ద్వారా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రచారం చేయాలని సూచించారు. అదేవిధంగా ఈతకు, చేపల వేటకు వెళ్లరాదని, కాలువలు రోడ్లపై నీళ్లు పారుతుంటే వెళ్లకూడదని, కరెంటు స్తంభాలను ముట్టుకోరాదని కోరారు. వేడి చేసిన నీటిని మాత్రమే అందరూ తాగాలని అన్నారు. అత్యవసర సమయంలో తప్ప బయటకు వెళ్లరాదని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్, తాసిల్దార్ సత్యనారాయణ ఎంపీడీవో సంతోష్ కుమార్ ఎస్సై పుష్పరాజ్, ఎంపీ ఓ సురేందర్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



కమ్మర్ పల్లి ఆగస్టు 13, ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్ జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం గంజాయి దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కమ్మర్పల్లి ఎస్సై అనిల్ రెడ్డి మాట్లాడుతూ,విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం, వ్యక్తి ఆరోగ్యం, కుటుంబ జీవితం, సమాజంపై తీవ్ర ప్రతి కూల ప్రభావాలు చూపుతుందని మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక,మానసిక, సామాజిక నష్టాలను వివరించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు వ్యక్తి భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరించి వాటి నుంచి దూరంగా ఉండి చదువులో ముందుకు సాగాలని సూచించారు. సమాజ అభివృద్ధికి యువత శ్రమించాలని,చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, ప్రధానోపాధ్యాయులు. కనక గంగాధర్. ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను సంరక్షించాలి





మాచారెడ్డి ఆగస్టు 13.(ప్రజాజ్యోతి) మాచారెడ్డి మండల అటవీశాఖ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన వన మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అటవీ శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది.

# దొంగ్లి మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



మద్నూర్ ఆగస్టు 13 ప్రజా జ్యోతి దొంగ్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని బుధవారం మండల రిపోర్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డి. మారోతి, ఉపాధ్యక్షుడిగా బషీర్, జనరల్ సెక్రటరీగా మనోహర్, సెక్రటరీగా బస్వరాజ్, ట్రెజరర్గా లక్ష్మణ్, అడ్వైజర్గా కిరణ్ ఎన్నికయ్యారు. నామేవార్ చంద్రకాంత్, జె. మాధవ్, డి. రాజులు సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని పలువురు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లని పరిశీలించిన ఎంపీడీవో

భిక్కనూరు ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లని బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ పరిశీలించారు.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఇళ్ల నుండి సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని, వర్షాల వల్ల చెరువు నిండితే ఇళ్లలోకి నీరు వచ్చే ప్రమాదం ఉందని, కొన్ని ఇల్లు శిథిలావస్థలో ఉండడం వల్ల ప్రజలు గ్రామపంచాయతీ లేదా పాఠశాల లో ఉండాలని సూచించారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యామ్ పాల్గొన్నారు.


# ప్రతిఒక్కరు ఒక మొక్కను సంరక్షించాలి



భిక్కనూరు ఆగస్టు 13 (ప్రజాజ్యోతి) భిక్కనూరు మండల కేంద్రంలోని జంగంపల్లిలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో దోమకొండ ఎక్సైజ్ శాఖ మధుసూదన్ రావు పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై దీపిక ,గ్రామ సచివాలయ కార్యదర్శి బాబు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్ పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్య వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

భిక్కనూరు ఆగస్టు 13( ప్రజాజ్యోతి) మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా ఆరోగ్య వైద్యాధికారి ప్రభు కిరణ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాలను, సిబ్బంది హాజరును పరిశీలించారు. సిబ్బంది అందరూ ఈ మూడు రోజులు అధిక వర్షపాతం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ వది రోజుల్లో డెలివరికి ఉన్న గర్భిణీ స్త్రీలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు వారి ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు తెలుసు కోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి యమీమా, ఆరోగ్య విస్తరణాధి కారి వెంకటరమణ మరియు సుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# హసకొత్తూరులో ఇందిరమ్మ ఇండ్ల ముగ్గులు



కమ్మర్పల్లి ఆగస్టు 13,ప్రజా జ్యోతి. కమ్మర్పల్లి మండలం హసకొత్తూరు గ్రామంలో మార్నింగ్ మేళా లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల ఐదుగురు లబ్ధిదారులకు బుధవారం ముగ్గులు పోశారు. ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్ హాజరై, లబ్ధిదారులకు లెటర్లను అందజేశారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని,గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు.ఎంపీడీవో రాజ శ్రీనివాస్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఐకేపీ సీసీ నవీన్, గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్ గౌడ్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు



మోర్తాడ్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) మోర్తాడ్ మండల కేంద్రంలోని కస్తూరా పాఠశాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు మాదక ద్రవ్యాల నిరోధక పై జరుగుతున్న పోరాటంలో క్రియ శీలక భాగస్వాములు అవుతామని డ్రగ్స్ రైతు జీవనశైలిని అనుసరిస్తూ ప్రతి ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండటానికి కృషి చేస్తామని బుధవారం ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ అమ్మకం కొనుగోలుపై అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధించిన అధికారులకు తెలియజేస్తామని డ్రగ్స్ రైతు సమాజమే లక్ష్యంగా సాగుతామని తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతామని విద్యార్థి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాల ఉపాధ్యాయులుఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ గ్రామలలో ఇందిరమ్మ ఇండ్ల ముగ్గులు



కమ్మర్పల్లి ఆగస్టు 13,ప్రజా జ్యోతి కమ్మర్పల్లి మండలం లోని వివిధ గ్రామలలో ఇందిరమ్మ ఇల్లు మంజూరై పనులు ప్రారంభించని లబ్ధిదారులను గుర్తించి వారికి ఐకేపీ ద్వారా ముందస్తుగా ఆర్థిక సహాయం అందించి బుధవారం రోజున జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారం సామూహిక ముగ్గు అనే కార్యక్రమం కింది ఇందిరమ్మ లబ్ధిదారుల యొక్క ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల స్పెషల్ ఆఫీసర్ ప్రసాద్, ఎంపీడీఓ శ్రీనివాస్,ఐకేపీ ఏపీఎం కిరణ్ కుమార్,గ్రామపంచాయతీ సెక్రటరీలు, సీసీలు రవి, శ్రీనివాస్, నవీన్, భాగ్య పీర్యా అలేఖ్య అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ మహిళ సంఘం పాలక వర్గ సభ్యులు, వివోఏలు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపిన ఇందల్వాయి గ్రామ విడిసి సభ్యులు

– ఇందల్వాయి రామాలయానికి 25 లక్షల ప్రొసీడింగ్ ఇచ్చిన ఎమ్మెల్యే భూపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ అభివృద్ధి కమిటీ



ఇందల్వాయి: మండల ప్రజా జ్యోతి న్యూస్ ఇందల్వాయి మండల కేంద్రము లోని ఇందల్వాయి గ్రామంలో గల అతి ప్రాచీనమైన లక్ష్మణ రహిత శ్రీ సీతా రామ చంద్ర స్వామి దేవాలయం ఇందల్ వాయి దేవాలయ అభివృద్ధిలో భాగంగా రూరల్ నియోజక వర్గ శాసన సభ్యులు మాన్యులు భూపతిరెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకొని ఆలయం లో నూతనంగా నిర్మించ తలపెట్టిన రాజగోపుర నిర్మాణానికి సుమారుగా 25 లక్షల రూపాయల ప్రొసీడింగ్ సాంక్షన్ చేయించినందుకు వారిని ఇందల్వాయి గ్రామ అభివృద్ధి కమిటీ వివిధ కులసంఘాలు, నాయకులు, గ్రామంలోని విద్యావంతులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు శ్రీ భూపతిరెడ్డి గారిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపరు ఇందల్వాయి గ్రామానికి ఆలయ అభివృద్ధికి మున్ముందు నిధులు సమకూర్చి అభివృద్ధిలో ఉంచాలని ఇందల్వాయి గ్రామ విడిసి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎమ్మెల్యే గారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో: ఇందల్వాయి గ్రామ విడిసి సభ్యులు, ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఇందల్వాయి సహకార సంఘ చైర్మన్, సిహెచ్ గోవర్ధన్నాత్ వైస్ ఎంపీపీ, మాజీ సర్పంచ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మెట్టుల నవీన్ గౌడ్ మాజీ అధ్యక్షులు, జితేందర్ మాజీ ఆయకట్టు చైర్మన్, గట్టు కరాడికార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# జానకంపేట్ వారాంతపు సంతను సద్వినియోగం చేసుకోవాలి



ఎడపల్లి ఆగస్టు 13 (ప్రజాజ్యోతి) నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామంలో బుధవారం మార్కెట్ కమిటీ, గ్రామస్తుల సహకారంతో వారాంతపు సంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సందీప్ మాట్లాడుతూ గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు సౌకర్యంగా ఉండేందుకు గ్రామ యువకుల గ్రామ పెద్దల ఒక్క తాటిపైకి వచ్చి వారాంతపు సంతను ఏర్పాటు చేయడం చాలా సంతోషకర విషయం అని అన్నారు. ఈ వారాంతపు సంతను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అధ్యక్షులు నీలం కృష్ణ మాట్లాడుతూ ప్రతి బుధవారం ఈ వారాంతపు సంత నిర్వహించడం జరుగుతుందని ఈ సంతను గ్రామ ప్రజలతో పాటు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వినియోగించుకొని విజయవంతం చేయాలని కోరారు. సంత ప్రారంభం అనంతరం వివిధ గ్రామాల నుండి సంత కోసం వ్యాపార సముదాయాలు తీసుకొచ్చిన వ్యాపారస్తులకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జయవర్ధన్ గౌడ్ భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఎండి.తాహెర్,ప్రధాన కార్యదర్శి వెల్మల మురళి, కార్యదర్శి అర్బపల్లి క్రాంతి కుమార్,కోశాధికారి ప్రదీప్ గౌడ్,పెర్క రవికుమార్, పిట్ల రాము, కృష్ణ గౌడ్, సంతోష్ గౌడ్, గ్రామ పెద్దలు అగ్గు భూమయ్య, పిట్ల సాయిలు, గ్రామపంచాయతీ సిబ్బంది భూమయ్య, అంజయ్య, వాచర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపేట ఇంద్రమ్మ కాలనీని వార్డుగా ప్రకటించాలి

కమ్మర్పల్లి ఆగస్టు 13,ప్రజా జ్యోతి కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని గొల్లపేట ఇందిరమ్మ కాలని ని వచ్చే స్థానిక ఎన్నికల లోపు వార్డుగా ప్రకటించాలని కమ్మర్ పల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజా శ్రీనివాస్ కి కమ్మర్ పల్లి మండల బిజెపి అధ్యక్షులు బద్దం రమేష్ రెడ్డి, కమ్మర్ పల్లి గ్రామ శక్తి కేంద్ర ఇంచార్జ్ పోల్సమ్ నవీన్ లు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు బద్దం రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని గొల్లపేట ఇందిరమ్మ కాలనీలో దాదాపు 300 మంది ఓటర్లు ఉంటారని, ఆ కాలనిని ఒక వార్డ్ గా ప్రకటించాలి అని అన్నారు.2009లో ఈ కాలనీ ప్రారంభమైనది అప్పటినుండి ఇప్పటి వరకు స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో అక్కడ ఉండే ఓటర్స్ గ్రామంలోని వివిధ వార్డులకు ఓటు వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. వెంటనే మండల పరిషత్, జిల్లా పరిషత్, ఎన్నికల కమిషన్ వెంటనే చొరవ తీసుకొని ప్రత్యేక వార్డు చేసి కాలనీ ప్రజలకు న్యాయం చేసి వార్డు అభివృద్ధికి కృషి చేయాలని భారత జనత పార్టీ కమ్మర్పల్లి మండల శాఖ కోరుతుందని అన్నారు.



## మాదక ద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత



**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు 13:** రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు యువత అంతా మాదక ద్రవ్యాల వాడకం ఎక్కువగా చేస్తుందని, దానిద్వారా వారి భవిష్యత్తును వారే నాశనం చేసుకుంటున్నారన్నారు. మత్తు పదార్థాలు, సిగరెట్, గుట్కా, డ్రగ్స్ వాడకం వల్ల చాలామంది ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ఆరోగ్యంగా ఉండడానికి డ్రగ్స్ రహిత సమాజం ఉండాలని, విద్యార్థులు చిన్నప్పటి నుండి మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వాములు కావాలని, ఏ ఒక్కరు కూడా డ్రగ్స్ బారిన పడకుండా అమ్మకం కొనుగోలు లేకుండా చూడాలని, ఎవరైనా అక్రమ డ్రగ్స్అమ్మినట్లయితే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. విద్యార్థులు చైతన్య వంతులు అవుతూ దానిని నిర్మూలించడానికి మన వంతుగా అందరికీ దాని వల్ల కలిగే నష్టాలను ప్రతి ఒకరికి తెలియచేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కడ్పల్ గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి: ఎస్సై మహేష్





**సిర్గాపూర్ ఆగస్టు 13(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలో ఎస్సై మహేష్ సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్థులు సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడుతూ... గ్రామాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు, అనుమానితులు, ప్రమాదలను అరికట్టవచన్నారు. ఒక కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, దంగతునాలు జరుగకుండా, అనర్తలకు దారితియ్యకుండా ఉ పయోగ పడతాయాని అన్నారు. నేరాలు జరుగకుండా, ఒకవేళ జరిగితే నేరస్థులను పట్టుకోవడానికి సహాయపడ్తాయని అన్నారు. ఈ మధ్యకాలంలో చైన్ స్నాచింగ్ ఎక్కువ జరుగుతున్నందున నిందుతులను త్వరగా పట్టుకోవడానికి సహాయపడుతుందన్నారు. అలాగే సైబర్ నేరాలపై ప్రజలకు అవగహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ మోసగాళ్లు ఫోన్ చేసి మేము బ్యాంక్ నుండి మాట్లాడుతున్నాము మీకు ఓటీపీ వచ్చింది చెప్పాలని అంటారు ఒకవేళ ఓటీపీ చెప్పినట్లయితే మీ ఖాతా నుండి డబ్బులు పోయే అవకాశం ఉంది కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో ఓటీపీ చెప్పకూడదు. యువత పట్ల తల్లిదండ్రులు ఒక కన్నేసి ఉంచాలి. వారు మధ్యానికి, మాదకద్రవ్యలకి చెడు వ్యాసనాలకి బనిసై జీవితం నాశనం చేసుకుంటారు కాబట్టి తల్లిదండ్రులు పిల్లలు ఫోన్లను చెక్ చేస్తూ ఉండాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలంలోని సీసీ టీవీ పుటజెని ఎస్సై మహేష్ పరిశీలించారు.

## భగవద్గీత మార్గంలో నడవండి

– బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతులు – కృష్ణాష్టమి గోడపత్రిక ఆవిష్కరణ



**జహీరాబాద్,ఆగష్టు 13( ప్రజా జ్యోతి)** ఝురాసంగం "యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత్%ౌ% సమ్భవామి యుగే యుగే" ం భగవద్గీతలో భగవాన్ శ్రీకృష్ణుడు చేసిన ఈ వాక్యం ప్రతి యుగానికీ మార్గదర్శక మని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పిఠాధిపతులు అవధూత గిరి, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ లు పేర్కొన్నారు. బుధవారం ఝురాసంగం మండలం ఏడాకులపల్లి గ్రామంలో ఈనెల 16 న నిర్వహించనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు సంబంధించిన గోడపత్రికను భక్తులతో కలిసి ఆవిష్కరించారు. జన్మాష్టమి సందర్భంగా పల్లకి సేవ, విష్ణు సహస్రనామం, అభిషేకం, డోలారోహణం, కోలాటం, రంగోలి, రాత్రికి అంతర్రాష్ట్ర కళాకారులచే సంగీత దర్బార్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. పీఠాధిపతులు మాట్లాడుతూ "శ్రీకృష్ణ జన్మాష్టమి కేవలం ఉత్సవం మాత్రమే కాదని ఇది ధర్మం, సత్యం, న్యాయం, భక్తి ఈ నాలుగు సూత్రాలను మళ్లీ మన జీవితంలో స్థాపించుకునే పవిత్ర రోజు అన్నారు. భగవద్గీత బోధనలు మనం ఆచరించినప్పుడే నిజమైన కృష్ణారాధన జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను విజయవంతం చేయాలని భక్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, నందిని శ్రీగిరి మాత, అర్చకులు శ్రీపాద స్వామి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టం పై విద్యార్థులకు అవగాహన




**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు 13** వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో "నషా ముక్త భారత్" కార్యక్రమాన్ని బుధవారం పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో కుకునూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఇందులో భాగంగా వెల్దుర్తి ఎస్ఐ రాజు మాట్లాడతు కొంతమంది వ్యక్తులు యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూ బానిసలుగా మారుస్తు యువత భవిష్యత్తు నాశనం చేస్తున్నారన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ సూచించారు. చిన్న వయసులోనే అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి దూరంగా ఉంటారన్నారు. డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులతో మాట్లాడి మత్తు పదార్థాల వినియోగం వలన కలుగు నష్టాల పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, మద్యం, పొగాకు వంటి వ్యసనపదార్థాల నుండి దూరంగా ఉ ండే విధానాలు, వాటివల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలు గురించి వివరించారు. ప్రత్యేకంగా యువతలో వ్యసనాల పట్ల అవగాహన పెంపొందించడానికి, ఆరోగ్యకరమైన జీవన శైలి అలవాటు చేసుకోవలని, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులు చే నషా ముక్త భారత్ వ్యసన రహిత జీవనం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సీతారాం, ఉ పాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నాయిని యాదగిరి కుటుంబాన్ని పరామర్శించిన బండారు శ్రీకాంత్ రావు

**ప్రజా జ్యోతి వర్గల్ ఆగస్టు 13:** గజ్వేల్ మండలం మాజీ ఎంపీపీ టిపిసిసి కార్యదర్శి నాయినియాదగిరి ఆత్మ కమిటీ డైరెక్టర్ నాయినితిరుపతిల తల్లి నాయిని పెద్ద మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మృతురాలి కుటుంబ సభ్యులను బుధవారం ఉదయం పరామర్శించారు. పరామర్శించిన వారిలో వర్గల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూముకుంట విష్ణువర్ధన్ రెడ్డి, భూమ్రెడ్డి హనుమంత రెడ్డి, గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ నాయిని శ్రీనివాస్, నాయినిలింగం, అరికెలస్వామి,గౌరవ స్వామి, వట్టెం రాజిరెడ్డి, సందమైనఅశోక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# రైతు అన్నదాత ఆరోగ్య ప్రదాత

– రైతుకు చట్టాలపై అవగాహనా కల్పించడమే లక్ష్యం – వ్యవసాయానికి పది వేల ఏళ్ల చరిత్ర ఉంది – రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్





**కొల్చారం( ప్రజాజ్యోతి)** కాలానికి తగ్గట్టుగా పరిగెత్తుతేనే మారుతున్న మార్పుల కనుగుణంగా పంటలు సాగు సాఫీగా సాగుతుంద న్నారు. చట్టాలపై రైతులు అవగాహన కలిగి ఉండి పంటలు సేద్యం చేయాలని రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్ అన్నారు. సాగు న్యాయ యాత్రలో భాగంగా 5 వ వారం లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోని రైతువేదికలో 'రైతుకు చట్టాలను చుట్టం చేయడమే లక్ష్యం' అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం సాగు గత 30 సంవత్సరాల నుండి వ్యాపారంగా మారిందని దీంతో చట్టాలు తెలియక పోవడంతో రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. చట్టాలను అవగాహన చేసుకుంటే నాణ్యమైన విత్తనం రైతుల హక్కు అని, నాణ్యత లేని విత్తనాలతో నష్టం జరిగితే రైతులు పరిహారం పొందవచ్చునన్నారు. మన దేశంలో వ్యవసాయానికి 10వేల ఏళ్ల చరిత్ర ఉందన్నారు. దేశంలో 60 శాతానికి పైగా జనాభాకు వ్యవసాయమే జీవనాధారమన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక చట్టాలు అమలు చేస్తున్నాయని గుర్తు చేశారు. సాగు రంగంలో చట్టాల పాత్ర పెరుగుతూ వస్తున్నందున రైతులు చట్టాలను వినియోగించుకొని సేద్యం చేసినప్పుడే న్యాయం జరుగుతుందన్నారు. సహజంగా మానవుడు జబ్బు వస్తే పరీక్ష చేసుకున్నట్టు సాగు చేసే భూమిని సైతం మట్టి పరీక్ష జరిపించాలన్నారు. అన్నదాత ఆరోగ్య దాత అయినటువంటి రైతు బాగుంటేనే దేశం బాగుంటుంద న్నారు. స్వాధీనంలో భూమి, చేతిలో పట్టాదారు పాస్పుస్తకం, భూభారతిలో పేరు ఉంటేనే భూమికి భద్రత ఉంటుందన్నారు. రైతులకు సాగునీటిని అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. రైతులకు బ్యాంకులు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పంట రుణాలు ఇవ్వాల్సి ఉ ంటుందన్నారు. రుణం పొందిన రైతులు పంట నష్టం జరిగితే పంటల బీమా కాపాడుతుంద న్నారు. రైతులు పండించిన ఉత్పత్తులు అమ్ముకునేందుకు సరైన మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు. భూములకు సంబంధించిన చట్టాలపై, భూభారతి చట్టం 2025 పై అవగాహన కల్పించారు. భూమి నుండి పట్టాదారు పాసుపుస్తకం లేకపోతే తెలంగాణ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం 2025 సెక్షన్ 4 (6) రూల్ 4 ప్రకారం భూభారతి పోర్టల్ లో మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకొని కొత్త పట్టాదారు పాసు పుస్తకం పొందవచ్చని తెలిపారు. గతంలో ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. మీ పాస్ పుస్తకం లో భూమి తక్కువగా నమోదైన సర్వేనెంబర్ మిస్సయిన పట్టాదారు పేరు ఇతర వివరాలు తప్పుగా రాసిన భూమి స్వభావం మారిన భూమి సంక్రమించిన విధానం తప్పుగా నమోదైన భూభారతి చట్టం సెక్షన్ 4(5) రూల్ నాలుగు ప్రకారం భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకొని మార్పులు నమోదు చేసుకోవచ్చని అన్నారు. అనంతరం ఆయన తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. సమావేశంలో భూదాన్ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్రెడ్డి, ఓ ఎస్డి, తహసీల్దార్ శ్రీనివాస్ చారి, డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్ ,ఆర్ ఐ ప్రభాకర్, ఏఈవో లు స్రవంతి, రాజశేఖర్ గౌడ్, అంబిక, రోజా, నిరోషా, లీఫ్స్ ప్రతినిధులు అభిలాష్, జీవన్, మల్లేష్, ప్రవీణ్, సందీప్ రెడ్డి, రైతులు శేఖర్ రెడ్డి, మల్లయ్య, షాబోద్దీన్, నర్సిములు, లింగం గౌడ్,సత్యం, నర్సిములు, శంకర్, సత్యనారాయణ, సోమ నర్సిములు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేసేందుకు స్పెషల్ డ్రైవ్ ద్వారా చర్యలు

- మూగజీవాలకు జిల్లాలో 1, లక్ష 42 వేల బ్లూ టంగ్ వ్యాధి వ్యాక్సిన్ పూర్తి
- పశువులకు 45,000 ముద్ద చర్మవ్యాధి టీకాలు అందుబాటులో
- పశు వైద్యశాలలో అన్ని రకాల మందులు, వ్యాక్సినేషన్ అందుబాటులో ఉన్నాయి
- పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చర్యలు తీసుకోండి
- వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన కలెక్టర్
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్










**మెదక్ చిలిపిచెడ్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 13 :** పశువులకు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుదవారం చిలిపి చెడు మండలం బండ పోతంగల్ గ్రామంలో నిర్వహించిన పశువుల టీకాలు వేసే కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పశువైద్యులతో కలెక్టర్ మాట్లాడి బ్లూ టంగ్ వ్యాధి నివారణకు ఇచ్చే టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్కు సంబంధించిన రిజిస్టర్లు, నమోదు వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూగజీవా లకు వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఎక్కువగా ఉ ండడంతో, అధికారులు అప్రమత్తంగా ఉ ండాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా 1,42,000 పశువులకు సంబంధించి బ్లూ టంగ్ వాక్సినేషన్ దాదాపు పూర్తి కావచ్చిందని, ముద్ద చర్మవ్యాధి 45,000 టీకా అందుబాటులో ఉంచుకొని ఈ వ్యాక్సినేషన్ సంబంధించి 80% కార్యక్రమం పూర్తి చేశామని చెప్పారు. పశు వుల్లో అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యులను సంప్రదించా లని రైతులకు సూచించారు. టీకాల కార్యక్రమాలను సమయానికి పూర్తి చేయాలని, పశు రైతులు తమ పశువులకు విధిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. అనంతరం పాల ఉత్పత్తిని పెంచే మినరల్ మిక్చర్, క్యాల్షియం ప్యాకెట్స్ పశుగ్రాస విత్తనాలు కలెక్టర్ రైతులకు పంపిణీ చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటయ్య, నర్సాపూర్ ఏడి జనార్ధన్,చిట్కుల్ పశు వైద్యాధికారి వినోద్ ఇతర వైద్యాధికారులు ప్రియాంక, గీతా మాధురి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 72 గంటల పాటు భారీ వర్షాలు ప్రజలు అప్రమత్తం

– లోతట్టు, శితిలావస్థ, వాగులు, కరెంట్ స్థంబాల వద్దకు ప్రజలు ఉండరాదు: తహసీల్దార్ హేమంత్ కుమార్




**సిర్గాపూర్ ఆగస్టు 13(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా ిర్గాపూర్ మండల ప్రజలకు తహసీల్దార్ హేమంత్ కుమార్ ముందస్తు హెచ్చరిక. మూడు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. వాగులు, సిదిలావస్థ భవనాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలని అన్నారు. వర్షాల కారణంగా పారుతున్న వాగుల వద్దకు, కాలువలు ప్రజలెవరూ దాటకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. అలాగే పిల్లలు ఎవరుకూడా ఈతకు చెరువుల వద్దకు వెళ్లకుండా జాగ్రతలు పాటించాలని, నిన్న రాత్రి గైరన్ తండాను కంగ్టి సిఐ వెంకట్ రెడ్డి, సిర్గాపూర్ ఎస్సై మహేష్ లతో కలిసి తహసీల్దార్ సందర్శించారు. వాగు దగ్గర ఇద్దరు కానిస్టేబుల్ లను ఉంచి వాగు ప్రవాహాన్ని గమనించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని తహసీల్దార్ హేమంత్ కుమార్ తెలిపారు.

## పరిశ్రమ సౌజన్యంతో పాఠశాల విద్యార్థులకు షూస్, సాక్సులు






**పటాన్ చెరు/ప్రజాజ్యోతి ఆగస్టు 13:** సామాజిక బాధ్యతగా జిన్నారం మండలంలోని వావిలాల గ్రామ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వారాహి పరిశ్రమ సౌజన్యంతో షూస్, సాక్సులు పంపిణీ చేశారు. కంపెనీ యజమాని నాగేష్ ముదిరాజ్ సహకారంతో సుమారు 300 మంది విద్యార్థుల కు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, గడ్డపోతారం మున్సిపాలిటీ కమిషనర్ వెంకటరామయ్య, స్థానిక సిఐ నయీముద్దీన్, పాల్గొన్నారు ఈసందర్భంగా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూవిద్యార్థుల భవిష్యత్తు బలోపేతానికి ఇలాంటి కార్యక్రమాలు అవసరమని, సమాజం నుంచి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. కంపెనీ యజమాని నాగేష్ ముదిరాజ్ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నందుకు అయన ను ప్రశంసించారు.

## నల్లవాగు ప్రాజెక్ట్‌ను సందర్శించిన ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి



**సిర్గాపూర్ ఆగస్టు 13(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు(సుల్తానాబాద్) ప్రాజెక్ట్ ను గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నల్లవాగు ప్రాజెక్ట్ లోకి ఎంత మొత్తంలో నీరు నిల్వ అయ్యిందని అధికారులతో కలిసి బుధవారం నాడు నల్లవాగు ప్రాజెక్ట్ ను ఎమ్మెల్యే పట్లోళ్ళ సంజీవ్ రెడ్డి సందర్శించారు. ఎమ్మెల్యేతో పాటు దారం శంకర్ సెట్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పండరి రెడ్డి, మాజీ ఎంపీటీసీ, శంకర్ ముదిరాజ్, శ్రీను పాటిల్ మాజీ సర్పంచ్, జ్ఞానేశ్వర్ పాటిల్, జైరాజ్, పురుషోత్త%శీ%, కృష్ణ, తదితరులు ఉన్నారు.

## పచ్చదనం, పరిశుభ్రత అవగాహన

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి ఆగస్టు 13:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యాచరణలో భాగంగా 73వ రోజు బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక అధికారి వీరేంద్ర అధ్యక్షతన, 100 రోజుల కార్యాచరణ ప్రత్యేక అధికారి చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో వై.ఎస్.ఆర్ కాలనీ మునిసిపల్ పార్కులో పచ్చదనం విస్తరణకు చెట్లు నాటారు. అనంతరం పట్టణ పరిశుభ్రతను సమీక్షించే క్రమంలో డంపుయార్డు సందర్శించారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. అనంతరం, మునిసిపల్ కార్యాలయంలో యాంటి డ్రగ్స్ మాస్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించి, హాజరైన వారందరూ మాదక ద్రవ్యాల నివారణకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక ప్రత్యేక అధికారి వీరేంద్ర, 100 రోజుల కార్యాచరణ ప్రత్యేక అధికారి చంద్ర శేఖర్, మునిసిపల్ కమిషనర్ బి. కిషన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సత్యనారాయణ, మేనేజర్ జి. మల్లికార్జున స్వామి, రెవెన్యూ అధికారి నర్సిములు, అసిస్టెంట్ ఇంజినీర్ కిష్టయ్య, వార్డు ఆఫీసర్లు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఈనెల 18 నుండి లైసెన్సుడు సర్వేయర్లకు శిక్షణ

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 13(ప్రజాజ్యోతి) :** జిల్లాలో రెండవ విడత లైసెన్సు సర్వే సిస్టం క్రింద ఎంపిక కాబడిన (128) మంది అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాన్ని ఈ నెల ఆగస్టు18వ తేది సోమవారం నుండి నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ స్టడీ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలు, ప్రభుత్వ సివిల్ సర్జన్ ద్వారా ఫిట్ నెస్ సర్టిఫికెట్లతో మద్గుల్ చిట్టంపల్లిలో గల డిపిఆర్సి బిల్డింగ్ కేంద్రానికి ఉదయం 10:00 గంటల వరకు చేరుకోవాలని సూచించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి



- సెలవులు ఉన్నా అధికారులంతా హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు13(ప్రజాజ్యోతి) :** నిరంతర వర్షాల నేపథ్యంలో రానున్న మూడు రోజుల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించినందున అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అధికారులతో కలిసి భారీ వర్షాల వల్ల తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లపై ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశము నిర్వహించారు. రానున్న మూడు రోజులు సెలవులు ఉన్నందున అనంతగిరికి పర్యాటకులు ఎవ్వరు కూడా రాకుడదని, అనంతగిరి ట్రెక్కింగ్‌ను మూసి వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదికారులందరూ హెడ్ క్వార్టర్ మేంటైన్ చేయాలనీ, ఎలాంటి సెలవులు ఇవ్వడం జరుగదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ అలెర్ట్ ప్రకటించినందున జిల్లాలో ప్రజలు ఎవ్వరు కూడా అత్యవసర మైతే తప్ప బయటికి రాకూడదని, ప్రజలకు, పశువులకు, ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా లో ఆయా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తమ యాక్షన్ టీంలకు సంబంధించి ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, తప్పనిసరిగా కంట్రోల్ రూమ్లను ఏర్పాటు చేసుకుని 24/7 అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుని ప్రమాదకరంగా ఉండే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం (మనుషులు/ జంతువులు) జరగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పశువులకు వ్యాదులు రాకుండా వెటర్నరి సిబంది అందుబాటులో ఉండి సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పాఠశాలలు, హాస్టల్సో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించాలని, పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను కూడా సురక్షిత భవనాలకు తరలించాలన్నారు. పెద్ద ఎత్తున (15 సెంటీ మీటర్ల )వర్షం పడినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, భారీ వర్షాలపై మున్సిపాలిటీల్లో, మండలాల్లో ప్రజలకు ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలని, ఫంక్షన్ హాల్స్ సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న చెరువులు, ప్రాజెక్టులను పరిశీలించి లీకేజీలు ఉంటే గుర్తించి వెంటనే పరిష్కరించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని, ముందస్తుగా నిల్వ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారికి ఆయన సూచించారు. రోడ్లపై విరిగిన చెట్లను అప్పటికప్పుడు తొలగించాలని, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఫీల్డ్లో ఉండాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి , స్కూల్స్ , రెసిడెన్షియల్ లలో ఎలాంటి సమస్య రాకుండా చూడాలన్నారు. గజ ఈతగాళ్ళు, ఫిషర్ మెన్స్ ను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారికి ఆదేశించారు. జిల్లాలో 155 సబ్ సెంటర్లు, పబ్లిక్ హెల్త్ సెంటర్లు, అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్లలో యాంటి స్నేక్ వినాన్ (ఏ ఎస్ వి) మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి సెంటర్‌లో ఎఎన్ఎం ద్వార ఇంజక్షన్ తీసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ అధికారులు సిబ్బంది అందరు అందుబాటులో ఉండి భారి వర్షాల నేపథ్యంలో జిల్లా లో ఎలాంటి ప్రాణ నష్టం, పశువుల నష్టం, జరుగకుండా అన్ని శాఖల సమన్వయం తో పని చేయాలనీ అధికారులకు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో కాజువేల దగ్గరకు ప్రజలు ఎవ్వరు కూడా వెల్ల కుండ బారికేడ్స్ ఏర్పాటు చేయడము జరుగుతుందన్నారు. 72 గంటలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ ఏ సమస్య వచ్చిన రెండు బృందాలు రోప్ తో రెడిగా ఉంటారని తెలిపారు. ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు తో సమన్వయము చేసుకుంటామన్నారు. వరదలు, ప్రమాదాలు సంభవిస్తే అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ - 7995061192, 08416235291 కు సమాచారం అందించాలని, కంట్రోల్ రూం 24 గంటలు పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు. సమావేశం లో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి, ఆర్డిఓ వాసు చంద్ర , ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు

**- కరన్ కోట్ ఎస్సై వినోద్**





**తాండూర్ ఆగస్టు 13 ప్రజాజ్యోతి :** అత్యధికంగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎత్తైన ప్రాంతాల నుండి కొట్టుకు వచ్చిన కట్టెలు, చెత్తతో పేరుకుపోయిన కల్వర్టుల వద్ద జెసిబి సహాయంతో చదును చేయించే కార్యక్రమాన్ని కరన్ కోట్ ఎస్సై వినోద్ చర్యలు చేపట్టాడు. ఎప్పుడు రద్దీగా ఉండే చించొళి ప్రధాన రోడ్డు మార్గంలోని అల్లాపూర్, ఐనెల్లి వాగులు వరద నీటి ప్రవాహంతో ఉరకలేస్తున్న నీటికి అడ్డుగా ఉన్న ముళ్ల పొదలు, కట్టెలు, మట్టి దిబ్బల కారణంగా రోడ్డుపైకి వరద నీర్లు వచ్చే విధంగా మారింది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని గుర్తించిన తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి కాల్వర్టుల వద్ద పేరుకుపోయిన చెత్త మట్టి దిబ్బలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు కరణ్ కోట్ ఎస్సై వినోద్ చెప్పారు. అదేవిధంగా వర్షాలు కారణంగా ప్రజలు ఎవ్వరు కూడా పురాతన ఇళ్లలో నివాసం ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. అంతే కూడా నీటి గుంతలు చెరువుల వద్దకు పిల్లలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## త్వరలో హిందూ ఉత్సవ సమితి భవన నిర్మాణానికి భూమి పూజ

**-వివరాలు వెల్లడించిన హిందూ ఉత్సాహక కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి పట్లో ళ్ల నర్సింలు**





**తాండూర్ ఆగస్టు 13 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ శివారులో నిర్మించా తలపెట్టిన హిందూ ఉత్సాహక కేంద్ర సమితి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి భూమి పూజ చేయనున్నట్లు తాండూర్ హిందూ ఉత్సహక కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ నర్సింలు ఒక్కప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరులో ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న హిందూ ఉత్సహక కేంద్ర సమితి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాట్లు చేనున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం విద్యుత్ శాఖ ఏఈ, డిఈలతో ప్రత్యేకంగా చర్చించి విద్యుత్ సరఫరా కొనసాగించడం కోసం మూడు నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అక్కడ కావలసిన విద్యుత్తును సరిపడా చేయడం కోసం 3పేస్‌కు సరిపడ తీగలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. అలాగే మంచినీటి సౌకర్యార్థం బోరు పంపును అమర్చడం కోసం ఎమ్మెల్యే ద్వారా ఆదేశాలు ఉన్నాయన్నారు. దీనికి తాండూర్ నియోజకవర్గ స్థాయిలోని హిందూ హైందవ సోదరుల సహాయ సహకారాలతో ముందుకు వెళ్తామని చెప్పారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ప్రతి దినం చేయాలి

**- ఎంపీడీఓ విజయలక్ష్మి**



**మోమిన్ పేట్ ఆగస్టు 13 ప్రజా జ్యోతి :** బుధవారం నాడు మోమిన్ పేట్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో గ్రామాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో గ్రామాలు ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు సిబ్బందితో చేపియాలని అన్నారు. ఈ భారీ వర్షాన్ని కొరవడంతో మురుగు కాలువలను, రోడ్లనుపై నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకొనిశుభ్రం చేయాలని అన్నారు. గ్రామాల్లో జరిగే ఇందిరమ్మ ఇండ్లను కూడా ఎప్పటికప్పుడు సమీ క్షించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మిషన్ భగీరథ నీరు సరిగ్గా రావడంలేదని, అక్కడ ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని, బోరూ బావుల ప్రజలకు మంచి నీటిని సరఫరా చేయాలని సూచించారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉంది కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు. ప్రతి ఒక్కరు రెండు మోక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ యాదగిరి. పంచాయతీ కార్యదర్శులు నర్సింలు. మాధవి. సుగుణ. స్వప్న. రాణి. అనిత రామచందర్. ప్రవీణ్. జగన్. భరత్. వెంకటేశ్వర్ రెడ్డి. తదితర పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**- జిల్లా వైద్యాధికారి కె లలితా దేవి**



**మోమిన్ పెట్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) :** డెలివరీల సంఖ్య పెంచాలి. సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. 108 వాహనాలు ఆకస్మిక తనిఖీ. వాహనం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి. వాహనంలో మందులు పరికరాలు రిజిస్టర్ పరిశీలన. టెక్నీషియన్ పైలెట్‌కు తగు సూచనలు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కే లలిత దేవి అన్నారు బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అలాగే 108 వాహనాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.

108 వాహనంలో సరైన సదుపాయాలు ఉన్నాయా లేవా అని పరిశీలించారు అలాగే మందులను పరికరాలను రిజిస్టర్ ను పరిశీలించి వాహనాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని టెక్నీషియన్ నవీన్ కు సూచించారు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పైలట్కు సూచించడం జరిగింది. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి మెడిసిన్ ఎక్స్పైరీ డేట్ ను రిజిస్టర్ను హాస్పిటల్ ఆవరణను పరిశీలించి వైద్యాధికారికి సరైన సూచనలు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సరైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని వైద్య అధికారికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుజల, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, టెక్నీషియన్ నవీన్ పైలెట్ మల్లేశం తదితరులు పాల్గొనడం జరిగింది.



## గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా అధికారులు పని చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**




**వికారాబాద్ ప్రతినిధి ఆగస్టు 13(ప్రజాజ్యోతి) :** గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆది కర్మయోగి అభియాన్ లో భాగంగా గిరిజనుల అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధ్యక్షతన అనుబంధ శాఖల అధికారులతో ఓరియంటేషన్ వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 13 మండలాల్లోని 31 గ్రామపంచాయతీలలో గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు సంక్షేమ పథకాలను అమలుపరచాలన్నారు. గ్రామాల్లో గిరిజనుల అవసరాలను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. ఇల్లు, రేషన్, ఆధార్ కార్డు లేని వారిని గుర్తించి వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. గ్రామాలకు అనుసంధాన రోడ్లు, తాగునీటి పైపులైన్లు, విద్యుత్తు సరఫరాతో పాటు ఇంటర్నెట్ సదుపాయాలు కలిగించేలా అధికారులు పనిచేయాలన్నారు. గిరిజనుల ఆరోగ్య భద్రతకు గాను ఇన్సూరెన్స్ నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో గిరిజనుల సమస్యలపై సమావేశాలు నిర్వహించి అర్జీలను స్వీకరించాలనిఆయన అధికారులకు సూచించారు. ఈ వర్క్ షాప్‌లో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి, డిపిఓ జయసుధ, డీఈవో రేణుకా దేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు రవి, చల్మారెడ్డి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బుచ్చిబాబులతో అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 16న తాండూర్‌కు మందకృష్ణ మాదిగ రాక

**- వృద్ధులు వికలాంగులు భారీగా తరలిరావాలి**

**- ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఆనంద్ కుమార్ మాదిగ**



**తాండూర్, ఆగస్టు 13 ప్రజాజ్యోతి :** ఈనెల 16న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ తాండూర్ పట్టణానికి రానున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఆనంద్ కుమార్ మాదిగ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ పట్టణం సీతారాంపేట్ లో గల గగ్ రాణి ఫంక్షన్ హాల్ నందు వికలాంగులు, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలతో ఏర్పాటు చేసిన మహాసభకు అయన ముఖ్యఅతిథులుగా హాజరు కానున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం రోజు యాలాల మండలం పగిడియాల, బాగైపల్లి, కోకట్, పలు గ్రామాలలో వికలాంగులు వృద్ధులు వితంతువులు, ఒంటరి మహిళల సమావేశాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈనెల 16న తాండూర్ లో జరిగే సభకు వికలాంగులు, వృద్ధులు చేయూత పెన్షన్ దారులు పెద్ద ఎత్తున హాజరై మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలని అయన కోరారు.

## శ్రీ మహా లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త 45వ వర్ధంతి

**కోడంగల్ ఆగస్టు 13 ప్రజాజ్యోతి :** కోడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల శ్రీ మహాలక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తగ్రన్నుడు దేవాలయ శాశ్వత ధర్మకర్త అయిన శ్రీ.కి.శే నందారం మిడిదొడ్డి నర్సింహులు భక్తి కి మెచ్చి శ్రీ వేంకటేశ్వర స్వామి స్వప్నంలోల దర్శనం ఇచ్చి ఇక్కడ తనకు ఒక గుడి నీ కట్టించమని ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థాన అర్చకులతో శ్రీ వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారంగా స్వామి వారికి నిత్య పూజలు జరుగుతున్నాయి. బుధవారం నరసింహులు గుప్త 45వ వర్ధంతి సందర్భంగా దేవాలయంలో స్వామి వారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయంలో ఉన్న ధర్మకర్త గారి విగ్రహం వద్ద వారి కుటుంబ సభ్యులు నివాళలర్పించారు. ఈ సందర్భంగా దేవాలయ ధర్మకర్తలు మాట్లాడుతూ,నిత్యం స్వామి వారి సేవలో పాల్గొనే అదృష్టం మాకు కల్గింది, ఏన్నో జన్మలు చేసుకున్న పుణ్య ఫలముగా భావిస్తూ నిత్యం స్వామి సేవలో పాల్గొంటూ దినదినాభి వృద్ధికి పాటుపడుతున్నామని తెలిపారు.

## మోమిన్పేట్ మండల ప్రజలకు తహసీల్దార్ ఎస్ రవీందర్ వర్ష సూచన



**మోమిన్ పేట్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) :** భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలో హై అలర్ట్. రానున్న 72 గంటల పాటు జిల్లాకు భారీ వర్ష సూచన వాతావరణ శాఖ హెచ్చరికలు లోతట్టుప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలిజఅత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదు. రానున్న 72 గంటల పాటు జిల్లాలో భారీ వర్షాల కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని,ప్రయాణాలువాయిదావేసుకోవాలని సూచించారు. ప్రమాద కారణాల దృష్ట్యా %జి% లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు.

జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికివెళ్లకూడదని, జలాశయాలు నిండు కుండలామారి ప్రమాదాలు జరగడానికి అవకాశంఉంటుందన్నారు. పొంగి పొర్లుతున్న వాగులను దాటడానికి ప్రయత్నించకూడదని అన్నారు. అధికారులు 24జ7 అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు చూడటానికి ఎవ్వరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. అధికారులు ప్రత్యేకంగా తమ తమ ఏరియాలో ఉన్న చెరువులు కుంటలను సందర్శించి, ప్రమాద అంచున ఉన్న ఆనకట్టల సమాచారం అందించాలని అన్నారు.

భారీ వర్షాల దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలు :

- లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి.
- అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు.
- ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లరాదు.
- రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి.
- విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదు.
- నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లరాదు.
- వాగులు వంకలు బ్రిడ్జలపై నుండి పొంగి, పొరలే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదు.
- పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రక్కన నివాసం ఉండరాదు.

## భారీ వర్షాలతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



**కొడంగల్ ఆగస్టు 13 ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేయడంతో రానున్న 72 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతాయన్న సమాచారం తో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోడంగల్ తాసిల్దార్ బి.విజయకుమార్ తెలిపారు. అత్యవసరమైతేనే తప్ప బయటికి ఎవరు వెళ్లరాదని, మరీ ముఖ్యంగా పిల్లలు వృద్ధులు వర్షంలో బయటికి వెళ్లరాదని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలందరూ సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, కొద్ది రోజులు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని ప్రజలను కోరారు. చెరువులు కుంటలు చెక్ డ్యాములు అలుగులు పారేటప్పుడు ప్రజలెవరూ అందులోకి దిగరాదని సూచించారు.

## హయత్ నగర్‌లో ఘనంగా రాజధాని బ్యాంక్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 13 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ కుంట్లూరు రోడ్డులోని ప్రియదర్శిని కాలనీలో రాజధాని బ్యాంక్ 10వ బ్రాంచ్ ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి,రాజధాని బ్యాంక్ చైర్మన్ వేమిరెడ్డి నరసింహారెడ్డిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయత్ నగర్, కుంట్లూరు పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం ప్రియదర్శిని కాలనీలో రాజధాని బ్యాంక్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తమ కస్టమర్ల కోసం రాజధాని బ్యాంకు యాజమాన్యం పలు సౌకర్యాలను అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అనంతరం రాజధాని బ్యాంక్ చైర్మన్ వేమిరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ తాము నెలకొల్పిన 9 బ్రాంచీలు కస్టమర్ల మన్ననలు అందుకుంటూ విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. దీంతో హయత్ నగర్ ప్రజలకు తమ బ్యాంకు సేవలు అందించాలనే లక్ష్యంతో ఇక్కడ 10 బ్రాంచ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కస్టమర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ప్రజలు ఒక్కసారి తమ బ్రాంచ్ కి విచ్చేసి తాము అందిస్తున్న సేవల వివరాలను అడిగి తెలుసుకుని ఖాతాను ప్రారంభించాలన్నారు. బ్యాంక్ ఖాతాదారుల నమ్మకాన్ని రెట్టింపు చేసుకోవడమే తమ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ వి.రవికాంత్ రెడ్డి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి.ఆదినారాయణ రెడ్డి,బి. రామ్ రెడ్డి, ఘన్ శ్యామ్ భాటి, జి.నిర్మలాదేవి, కే.శ్రీరాములు, ఎల్.విజయ గోపాల్ రెడ్డి, ఏ. జైపాల్ రెడ్డి, జి. క్రాంతి రెడ్డి, బి. నర్సింగ్ రావు, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,జోర్క రాము తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత జీవనశైలికి అందరూ కృషి చేయాలి



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 13(ప్రజాజ్యోతి):** మాదక ద్రవ్యాల నిరోధకం పై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా ఎస్ పి నారాయణరెడ్డి తో కలిసి ప్రతిజ్ఞ చేశారు. మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి, ఆర్డి ఓ వాసు చంద్ర ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్ట్ 13(ప్రజాజ్యోతి) :** జిల్లాలో జరిగే స్వాతంత్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారము సాయంత్రం స్వాతంత్య దినోత్సవ వేడుకలు కల్లెక్టేట్ కార్యాలయ ఆవరణలో జరుపుటకు ఏర్పాట్లు చేయాలనీ, గ్రౌండ్ అంతా డస్ట్ వేసి చదును చేసి సిద్దంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో తేది: 18 -8-2025 నాడు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎవ్వరు కూడా కల్లెక్టరేట్ కార్యాలయానికి రాకుడదని తెలిపారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి, ఆర్డిఓ వాసు చంద్ర, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం వినియోగంలో తెలంగాణ అగ్రస్థానంలో ఆందోళనకర పరిస్థితి

గొల్లపల్లి, ఆగస్టు 14, 2025 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలో మద్యం వినియోగం దేశంలోనే అత్యధికంగా ఉన్నట్లు ఎన్ఐపిఎఫ్‌పి నిర్వహించిన తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో మద్యం త్రాగే ఒక వ్యక్తి సగటున సంవత్సరానికి మద్యం, బీరు కోసం రూ.3,061 ఖర్చు చేస్తున్నాడు. ఇది దేశ సగటు అయిన రూ.486తో పోలిస్తే ఆరు రెట్లు అధికం. పట్టణ ప్రాంతాల్లో సిగరెట్ల వినియోగం కూడా గణనీయంగా ఉన్నదని ఈ నివేదిక పేర్కొంది. అర్బన్ ప్రాంతాల్లో నివసించే వారు సగటున సంవత్సరానికి రూ.624 ి గరెట్ల కోసం వెచ్చిస్తున్నట్లు తేలింది.
ఈ గణాంకాలు రాష్ట్రంలో మద్యపానం, ధూమపానం వంటి అలవాట్లు వేగంగా పెరుగుతున్న సంకేతాలను ఇస్తున్నాయి. ఆరోగ్యపరంగా ఇవి తీవ్ర ప్రభావాలను చూపించగలవు. వైద్య నిపుణులు చెబుతున్నట్లు మద్యం, ధూమపానం వల్ల గుండె సంబంధిత వ్యాధులు, కాలేయ సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల ముప్పు పెరుగుతుంది. ఇక సామాజికపరంగా చూసినట్లయితే కుటుంబాల ఆర్థిక స్థితి దెబ్బతినడం, గృహ హింస, రోడ్డు ప్రమాదాలు వంటి సమస్యలు కూడా పెరుగుతాయి.
కాబట్టి ఈ గణాంకాలను కేవలం సంఖ్యలుగా కాకుండా ఒక హెచ్చరికగా భావించి, వ్యక్తిగతంగా, కుటుంబ స్థాయిలో, సామాజికంగా ఈ అలవాట్లను తగ్గించే దిశగా కృషి చేయాలి. మద్యపాన నియంత్రణ చట్టాల అమలు కఠినంగా ఉండాలి. పౌర సమాజం, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, వైద్యులు కలిసి ప్రజల్లో మద్యం, ధూమపానం దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించాలి. సమాజ ఆరోగ్య ్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భావించి చర్యలు తీసుకోవడం అత్యవసరం.

# నానో యూరియా వినియోగంపై అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 13, (ప్రజాజ్యోతి)
నానో యూరియా (లిక్విడ్ యురియా) వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.
కొత్తప్ ్ల మండలంలోని డిసిఎంఎస్ చింతకుంట ఫర్టిలైజర్ దుకాణాన్ని, గోదామును కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువుల సరఫరా, యూరియా అమ్మకం, నిల్వలు తనిఖీ చేశారు. ఎరువుల నిల్వ చేసిన గోదామును సందర్శించి ఎరువుల నిల్వ చేసే పద్ధతి, స్టోరేజ్ విధానం పరిశీలించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ఎరువుల వ్యాపారస్తులు



విధిగా తార్పలిన్ షీటు వేసి దానిపై వరి ఉన్కను వేసి ఎరువులను నిల్వ చేయాలని సూచించారు. యూరియా బదులుగా అందుబాటులో ఉండే అమ్మోనియా సల్ఫేట్ లాంటి నత్రజని ఎరువులను వాడుకోవాలని సూచించారు. నానో యూరియా, నానో డీఏపీ వాడకం వల్ల అధిక మొత్తంలో నత్రజని, భాస్వరం మొక్కకు త్వరగా లభించి అధిక దిగుబడి వస్తుందని అన్నారు. ఈ విషయాల పట్ల రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నానో యూరియాపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయవలసిందిగా జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించినారు. గడ్డి మందు పారాక్వాట్ నిల్వలు, వాడకంపై డీలరు రైతు వారీగా రిజిస్టర్ లో నమోదు చేయవలసిందిగా ఆదేశించారు. క్లస్టర్ ఏఈఓ ద్వారా అనుమతి పొందిన తర్వాతనే పారాక్వాట్ గడ్డి మందును విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జే.భాగ్యలక్ష్మి, సహాయ వ్యవసాయ సంచాలకులు కె.రణధీర్ కుమార్, కొత్తపల్లి మండల వ్యవసాయ అధికారి ఎం. కృష్ణ, చింతకుంట ఆదర్శ ఎఫ్.పీ.వో చైర్మన్ ఎన్.శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు

కోనరావుపేట: ఆగస్టు.13(ప్రజా జ్యోతి) ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశనికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు మండలంలోని కొలనూరు గొల్లపల్లె గ్రామంలో కలకుంట్ల లక్ష్మణరావు రమణ దంపతులు ఇటీవలే నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా ఆడబిడ్డకు కట్న కానుకగా చీర సారె సమర్పించారు రానున్న రోజుల్లో ఈ ప్రజా ప్రభుత్వానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఆ దంపతులు ఆనందాన్ని వెల్లబుచ్చారు ఈ కార్యక్రమంలో కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాష. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంగలి వెంకన్న మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు వీర వేణి తిరుపతి తదితరులు పాల్గొన్నారు



# పుస్తక పఠనంతో పుష్కల లాభాలు

## డా. అవనపు శ్రీనివాసరావు

జగిత్యాల, ఆగస్టు 14, 2025 (ప్రజా జ్యోతి) –
% మానవ నాగరికతను ముందుకు నడిపించిన నిశ్శబ్ద శక్తి పుస్తక పఠనం. ప్రతిరోజూ కొద్దిసేపైనా పుస్తకం కోసం కేటాయించే సమయం మనసుకు సాధన, మేధస్సుకు శిక్షణ, సమాజానికి సేవగా మారుతుంది. డిజిటల్ యుగంలోని అలజడుల మధ్య పఠనం మనలో ప్రశాంతతను నింపి, జీవనాన్ని సవ్యంగా నడిపించే శక్తిని ఇస్తుంది. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం, ప్రజాహితం దృష్ట్యా, పఠనం వల్ల కలిగే ముఖ్య లాభాలు, పాటించదగిన జాగ్రత్తలు, అలవాటు మలచుకునే మార్గాలను వివరంగా ఇక్కడ తెలియజేస్తున్నాను.
పఠనం ఏకాగ్రతను పెంచుతుంది. పుస్తకంలోని కథ, విషయం, విశ్లేషణపై మనసును నిలిపి ఉంచడానికి దృష్టి కేంద్రీకరణ అవసరం. నిరంతర పఠనం మన ఆలోచనను సజావుగా ప్రవహించేలా చేస్తుంది. దీనివల్ల చదువు, ఉద్యోగం, వృత్తి నిర్ణయాలలో లోతైన ఆలోచనతో నిర్ణయాలు తీసుకోవడం సాధ్యమవుతుంది.
పఠనం ఒంటరితనాన్ని తగ్గిస్తుంది. మంచి పుస్తకం మనతో మాట్లాడే స్నేహితుడిలా మారుతుంది. రచయిత అనుభవాలు, పాత్రల జీవన పరిస్థితులు మన హృదయంతో మమేకమై మనలోని ఖాళీలను నింపుతాయి. వాచనశాలలు, పుస్తక క్లబ్బులు సాన్నిహిత్యాన్ని పెంపొందించి సృజనాత్మక సంభాషణలకు వేదికవుతాయి.
పుస్తకాలు ధృవీకృత, నాణ్యమైన సమాచారాన్ని అందిస్తాయి. పరిశోధనాధారిత గ్రంథాలు, చరిత్ర, విజ్ఞాన ప్రాచుర్య రచనలు మనకు ఆధారాలతో కూడిన జ్ఞానాన్ని ఇస్తాయి. వాస్తవం–అభిప్రాయం మధ్య తేడాను గుర్తించడం నేర్పుతాయి. మూలాలను సూచించడం, అంశాన్ని రెండు వైపులా చూడటం వంటి అలవాట్లు పాఠకుని బాధ్యతతో కూడిన వ్యక్తిగా తీర్చిదిద్దుతాయి.
పఠనం ఇతరులను అర్థం చేసుకునే గుణాన్ని పెంచుతుంది. భిన్న సంస్కృతులు, భిన్న జీవితాలు, విభిన్న అభిప్రాయాలు మన ముందు వచ్చినప్పుడు మన హృదయంలో అనుకంప పెరుగుతుంది. కుటుంబం, సమాజం, కార్యాలయం వంటి వేదికలలో సహనంతో వ్యవహరించేందుకు ఇది సహాయపడుతుంది
పఠనం సామాజిక మాధ్యమాల వ్యసనపు దుష్ప్రభావాల నుండి రక్షిస్తుంది. అంతులేని స్క్రోలింగ్ మన దృష్టిని చీల్చివేస్తే, పఠనం మన ఏకాగ్రతను నిలబెడుతుంది. అబద్ధ ప్రచారాలు, అవాస్తవ సమాచారం వ్యాప్తి వంటి సమస్యల నుంచి దూరంగా ఉంచుతుంది.
పఠనం భాషా సంపదను పెంచుతుంది.



కొత్త పదాలు, శైలి, భావవ్యక్తీకరణలోని నిగూఢతలు మనలో స్థిరపడతాయి. రచనా నైపుణ్యం, వక్తృత్వం, సంభాషణ శైలి మెరుగవుతాయి.
పఠనం సృజనాత్మకతను పెంపొందిస్తుంది. కథల ఊహాజనితం, విజ్ఞాన పుస్తకాల ప్రశ్నలు, జీవచరిత్రల పోరాటాలు మనలో కొత్త ఆలోచనలకు దారితీస్తాయి. సమస్యలను కొత్త రీతుల్లో పరిష్కరించే సామర్థ్యం పెరుగుతుంది.
పఠనం ఒత్తిడిని తగ్గిస్తుంది. కొద్దిసేపు పుస్తకంతో గడిపితే మనస్సు ప్రశాంతమవుతుంది, నిద్ర నాణ్యత మెరుగవుతుంది.
పఠనం పౌరజాగృతిని పెంచుతుంది. రాజ్యాంగ విలువలు, చరిత్ర, సమకాలీన సమస్యలపై అవగాహన కల్పిస్తుంది. ప్రజాహితం కోసం ఆధారాలతో మాట్లాడే అలవాటు పెంపొందుతుంది.
పఠనం అలవాటుగా మారాలంటే రోజూ ఒక నిర్ణీత సమయాన్ని కేటాయించాలి. కుటుంబంలో కలిసి చదివే సంస్కృతిని ఏర్పరచాలి. మాతృభాషతో పాటు ఇతర భాషల పుస్తకాలను కూడా చదివి దృష్టి విస్తరించాలి.
పుస్తకాల పట్ల ధర్మబద్ధ నడవడిక పాటించాలి. కాపీరైట్ హక్కులను గౌరవించాలి, చౌర్య ముద్రణలను ప్రోత్సహించకూడదు. వాస్తవాలు–అభిప్రాయాల మధ్య స్పష్టత ఉండాలి.
ఇలా పఠనం ఒక్కొక్కరి జీవితాన్ని మాత్రమే కాదు, సమాజాన్నీ మార్చగల శక్తివంతమైన అలవాటు. ఈ రోజు నుంచే ఒక మంచి పుస్తకాన్ని ఎంచుకుని పఠనయాత్రను ప్రారంభించండి.

# విష్ణు సహస్రనామం ఆధ్యాత్మిక శక్తి, వైద్య ప్రయోజనాల మహోన్నత గానం

గొల్లపల్లి, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి) భారతీయ సనాతన ధర్మంలో పఠన, శ్రవణ, మననం అనే మూడు దశల్లో ఆధ్యాత్మికతను సాధించే పద్ధతి అత్యంత శక్తివంతమైనది. ఈ సాంప్రదాయంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నది విష్ణు సహస్రనామం. మహాభారతంలోని అనుశాసన పర్వంలో భీష్మాచార్యులు యుధిష్ఠిరునికి బోధించిన ఈ సహస్ర నామావళి %–% శ్రీమన్నారాయణుని వెయ్యి దివ్య నామాలతో భక్తికి, శాంతికి, ఆరోగ్యానికి, ఆనందానికి అక్షయ వనరుగా నిలుస్తోంది.
ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగా పలు శాస్త్రీయ పరిశోధనలు కూడా ఈ పఠనానికి ఉన్న ఆరోగ్య ప్రయోజనాలను వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా శబ్ద తరంగాల వైద్య శాస్త్రం ప్రకారం, విష్ణు సహస్రనామం పఠనంలో ఉండే ఉచ్చారణ శక్తి మానవ మెదడులో అల్ఫా తరంగాలను ఉత్పత్తి చేస్తూ మానసిక ప్రశాంతతను, దైహిక సమతౌల్యాన్ని కలిగిస్తుంది. రక్తపోటు, మధుమేహం, ఆందోళన, నిద్రలే ం వంటి సమస్యల నివారణలో ఈ శబ్ద తరంగాలు సహాయకారిగా నిలుస్తున్నాయి.
శ్రీ ధష్యంత్ శ్రీధర్, భారతీయ ఆధ్యాత్మిక సాంప్రదాయాల ప్రచారకుడు, ప్రఖ్యాత హరిస్మరణా వక్త, కంప్యూటర్ సైన్స్‌లో బిట్స్ పిలాని నుండి బంగారు పతక విజేత. ఆధునిక విజ్ఞాన శాస్త్రంలో అగ్రగామిగా ఉన్నప్పటికీ, ఆయన తన జీవితాన్ని ఆధ్యాత్మిక గానం, వేదోక్త పరమార్థాల విస్తరణ, సనాతన సూత్రాల ప్రచారానికి అంకితం చేసుకున్నారు. ఆయన స్వరంలో ఆలపించబడిన విష్ణు సహస్రనామంలోని ఒక నిమిషం గానం ప్రపంచవ్యాప్తంగా అనేక మందిని ఆధ్యాత్మిక ఉద్ధరణ వైపు ఆకర్షిస్తోంది.
వైద్య విలువల దృష్ట్యా, సహస్రనామ పఠనం శరీరంలోని నాడీ మండలాలను ఉత్తేజపరచి, రక్త ప్రసరణను మెరుగుపరచి, హార్మోన్ల స్రావాన్ని సమతుల్యం చేస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పఠనం సమయంలో వచ్చే దీర్ఘ శ్వాస–ఉచ్ఛ్వాసాలు ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచి, ఆక్సిజన్ శాతం అధికం చేస్తాయి. మానసిక ఒత్తిడి తగ్గి, సానుకూల దృక్పథం పెరుగుతుంది.
ఆధ్యాత్మిక విశ్లేషణలో, విష్ణు సహస్రనామ పఠనం మనలోని భక్తి భావాన్ని పెంపొందించి, మనసుకు ధైర్యాన్ని, ఆత్మకు శాంతిని అందిస్తుంది. శాస్త్రపరంగా, ఇది ఒక సమగ్ర మనోవైద్య చికిత్సా విధానం లా పనిచేస్తుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా విద్యార్థులు, వృత్తి నిపుణులు, వృద్ధులు, ప్రతిదినం కొన్ని నిమిషాలైనా పఠనానికి లేదా శ్రవణానికి సమయం కేటాయించాలి.

# విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు "బుధవారం బోధన"

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 13, (ప్రజాజ్యోతి)
ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం బోధన కార్యక్రమం ద్వారా విద్యార్థులకు కఠినమైన అంశాలు, పాఠాలు నేర్పించి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కొత్తపల్లి మండలం ఎలగందుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో " బుధవారం బోధన" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. పదవ తరగతి విద్యార్థులు బుధవారం బోధనలో నేర్చుకుంటున్న అంశాలను పరిశీలించారు. ఆంగ్ల పాఠం నేర్చుకుంటుండగా ఇంగ్లీష్ పదాలను వారితో బోర్డుపై



రాయించారు. ఇంగ్లీష్ పదాలను సులభంగా రాయడానికి మెళకువలు నేర్పించారు. అన్ని పాఠశాలల్లోని అన్ని తరగతుల్లో బుధవారం బోధన పకడ్బందీగా అమలు చేయాలని విద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు కఠినమైన సబ్జెక్టులను నేర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఇంగ్లీష్ సమర్థవంతంగా నేర్చుకోవడానికి చక్కటి వేదిక అని తెలిపారు. ప్రతి బుధవారం ప్రతి తరగతిలో ఒక గంట పాటు బుధవారం బోధన జరగాలని అన్నారు. నేర్చుకున్న అంశాలను రాయించాలని అన్నారు. బుధవారం బోధన రోజు విద్యార్థులు నూరు శాతం హాజరయ్యేలా చూడాలన్నారు.
అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, విటమిన్ గార్డెన్ పరిశీలించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి ఆనందం, ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.
పల్లె దవాఖాన సందర్శన
కొత్తపెల్లి మండలం ఎలగందుల "పల్లె దవాఖాన"ను జిల్లా కలెక్టం పమేలా సత్పతి సందర్శించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు, ఆరోగ్య మహిళ వైద్య పరీక్షల రిజిస్టర్ ను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశి చారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. నూరు శాతం మందికి ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా ఉన్నారు.

# విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్త వహించాలి

## సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం.

జగిత్యాల టౌన్,ఆగస్టు 13, (ప్రజాజ్యోతి)
ఈ నెల 13 నుంచి 16 వరకు వరుసగా నాలుగు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా రైతులు విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని జగిత్యాల సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం కోరారు . ఎప్పటికప్పుడు లోడ్ మానిటరింగ్ చేస్తున్నామని,మెన్,మెటీరియల్ సిద్ధంగా ఉంచుకున్నామని తెలిపారు.మొబైల్ ట్రాన్స్ఫార్మర్ వాహనాలను సిద్ధంగా ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఉద్యోగులకు షిఫ్ట్ విధానంలో 24 గంటల విధులు కేటాయించామని పేర్కొన్నారు.ఎటువంటి విద్యుత్ అంతరాయం ఏర్పడిన పునరుద్ధరణ టీంలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.కంట్రోల్ రూములు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.ఫోన్
8712486131,
8712486133
8712486325 నంబరు లు సంప్రదించాలని పేర్కొన్నారు రైతులు,వినియోగదారులు సొంతంగా విద్యుత్ కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితిల్లో చేయకూడదని వివరించారు.తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు, ప్రమాదకరంగా ఉన్నటువంటివి గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి టీజీఎన్‌పీడీసీఎల్ టోల్ ఫ్రీ న%శీ%.1912 ద్వారా తెలియచేయగలరు.ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం నాణ్యతలేని వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవ సాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా





ఎర్త్ చేయవలెను.రైతులు, వినియోగదారులు కరెంట్ పనులను సొంతంగా చేసుకొకూడదని , అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు.రైతులు ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరు చేయడం,ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం.ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదని విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు . వినియోగదారులు ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న వెంటనే టీజీఎన్‌పీడీసీఎల్ టోల్ ఫ్రీ న%శీ%.1912 ద్వారా తెలియచేయగలరని పేర్కొన్నారు .

# ఎఫ్ ఎల్ ఎన్ టి ఎల్ ఎం మేలా ను సందర్శించిన జిల్లా విద్యాధికారి మాధవి

సుల్తానాబాద్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి): మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ బోధన అభ్యసన సామాగ్రి జెడ్ పి హెచ్ ఎస్ గర్రెపల్లి పాఠశాలలో ఎం ఈ ఓ ఆరేపల్లి రాజయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి డి. మాధవి సందర్శించి, ఉపాధ్యాయులు తయారు చేసిన వివిధ రకాల బోధన సామాగ్రిని తిలకించి , వారిని అభినందించారు.సాధ్యమైనంత వరకు బోధనాభ్యాసన సామాగ్రిని మల్టీ గ్రేడ్ గా ఉండేటట్లు తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ముఖ్య అతిథిగా వచ్చిన అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి ఎం షేక్ సందర్శించి బోధనాభ్యాస సామాగ్రిని ఉద్దేశించి, విద్యార్థులందరికీ అర్థవంతంగా సులువుగా అందుతుందని, రాష్ట్ర విద్యా వ్యవస్థలో పెద్దపెల్లి జిల్లా ను ముందంజలో ఉండేలా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. మండల స్థాయి మేళా నుండి ఎంపికైన 10 బోధనా అభ్యసన సామాగ్రి లు జిల్లా స్థాయి మేళాలో పాల్గొంటారని మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి .దివాకర్, వి. కవిత, ఎస్. రత్నాకర్ రెడ్డి, డి ఆర్పి లు ప్రభాకర్ రెడ్డి, వి . రాజమల్లు, బి.శివ లీల ఎమ్మార్పీలు , సిఆర్పీలు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 13, (ప్రజాజ్యోతి)
డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఐదవ వార్షికోత్సవం సందర్భంగా ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఇక్కడ ఎన్సిసి కేడేట్స్, విద్యార్థులతో కలిసి మాధక ద్రవ్యాలు నియంత్రణకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడి పెడదోవ పట్టకూడదని సూచించారు. కళాశాలలో ఏర్పాటుచేసిన కాన్షియేన్స్ క్లబ్బులు చురుకుగా పనిచేయాలని అన్నారు. అనంతరం నషాముక్తభారత్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు, వన మహోత్సవం, ఉపాధి హామీ పథకంలపై సమీక్ష

టేకులపల్లి,ఆగష్టు13,(ప్రజాజ్యోతి :
టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ మల్లీశ్వరి ఆధ్వర్యంలో బుధవారం ఇందిరమ్మ ఇల్లు, వన మహోత్సవం, ఉపాధి హామీ పథకంల అమలు నిర్వహణపై




సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని కార్యదర్శులు, ఉపాధిహామీ ఉద్యోగులు ప్రభుత్వ హామీల పక్క ప్రణాళికలతో నిర్వహిస్తున్నారా లేదా అని అంశంపై సమీక్ష ఏర్పాటు చేయడం జరిగింది. ఏ ఒక్క ఉద్యోగం అయినా ప్రభుత్వ పథకలలో నిర్లక్ష్యంగా ఉన్న, బాధ్యతారహితంగా ఉన్న ప్రభుత్వ చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఓ గణేష్ గాంధీ, ఏపీవో కే. శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్, కార్యదర్శులు, సాంకేతిక, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ విధానాలను నిరసించండి

**-కేంద్ర కార్మిక, రైతు, కూలీ సంఘాల ఆధ్వర్యంలో మోడీ,డోనాల్డ్ ట్రంప్ ల దిష్టిబొమ్మ దహనం**

భద్రాచలం టౌన్, ఆగష్టు 13(ప్రజాజ్యోతి)

భారత ప్రజల ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్ర మోడీ సామ్రాజ్యవాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు, రైతు,కూలీ సంఘాలు ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ, డోనాల్డ్ ట్రంప్ ల దిష్టిబొమ్మలను భద్రాచలం పట్టణం అంబేద్కర్ సెంటర్ నందు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి, యునైటెడ్ కిసాన్ సభ రాష్ట్ర అధ్యక్షులు కెచ్చల రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి, ఏఐటీయూసీ పట్టణ నాయకులు మా రెడ్డి శివాజీ, ఐ ఎన్ టి యు సి డివిజన్ నాయకులు ఎస్ శ్రీనివాసరావు లు మాట్లాడుతూ అమెరికా దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్



భారతదేశము నుండి దిగుమతు చేసే సరుకులపై తారికుల పేరుతో అధిక సెస్సులు వేస్తామని బెదిరింపులు కు పాల్పడుతున్నా భారత ప్రధాని నరేంద్ర మోడీ నోరు మెదపకపోవడం దారుణమని అన్నారు. అమెరికా దిగుమతి చేసుకుంటున్న భారత వస్తువులపై 50 శాతం పన్ను వేస్తామని చెబుతుందని అదే జరిగితే భారతదేశం నుండి ఎగుమతి చేసే అన్ని రకాల వస్తువులు ధరలు పెరుగుదల జరుగుతుందని దానివల్ల ఎగుమతులు చేసేటటువంటి వ్యవసాయ ఆధారిత పంటలు, పారిశ్రామిక రంగం తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామ్రాజ్యవాద కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. భారత ప్రజల ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెట్టేందుకు మోడీ సిద్ధమయ్యారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నకిరికంటి నాగరాజు, రాయల రాములు, మురళీకృష్ణ, ఏఐఎఫ్ నాయకులు సాధన పల్లి సతీష్ కుమార్, గుంజ రామారావు, పి డి ఎస్ యు డివిజన్ నాయకులు శివ ప్రశాంత్, టి యు సి ఐ నాయకులు భాస్కర్, ఐ ఎన్ టి యు సి నాయకులు మాధవరావు, చందర్రావు, రామ్మోహన్ రెడ్డి, సాంబయ్య, ఐద్వా నాయకులు యుస్లెల జ్యోతి, సత్యవతి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్, ఆవాజ్ పట్టణ నాయకులు ఎస్ డి ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగ కార్యక్రమం

చర్ల, ఆగష్టు 13:(ప్రజా జ్యోతి ):
చర్ల మండలంలో బుధవారం చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని 81 బిఎన్ సిఆర్‌పిఎఫ్ కమాండెంట్ శ్రీ ముఖేష్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు, 81 బిఎన్ సిఆర్‌పిఎఫ్ ప్రధాన కార్యాలయాలు ఎస్.ఎన్. పురం, జెటిఎఫ్ పుసుగుప్ప, ఉంజుపల్లి చెన్నపురం జవాన్లు/అధికారులు చుట్టుపక్కల గ్రామాలలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని నిర్వహించారు, దీనిలో స్థానిక గ్రామీణ ప్రాంతంలో దళ సభ్యులు భారీ తిరంగ ర్యాలీ నిర్వహించారు, దీనిలో ప్రధానంగా సత్యనారాయణపురం, ఆర్. కొత్తగూడెం, కలివేరు, చెర్ల, చెన్నపురం, ఉంజుపల్లి, పుసుగుప్ప ప్రాంతాలలో ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీకి స్థానిక గ్రామస్తులు, యువత, పాఠశాల పిల్లలు మరియు దళంలోని అందరు సభ్యులు ఉత్సాహంగా హాజరయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందు జాతీయ ఐక్యత, గర్వం జెండా పట్ల గౌరవాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమంలో 81వ బెటాలియన్ కమాండెంట్ శ్రీ ముఖేష్ కుమార్ సింగ్, డిప్యూటీ కమాండెంట్ శ్రీ రవిశంకర్ శర్మ, డిప్యూటీ కమాండెంట్ శ్రీ రాజేష్ డోగ్రా, ఇన్స్పెక్టర్ - కృష్ణ కుమార్ సింగ్ మరియు 81వ బెటాలియన్ సైనికులు పాల్గొన్నారు..



# అంగన్వాడి టీచర్లకు హెచ్ఐవి పై శిక్షణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశానుసారం అంగన్వాడి టీచర్లకు హెచ్ఐవి పై పి ఓ టి శిక్షణ కార్యక్రమం ఈరోజు స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరము నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్య మరి ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.కళావతి బాయి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లందరూ హెచ్ఐవి గురించి పూర్తిగా తెలుసుకుని అది వ్యాప్తి చెందే మార్గాలను జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేసి హెచ్ఐవి నిరోధించడంలో ప్రధాన భూమిక వహించాలని తెలియజేశారు. అదేవిధంగా హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తుల పట్ల ఆదరణ చూపాలని వారిని వివక్షకు గురి చేయరాదని తెలియజేశారు. హెచ్ఐవి,సోకినవారు ఏ ఆర్ టి మందులు వాడడం ద్వారా వారు తమ జీవిత కాలాన్ని పొడగించుకోవచ్చు అని అదేవిధంగా వారికి కూడా సమాజంలో అందరితో పాటు అన్ని హక్కులు ఉన్నాయని తెలియజేశారు. ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా హెచ్ఐవి రక్త పరీక్ష చేయించుకోవాలని ఒకవేళ పాజిటివ్ అని తెలిపే ఏ ఆర్ టి మందులు వాడటం ద్వారా పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి సోకకుండా చేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.వెంకటరమణ, జిల్లా అదనపు వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఎయిడ్స్, లేప్రోజీ, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ చందు నాయక్,డాక్టర్ బిందు డాక్టర్ పి రామారావు,ఏఆర్టి డాక్టర్ లక్ష్మణరావు, డెమో కుమార్,డీపీఎం, జిల్లా ఎయిడ్స్ నివారణ,నియంత్రణ యూనిట్ మహమూద్ అలీ, లింక్ వర్కర్స్ స్కీం






సెక్షన్ నుండి సుబ్రహ్మణ్యం,అన్వర్,దుర్గా,ఎన్ హెచ్ ఎం డీపీఓ, బాలాజీ షీ టీం,మహిళ అక్రమ రవాణా ఇన్స్పెక్టర్,డి. సత్య వి.శివయ్య,డిఎస్ఆర్సి కౌన్సిలర్ కొండల్, జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ నుండి హలీం, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్తలు పాటించాలి

**విద్యుత్ శాఖ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసాచా**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక ఈ నెల 13 నుంచి 16 వరకు వరుసగా నాలుగు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా రైతులు విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని,ఖమ్మం.సర్కిల్ విద్యుత్ శాఖ అధికారి ఇంజనీర్. ఇనుగుర్తి శ్రీనివాసా చారి కోరారుఎప్పటికప్పుడు లోడ్ మానిటరింగ్ చేస్తున్నామని ,మెన్ ,మెటీరియల్ సిద్ధంగా ఉంచుకున్నామని తెలిపారు.మొబైల్ ట్రాన్స్ఫార్మర్ వాహనాలను సిద్ధంగా ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.ఉద్యోగులకు షిఫ్ట్ విధానంలో 24 గంటల విధులు కేటాయించామని పేర్కొన్నారు.ఎటువంటి విద్యుత్ అంతరాయం ఏర్పడిన పునరుద్ధరణ టీంలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు . కంట్రోల్ రూములు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఫోన్ 87124 83490 నంబర్ లో సంప్రదించాలని పేర్కొన్నారు.రైతులు ,వినియోగదారులు సొంతంగా విద్యుత్ కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితిల్లో చేయకూడదని వివరించారు.తెగిపడిన,వేలాడుతున్న, వదులుగా,తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు,ప్రమాదకరంగా ఉన్నటువంటివి గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి టీజీనపీడీసీల్ టోల్ ఫ్రీ న%శీ%.1912 ద్వారా తెలియచేయగలరు.ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం నాణ్యతలేని వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు,సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి.కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని,ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు.వ్యవ సాయ పంపుసెట్లను, స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను.రైతులు,వినియోగదారులు కరెంట్ పనులను సొంతంగా చేసుకొకూడదని,అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు.రైతులు ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం మరియు కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం. ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదని విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు.వినియోగదారులు ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న వెంటనే టీజీనపీడీసీల్ టోల్ ఫ్రీ న%శీ%.1912 ద్వారా తెలియచేయగలరని పేర్కొన్నారు.

## పేదల వైద్యానికి పెద్ద పీట వేస్తున్న మంత్రివర్యులు తుమ్మల

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఖమ్మం నియోజకవర్గం లోని పేద ప్రజల వైద్యం పట్ల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ఎక్కడా లేని విధంగా ఖమ్మం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పెద్ద సంఖ్యలో మంజూరు చేస్తూ పేదల పక్షపాతిగా నిలుస్తున్నారు తుమ్మల
ఈ రోజు ఖమ్మం నగరం లోని 42వా డివిజన్ నిజాంపేట్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం స్థానిక కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఆయా చెక్కులను వారికి అందజేయడం జరిగింది. ఈ డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా,కుమ్మరి



నరేష్,షోకత్,నసీమ,పర్వీన్,విజయలక్ష్మి,అమల,మౌనిక,భూమిక,తదితరులు పాల్గొన్నారు.

# పినపాక లో గాలికి వదిలేసిన బస్టాండ్

పినపాక, ఆగష్టు 13(ప్రజాజ్యోతి):

గాలికి వదిలేసిన బస్టాండ్
మన గ్రామాలలోనూ, పట్టణాలలోనూ ప్రజలు ప్రయాణానికి ప్రధాన ఆధారం బస్సు. ప్రయాణికులు వేచి ఉండటానికి ఏర్పాటు చేసే బస్టాండ్‌లు వారి సౌలభ్యం, భద్రత కోసం నిర్మించబడతాయి. కానీ చాలాసార్లు, వీటిని నిర్మించిన తరువాత వాటి నిర్వహణ గురించి ఎవరూ పట్టించుకోరు. అలాంటి పరిస్థితుల్లోనే ఉంది ఈ పినపాక బస్టాండ్ ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ఈ బస్టాండ్ పైకప్పు చిల్లులు పడటం,వర్షం పడినా, ఎండ మండినా ప్రయాణికులు వీటిలో సరైన రక్షణ పొందలేరు. కాలేజీ విద్యార్థులు వానకు తడుచుకుంటూ ఎండ లో రోడ్లపై పడిగాపులు కాస్తున్నారు. ప్రయాణికులు బస్టాండ్ ప్రాంగణం ఉపయోగంలో లేకపోవడంతో ప్రధాన రహదారి కోడలి పక్కన ఎక్కడపడితే అక్కడ చెట్ల కింద సేద తీరుస్తున్నారు. ఈ బస్టాండు ఉపయోగంలో లేకపోవడంతో దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.
,బస్టాండును గాలికి వదిలేయడంతో ప్రాంగణం చుట్టూ ముళ్ళ పొదలతో, చిన్న అడవిల తలపిస్తుంది,
ఈ బస్సు ప్రయాణ ప్రాంగణాన్ని అధికారులు పట్టించుకోకపోవడంతో, నిర్లక్ష్యంచేయడం వల్ల బస్టాండ్ ప్రాంగణం ఏర్పాటుచేసి సుమారు పదిహేను సంవత్సరాలు కావస్తున్న, ఆర్టీసీ అధికారులు ఈ బస్టాండ్ ప్రాంగణంలో పట్టించుకున్న పాపాన పోలేదు, ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల సౌకర్యాలను గాలికొదలిక వేయడమే కాకుండా బస్టాండ్ ను కూడా గాలికి వదిలేసిన పరిస్థితి నెలకొంది,ఈ



పరిస్థితుల్లో
ప్రజలు రోడ్డుపక్కన నిలబడి బస్సు కోసం వేచి చూడాల్సి వస్తుంది. వర్షంలో తడుస్తూ, ఎండలో ఉంటూ ఇబ్బందులు పడుతున్నారు. దీనివల్ల రహదారి ప్రమాదాల అవకాశమూ పెరుగుతుంది.
బస్టాండ్ నిర్వహణకు సరియైన బడ్జెట్ సమకూర్చి బస్టాండ్ మరమ్మత్తులు చేయించి బస్సులు బస్సు ప్రాంగణంలోకి వెళ్లేలా డిపో వాళ్లతో మాట్లాడాలని పినపాక మండల ప్రయాణికులు నాయకులు,స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పినపాక మండల వేడుకుంటున్నారు.
బస్టాండ్ అనేది కేవలం ఓ భవనం కాదు,అది ప్రయాణికుల రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఆశ్రయం. దాన్ని "గాలికి వదిలేయడం" అనేది ప్రజా సదుపాయాల పట్ల నిర్లక్ష్యం. అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, ఈ సౌకర్యాలను కాపాడటం మన కర్తవ్యంగా భావించాలని మండల నాయకులు చెప్పుకొస్తున్నారు,
మణుగూరు డిపో మేనేజర్ శ్యామ్ సుందర్
మండల పరిధిలో ఉన్న బస్సు ప్రాంగణంలోకి ప్రయాణికులు సరిగా రావడం లేదని, బస్సును ఎక్కడ పడితే అక్కడ ఆపుతున్నారని, బస్టాండ్ ప్రాంగణం ఊరు శివారులో ఉందని అందుకే ఎవరికి ఉపయోగంలో లేదని బస్సు ప్రాంగణాన్ని అందుకే వాడడం లేదని జవాబు ఇచ్చారు.

## కార్మిక సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ పోరాటం.

- నేడు జి.ఎం కార్యాలయం ముందు జరిగే ధర్నా విజయవంతం చేయండి.
- బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్.

సత్తుపల్లి ఆగస్ట్13(ప్రజా జ్యోతి).

స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు జే.వి.ఆర్ సి.హెచ్.పి లో ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ పాల్గొన్నారు. క్రాంతి కుమార్ మాట్లాడుతూ సింగరేణి



ఉద్యోగులు సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్నా సమస్యల పరిష్కారం కోసం ఐఎన్టియుసి యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. సింగరేణి పరిరక్షణకై దశల వారి ఆందోళనలో భాగంగా నేడు కొత్తగూడెం జి.ఎం కార్యాలయం ముందు జరిగే ధర్నాలో సింగరేణి కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని సమస్యల పరిష్కారానికి పోరాటం చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామారావు ( ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ ఓసి )బాలాజీ (ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసి )సెంట్రల్ కమిటీ నాయకులు,బ్రాంచ్ కమిటీ నాయకులు,ఫిట్ కమిటీ నాయకులు,ఇతర ముఖ్య కమిటీ నాయకులు, కార్యకర్తలు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి అన్నారు.బుధవారం ఏన్కూరు, తల్లాడ మండలాల తహసిల్దార్ కార్యాలయాలు,ఏన్కూరు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా



అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల స్థితిగతులు, భూ భారతి పోర్టల్ తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వాటి పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.అనంతరం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో డైనింగ్ హాలు, కిచెన్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు.పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలని, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా,అప్రమత్తంగా ఉండాలని అన్నారు.అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా తహసీల్దార్లు సిహెచ్. శేషగిరిరావు, వి. సురేష్ కుమార్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుకా చౌదరి జన్మదిన వేడుకలు.. పాల్గొన్న డాక్టర్ మట్టా.

సత్తుపల్లి ఆగస్టు13(ప్రజా జ్యోతి).

రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి జన్మదిన వేడుకలను సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసే అందరికీ మిఠాయిలు పంపిణీ చేసి, అందరూ కలిసి రేణుక చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని, కుల,మత తారతమ్యాలు లేకుండా పరిపాలన అందించారని, కాంగ్రెస్ హయాంలో ఉమెన్స్, చైల్డ్ డెవలప్మెంట్, టూరిజం శాఖ మంత్రులుగా పనిచేసే ఎన్నో సేవలు అందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, వెల్ది జగన్మోహన్రావు,గొర్ల సంజీవరెడ్డి,టోపీ శ్రీను, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఆంగోతు రామారావు,షరీఫ్, తోట సుజలా రాణి,మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్,గొల్లమూడి మధు, గఫార్,యూనిస్, డి ఎన్ చారి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

మిర్యాలగూడ, ఆగస్టు 13,(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా,కార్మిక,రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పుకొట్టాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకుడు జిల్లా కనకయ్య లు అన్నారు. వామపక్షాల ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ స్థానిక



అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా విధించిన 25, 50 శాతం సుంకాలను వ్యతిరేకించాలనీ, వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన చట్టం, కొత్త జాతీయ సహకార విధానాన్ని రద్దు చేయాలన్నారు.అన్ని పంటలకు కనీస మద్దతు ధర సీ2 ప్లస్50 ఫార్ములాపై నిర్ణయించినా కానీ, కొనుగోలుకు హామీ ఇవ్వడానికి ఒక చట్టాన్ని రూపొందించాలన్నారు. రైతులకు సమగ్ర రుణ మాఫీ చట్టం చేయాలన్నా రు. మైక్రోఫైనాన్స్ కంపెనీ లు చేస్తున్న వేధింపులను ఆపాలని,విద్యుత్రంగాన్ని ప్రైవేటీకరించడం, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిషేధించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బిల్లులను మాఫీ చేస్తూనే, గ్రామీణ ప్రాంతాలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్రామీణ ప్రాంతాలకు రోజుకు 24 గంటల విద్యుత్అందించాలన్నారు.2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని,నెలకు రూ.10 వేలుగా అన్ని ప్రభుత్వ పెన్షన్‌లను చేయాలన్నారు. పెన్షన్ (వృద్ధాప్యం, వితంతువు, వికలాంగులు)ను ఒక చట్టం చేయడం ద్వారా ప్రాథమిక హక్కుగా చేయాలన్నారు. అటవీ హక్కుల చట్టం 2006ను అమలు చేయాలి. గిరిజనులు, ఇతర అటవీ నివాసుల నిర్వాసితులను ఆపాలన్నారు.అధిక వర్షం, నీటి ఎద్దడి కారణంగా ఖరీఫ్ పంటల నష్టాన్ని వెంటనే సర్వే చేసి రైతులకు సరైన పరిహారం అందించాలి. ఈ కార్యక్ర మంలో వామపక్షాల నాయకులు రవి నాయక్, గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పిల్లుట్ల సైదులు, ఊర్మిల, వెంకట్ రెడ్డి, జిల్లెంలా శ్రీనివాస్ రెడ్డి, వస్కుల సైదమ్మ,కాశి, చిరుమల బిక్షం, వాడపల్లి రమేష్, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విచారణ

మొదటిపేజీ తరువాయి..

తెలిపింది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్న ప్పటికీ అనేక పత్రాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా ధర్మాసనం గుర్తు చేసింది. అయితే, ఈ వాదనలతో పిటిషనర్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నా.. అందరికీ అందుబాటులో లేవని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాస్‌పోర్టులను ఉదహరించారు. బిహార్‌లో కేవలం ఒకటి నుంచి రెండుశాతం మంది వద్దే పాస్ పోస్టులు ఉన్నాయన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం 36లక్షల మందికి పాస్‌పోర్టులు ఉన్నాయని.. ఇది మంచి సంఖ్యగానే కనిపిస్తోందని చెప్పింది. ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ అంశంపై మంగళవారం సైతం సుప్రీంకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. పౌరులను చేర్చడం, కానివారిని ఓటరు జాబితా నుంచి మినహాయించడం ఎన్నికల కమిషన్ అధికార పరిధిలోనిదని ధర్మాసనం పేర్కొంది. సర్‌లో ఆధార్, ఓటర్ కార్డును పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమన్న ఈసీ వాదనలను సమర్థించింది. పార్లమెంట్ లోపల, వెలుపల 'సర్' అంశంపై వివాదం పెరుగుతున్న నేపథ్యంలో.. ఈసీ చేపట్టిన ఈ కార్యక్రమంపై విశ్వాసం కోల్పోవడమే సమస్య అని.. అంతకు మించి ఏమీ లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

## కాళేశ్వరం జలాశయాలు నింపండి

సిద్దిపేట,ఆగస్ట్13(ప్రజాజ్యోతి): నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద ఉన్న జలాశయాలు నింపాలని అందులో విజ్ఞప్తి చేశారు. మధ్య మానేరు, అన్నపూర్ణ, రంగనాయక్‌సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, బస్వాపూర్ జలాశయాలను నింపాలని కోరారు. రైతుల కోసం ఆరో ప్యాకేజీ వద్ద ఉన్న మోటార్లు ఆన్ చేయాలన్నారు. జలాశయాల్లో నీరు నింపకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. వెంటనే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలని లేఖలో పేర్కొన్నారు. రిజర్వాయర్‌లలో నీటిని సకాలంలో నింపకపోవడం వల్ల రైతులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లను వెంటనే నింపాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్-6 వద్ద మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని కోరారు. కేసీఆర్ హయాంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని గుర్తు చేశారు. ఉదయం నుంచి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేరని అగ్రికల్చర్ అధికారులపై సీరియస్ అయ్యారు. పదేళ్లలో లేని కొరత.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎరువుల కొరత మూమ్మాటికీ ఈ బీజేపీ , కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యమేనని విమర్శించారు. పదేళ్లలో కేసీఆర్ హయాంలో ఎరువుల ఇబ్బంది లేదని చెప్పుకొచ్చారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అత్యవసర సేవలో పాల్గొనే శాఖల అధికారులకు సెలవులను రద్దు**

**విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలి**

**రాబోయే 72 గంటలు అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలి**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ ఆగస్ట్ 13 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

వాతావరణ శాఖ సూచన మేరకు రాబోవు మూడు రోజుల పాటు భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే 08540- 230201 08540-230203, కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలోని 20 మండలాలు, 4 మున్సిపాలిటీల్లో ప్రజలకు 24 గంటలు రెవిన్యూ, పోలీస్, మున్సిపల్, గ్రామ పంచాయతీ, నీటిపారుదల శాఖల అధికారులు 24 గంటలు అందుబాటులో ఉంటారని, జిల్లాలో అత్యవసర విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు సెలవులు రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు భారీ వర్షాలు కారణంగా ఆకస్మికంగా వరదలు సంభవించే




ప్రదేశాలు గుర్తించి అటువంటి ప్రదేశాల వద్ద అప్రమత్తం చేయాలని నీటిపారుదల, రెవెన్యూ, గ్రామపంచాయతీ, పోలీస్, మున్సిపల్ శాఖలను కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తూ శాఖల వారీగా నిర్వహించాల్సిన విధులు, విధానాలను విడుదల చేశారు. భారీ వరద ప్రవాహం సమయంలో నదులు, కాలువలు, చెరువులు తదితర జలవనరులలో దిగుటకు, దాటుటకు ప్రయత్నించరాదని కలెక్టర్ ఆదేశించారు.భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రజా రక్షణ చర్యలలో అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలు, వాగులు, లోతట్టు ప్రాంతాలలో అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న నివాసాలలో ఉన్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు. జిల్లాలోని ప్రాజెక్టులు, ఉదృతంగా ప్రవహించే నదులు, వాగుల వద్దకు ఎవరు వెళ్లకూడదని, పోలీసు శాఖ అధికారులు బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల సమీపానికి వెళ్ళకూడదని, రైతులు పొలాలలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని, అత్యవసర సమయాలలో మాత్రమే ప్రజలు బయటకు రావాలని తెలిపారు. తక్షణ సహాయం, పునరావాస కేంద్రాల సమాచారం ఇతర వివరాల కొరకు జిల్లాలోని లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08540-230201%౩%. 08540-230203, నంబర్ ఏర్పాటు చేసి, 24 గంటలు తక్షణ సహాయం సేవలు అందుబాటులో ఉంచడం జరిగిందని, జిల్లాలో వరద, ఘటనల సమాచారం ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ కు అందించాలని తెలిపారు. అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.

## రాజస్తాన్ రోడ్డు ప్రమాదంలో 11మంది దుర్మరణం

మొదటిపేజీ తరువాయి..

బాధితులంతా ఉత్తర్‌ప్రదేశ్‌లోని అస్రౌలి వాసులు. ఖాటూ శ్యామ్, సలాసర్ బాలాజీ ఆలయాలను సందర్శించుకుని పికప్ వ్యాన్‌లో యూపీలోని స్వస్థలం ఎటావాకు తిరుగుపయనమయ్యారు. బుధవారం తెల్లవారు జామున దౌసా సమీపంలోని మనోహర్‌పూర్ హైవేపై ట్రక్కును వీరు ప్రయాణిస్తున్న వ్యాన్ ఢీకొట్టడంతో దుర్ఘటన జరిగినట్లు- స్థానిక పోలీసులు వెల్లడించారు. ప్రమాద సమయంలో వ్యాన్‌లో మొత్తం 20 మంది ఉన్నారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- తెలిపారు. ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితుల గ్రామం అస్రౌలిలో ఎక్కడ చూసిన విషాద చాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన 11మంది ఒకే ప్రమాదం మరణించడాన్ని వారంతా జీర్ణించుకోలేకపోతున్నారు. బంధువల ఆర్తనాదాలతో గ్రామం దద్దరిల్లుతోంది. బాధిత కుటు- ంబాలను ఆదుకుంటామని యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ప్రమాదంపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని చెప్పారు.

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

మొదటిపేజీ తరువాయి..

ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను మాత్రం పక్కన పెడుతోందన్నారు. ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, ఇందుకోసం మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడంతో పాటు-, రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ అన్ని అనుమతులను రికార్డు స్థాయిలో పూర్తి చేశామన్నారు. అయినా కానీ, కేంద్ర క్యాబినెట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఏపీలో మాత్రం ఇలాంటి ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అయితే అక్కడ ఇప్పటివరకు ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని, ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో రద్దీ

మొదటిపేజీ తరువాయి..

అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 9న రాఖీ పండుగ రోజున 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారని పేర్కొన్నారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే





తొలిసారి అని పేర్కొన్నారు. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేసిందని, ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారన్నారు. గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని.. ఈ ఏడాది 2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయన్నారు. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ బస్సులను తిపిందని చెప్పుకొచ్చారు. రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం హర్షం వ్యక్తం చేశారు. అన్నాచెల్లెల్ల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగిం చుకుని రాఖీ పండుగకు రికార్డుస్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారంటూ ప్రశంసించారు. రద్దీలోనూ మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు- సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్లే రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీ-జీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రజారవాణా వ్యవస్థపై ప్రజల ఆదరాభిమానాలు ఎంతలా ఉన్నాయో చెప్పేందుకు ఈ రికార్డులే నిదర్శనమని చెప్పారు. ఆర్టీసీకి సహకరిస్తూ.. ప్రజా రవాణా వ్యవస్తను ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రయాణికులందరికీ సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

మొదటిపేజీ తరువాయి..

అంటూ రైతులు ఆవేదన వెలిబుచ్చారు. యూరియా ఎప్పుడు వేసుకోవాలి.. ఎప్పుడు పంట పండాలి అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.కేసీఆర్ హయంలో హమాలీ



ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉదయం నుండి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేదు అని అగ్రికల్చర్ అధికారులపై హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచి రాష్ట్రానికి ఎరువుల కొరత తీర్చడంలో విఫలం అయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఎరువుల కొరతపై నోరు మెదపడం లేదు.. రైతుల ఉసరు ఉట్టిగా పోదు.. 4 రోజుల నుండి వ్యసాయ పనులు వృధా చేసుకొని యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజేపీలకు తగిన గుణపాఠం చెపుతారని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 51 సార్లు ఢిల్లీకి పోయాడు.. కానీ ఎరువుల కొరత తీర్చలేదు. మీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నాడు. రేవంత్ రెడ్డి తిట్లు- ఎక్కువ పని తక్కువ అని. ప్రజలకు కావాల్సింది తిట్లు కాదు, పని కావాలి. రేవంత్ రెడ్డికి తిట్ల మీద ఉన్న ధ్యాస.. పని మీద లేదు. రైతులు సూటిగా అడుగుతున్నారు కేసీఆర్ ఉన్నపుడు ఎరువులు ఎట్లా వచ్చాయి.. ఇప్పుడు ఎట్లా రావు అని. వెంటనే ఓటీ-పీ, ఒక్క బస్తా విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నట్లు- హరీశ్‌రావు పేర్కొన్నారు.

పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎరువుల ఇబ్బంది లేదు. ప్రతి మండలానికి గోదాంలు ఏర్పాటు- చేసుకొని, వేసవి కాలంలోనే ఎరువులు స్టాక్ పెట్టినం. గ్రామం నుండి రైతు కాలు బయట పెట్టకుండా.. హమాలీ, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు లేకుండా రైతు సమయం వృధా కాకుండ గ్రామంలోనే ఎరువులు అందిచాం. నాలుగు రోజుల నుండి ఇక్కడికి వచ్చి ఉంటే ఒక్క బస్తా ఇస్తామని చెప్పడం బాధాకరం. దేవుడు దర్శనం దొరుకుతుంది కానీ ఎరువుల బస్తా దొరకడం లేదని మహిళా రైతు భాగ్యమ్మ చెప్పడం ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనం. వెంటనే ఓటీ-పీ విధానం, ఒక బస్తా విధానంను తీసేయాలని డిమాండ్ చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల బస్తాలు ఇవ్వాలని డిమాండ్ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మళ్ళీ పాత రోజులు వచ్చాయి.. ఇదేనా కాంగ్రెస్ మార్పు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రైతు వ్యతిరేక ప్రభుత్వం, నానో యూరియా వాడాలని చెప్పడం రైతులపై 500 రూ. అదనపు భారం వేయడమే. నానో యూరియ తో రైతులకు ఎకరానికి రూ. 500లు భారం పడుతుంది. ప్రభుత్వం సబ్సిడీ నుండి తప్పించుకోడానికి కృత్రిమ ఎరువులను సృష్టిస్తుంది. ఎన్నికలు ఉన్నాయని బీహార్‌కు ఎరువులను తరలిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వం సబ్సిడీ నుంచి తప్పించుకునేందుకు కృత్రిమ కొరతను సృష్టిస్తోందని విమర్శించారు. ఎన్నికలు ఉన్నాయని బిహార్‌కు ఎరువులు తరలిస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, భాజపాకు గుణపాఠం చెప్పాలన్నారు.

## బెట్టింగ్ యాప్ కేసు.. ఇడి విచారణకు హాజరైన మంచు లక్ష్మి

హైదరాబాద్,ఆగస్ట్13(ప్రజాజ్యోతి): బెట్టింగ్ యాప్ ప్రమోషన్ల కేసులో సినీ నటి మంచు లక్ష్మి బుధవారం ఇడి విచారణకు హాజరైయ్యారు. బషీర్‌బాగ్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ప్రాంతీయ కార్యాలయానికి ఉదయం 11 గంటలకు విచారణకు వచ్చిన మంచు లక్ష్మిని అధికారులు సుమారు మూడున్నర గంటల పాటు- విచారించారు. విచారణ అనంతరం మంచు లక్ష్మి మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్లకు సంబంధించి తీసుకున్న పారితోషకం గురించి ఇడి అధికారుల ఆరా తీసినట్లు- తెలిసింది. ఇడి అధికారులకు మంచు లక్ష్మి తన బ్యాంకు ఖాతాల వివరాలను అందచేసినట్లు- సమాచారం. కాగా, మంచు లక్ష్మి వైఓఎల్ఓ 247 అనే బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేశారు. కాగా, బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేశారని సినీ నటు-లు, టీవీ హోస్ట్‌లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్లపై రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 29 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో మనీ లాండరింగ్ జరిగిందనే కోణంలో ఇడి ఎన్‌ఫోర్స్‌మెంట్ రిపోర్ట్(ఇసిఐఆర్) రిజిస్టర్ చేసింది.

## నెక్లెస్ రోడ్డులో నేడు హర్ ఘర్ తిరంగా యాత్ర

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మూడు రోజులుగా దేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని మనోహర్ రెడ్డి బుధవారం విలేఖరుల సమావేశంలో చెప్పారు. ఇదిలాఉండగా గురువారం ఉదయం 10.30 గంటలకు నెక్లెస్ రోడ్డు నుంచి ప్రారంభమయ్యే తిరంగా ర్యాలీలో పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఇతర ముఖ్య నాయకులూ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 4-0 లక్షల ఇండ్లపై త్రివర్ణ పతాకాలు ఎగుర వేసేందుకు ఏర్పాట్లు- చేశామని ఆయన చెప్పారు. కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలూ ఇందులో పాల్గొనాలని ఆయన కోరారు. ఇప్పటికే రెండు రోజులుగా తిరంగా ర్యాలీలు జరుగుతున్నాయని ఇందులో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటు-న్నారని ఆయన తెలిపారు. ప్రజలంతా ఐక్యంగా నిలబడి దేశ భక్తిని చాటాలని మనోహర్ రెడ్డి కోరారు. ప్రధాని నరేంద్ర మోడి పిలుపుతో ప్రజల మధ్య జాతీయ ఐక్యతను చాటే ఘనత దక్కిందన్నారు.

### రెండేళ్లయినా ఆరు గ్యారంటీలేవీ

మొదటిపేజీ తరువాయి..

నెరవేర్చలేదంటూ మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పగలరా? అంటూ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కను కేటీఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు- క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్ సవాల్ విసిరారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967